


# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 120 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | గురువారం 22 జనవరి 2026 | పేజీలు : 12 | వెల : 2/-


## '26-26' ఉగ్ర కుట్ర.. నిఘా వర్గాల అలర్ట్




విశ్వం వాయిస్ న్యూస్ : పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్ భారత్‌లో ఉగ్రదాడులకు ప్లాన్ చేస్తున్నట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. ఇందుకు గణతంత్ర దినోత్సవాన్ని లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆ దేశానికి చెందిన మిగతా .. 2లో..

## ఫిబ్రవరి 3న తెరుచుకోనున్న రాష్ట్రపతి భవన్ 'అమృత్‌ఉద్యాన్'



విశ్వం వాయిస్ న్యూస్ : రాష్ట్రపతి భవన్‌లోని అతి సుందరమైన 'అమృత్ ఉద్యాన్' ప్రజల సందర్శనార్థం తెరుచుకోనుంది. ఫిబ్రవరి 3 నుంచి మార్చి 31 వరకు అవకాశం కల్పించనున్నట్లు రాష్ట్రపతి భవన్ బుధవారం వెల్లడించింది. ఉద్యానవనంలో మిగతా .. 2లో..

## ముగ్గురు నిందితులకు సుప్రీంలో ఎదురుదెబ్బ



ఢిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ : ఏపీ మద్యం కేసులో ముగ్గురు నిందితులకు సుప్రీం కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బాలాజీ గోవిందప్ప, కృష్ణమోహన్‌రెడ్డి, ధనుంజయ్‌రెడ్డికి రెగ్యులర్ బెయిల్ ఇచ్చేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. దీని కోసం ట్రయల్‌కోర్టుకు మిగతా .. 2లో..

## ప్రకృతి సాగుచేద్దాం..

# భూమిని బాగుచేద్దాం..




- సేంద్రీయ సాగుతో ప్రజారోగ్యం-పర్యావరణానికి మేలు
- ప్రపంచానికి నమూనాగా ఏపీలో ప్రకృతి వ్యవసాయం చేపడుతున్నాం
- గ్లోబల్ మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా ప్రకృతి సేద్యంతో ఉత్పత్తులు
- ప్రకృతి వ్యవసాయంతో ఆర్థికాభివృద్ధి సాధ్యమే
- ప్రకృతి సేద్యం-ప్రత్యామ్నాయ ఆహార పంటల ఉత్పత్తిపై ప్రపంచ ఆర్థిక సదస్సులో రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం చంద్రబాబు

దావోస్, విశ్వం వాయిస్ న్యూస్ : ప్రకృతి సాగు చేయాలని... భూమిని బాగు చేసేలా వ్యవసాయం, ఆహార ఉత్పత్తులను పండించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా ప్రకృతి సేద్యం, ప్రత్యామ్నాయ ఆహార పంటల ఉత్పత్తులపై హైలెవల్ మీటింగ్... అలాగే రౌండ్ టేబుల్ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు... ఏపీలో ప్రకృతి సేద్యానికి తీసుకుంటోన్న చర్యలను వివరించారు. అలాగే గ్లోబల్ మార్కెట్లో నేచురల్ ఫుడ్ ప్రొడక్ట్స్ కు ఉన్న డిమాండుకు తగ్గట్టు రాష్ట్రం ప్రభుత్వం రూపొందించుకున్న ప్రణాళికలను సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రకృతి ఆధారిత వ్యవసాయం చేసేందుకు పూర్తి స్థాయి సన్నద్ధంగా ఉంది. ప్రకృతి సేద్యం అనేది కేవలం ఒక వ్యవసాయ పద్ధతి మాత్రమే కాదు, వాతావరణ మార్పులను ఎదుర్కొనే ఒక శక్తివంతమైన ఆయుధం. రాష్ట్రంలో ఇప్పటికే 18 లక్షల మంది రైతులు 20 లక్షల ఎకరాల్లో ఎటువంటి ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు వచ్చారు. ప్రకృతి సేద్యానికి సంబంధించి ప్రపంచానికే ఏపీని ఓ నమూనాగా మిగతా .. 2లో..

### కార్యకర్త ఇంటికి వెళ్లి..

## నేనున్నానంటూ భరోసా ఇచ్చి..

- రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వసంత రాయలు కుటుంబానికి పరామర్శ
- రూ. 5 లక్షల బీమా చెక్కు అందజేత
- అవయవ దానానికి ముందుకొచ్చిన కుటుంబ సభ్యులకు అభినందనలు
- కష్టంలో తోడుంటామంటూ ధైర్యం నింపిన పవన్ కళ్యాణ్



పెదచందాల, విశ్వం వాయిస్ న్యూస్ : పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తాం. కష్టంలో వారి కుటుంబాలకు అండగా నిలుస్తామని జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. బుధవారం మిగతా .. 2లో..

### చట్టసభలకు రాని వారికి

## 'నో వర్క్ - నో పే'..

- అవసరమైతే 'రైట్ టు రీకాల్'
- ఉత్తరప్రదేశ్ వేదికగా ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సంచలన ప్రతిపాదన
- అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేల తీరుపై తీవ్ర ఆవేదన



లక్నో/అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ : చట్టసభలకు హాజరుకాని ప్రజాప్రతినిధులకు "నో వర్క్ - నో పే" పని లేకపోతే జీతం లేదు నిబంధనను వర్తింపజేయాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ మిగతా .. 2లో..

### ప్రపంచ ఆర్థిక సదస్సు..

## సీఎం రేవంత్‌తో కలిసి పాల్గొన్న చిరంజీవి



హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ : స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి ప్రముఖ నటుడు చిరంజీవి పాల్గొన్నారు. చిరంజీవి ఆ దేశంలోని జ్యూరిక్‌లో ఉన్నారని తెలుసుకున్న సీఎం.. సదస్సుకు రావాలని ఆహ్వానించారు. దీంతో ఆయన హాజరయ్యారు. సదస్సు వేదికపై ఆవిష్కరించిన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను మిగతా .. 2లో..

### కోనసీమకు 216ఇ


## జాతీయ రహదారి వస్తుంది

- రూ.630 కోట్లు మంజూరు
- 56 హెక్టార్లు భూసేకరణ
- 31.6 కిలోమీటర్లు 22 గ్రామల మీదుగా హైవే..

విశ్వం వాయిస్ న్యూస్ : రావులపాలెం నుంచి అమలాపురం వెళ్లాలంటే దూరం తక్కువ అయినప్పటికీ ప్రయాణం ముందుకు సాగదు. ఇరుకైన రోడ్లు, ప్రమాదకరమైన అనేక మలుపులు,కాలువ వంతెనలు. అస్సలు కోనసీమ ప్రాంతానికే ఇప్పటి వరకు జాతీయ రహదారి లేదు. తూర్పు వైపు నుండి మిగతా .. 2లో..

### మహరాజా ఎక్స్‌ప్రెస్‌కు

## త్రుటిలో తప్పిన ప్రమాదం



విశ్వం వాయిస్ న్యూస్ : భారత్‌లో అత్యంత విలాసవంతమైన మహారాజా ఎక్స్‌ప్రెస్‌కు పెను ప్రమాదం తప్పింది. ఈ రైలు మంగళవారం అర్ధరాత్రి జైపూర్ నుంచి సవాయి మాధోపూర్‌కు వెళ్తుండగా.. మార్గమధ్యంలో పట్టాలపై ఉన్న ఇనుప మిగతా .. 2లో..

### గుజరాత్ ఇంజనీర్ల

## మహా అద్భుతం

ప్రారంభోత్సవం రోజే కూలిన 21 కోట్ల వాటర్ ట్యాంక్...



విశ్వం వాయిస్ న్యూస్ : అద్భుత కట్టటం అంటే ఇదే.. మహా అద్భుత వింత కట్టడం ఇదే.. అవును.. సూరత్‌లో జరిగిన ఘటన చూస్తే.. గుజరాత్ ఇంజినీర్లు ఇంత పని మంతులా అంటారు.. జస్ట్ 21 కోట్ల రూపాయలను ప్రారంభోత్సవం రోజే కూలిపోయే విధంగా కట్టి.. ఈ దేశానికి అద్భుతమైన మెసేజ్ ఇచ్చారు గుజరాత్ ఇంజినీర్లు.. ఈ మొత్తం వివరాలు ఇలా ఉన్నాయి. ప్రస్తుతం ఈ ఘటన దేశవ్యాప్తంగా సోషల్ మిగతా .. 2లో..

### మాతా, నవజాత శిశు మరణాల తగ్గింపునకు

## ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక

- త్వరలో ప్రస్తుత సేవల నాణ్యతపై అంచనా కోసం జిల్లాల్లో అధ్యయనం
- ఇందుకోసం ముగ్గురు వైద్యులతో పరిశీలక బృందాల ఏర్పాటు
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి

అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ : మాతా, నవజాత శిశు మరణాల్ని తగ్గించేందుకు ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై 'కార్యాచరణ ప్రణాళిక'ను రూపొందిస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వెల్లడించారు. ఇందులో భాగంగా ప్రస్తుతం మాతా, నవజాత శిశు మరణాలకు దారితీస్తున్న కారణాలు, వైద్యులు, సిబ్బంది అనుసరిస్తున్న విధానాల్లో ఉన్న చిన్న లోపాలు సైతం గుర్తించి వాటిని పునరావృతం కాకుండా చూసేలా తగిన సలహాలు, సూచనలతో 'కార్యాచరణ ప్రణాళిక'ను అధికారులు సిద్ధం చేస్తారన్నారు. ఇందుకోసం జిల్లాల వారీగా ముగ్గురు మిగతా .. 2లో..

### తెలంగాణలో రూ.6 వేల కోట్లతో

## రియాక్టర్ విద్యుత్ ప్లాంట్!



హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ : క్లీన్ ఎనర్జీ రంగంలో తెలం గాణ మరో ముందడుగు వేసింది. రూ.6 వేల కోట్ల పెట్టుబడితో స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ ఆధారిత విద్యుత్ ప్రాజెక్ట్ అభివృద్ధికి స్లోవాకియాకు చెందిన న్యూక్లర్ ప్రొడక్ట్స్ సంస్థ ముందుకు వచ్చింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆ సంస్థ ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ ఈఓఐ, సమర్పించింది. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక-2026 సమావేశాల సందర్భంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సంస్థ ప్రతినిధులు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మిగతా .. 2లో..

## బంగారయ్య హత్య కేసు..

నిందితులను రోడ్డుపై నడిపించుకుంటూ తీసుకెళ్లిన పోలీసులు



తుని పట్టణం, విశ్వం వాయిస్ న్యూస్ : తెదేపా కార్యకర్త లాలం బంగారయ్య హత్య కేసులో 12 మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారిని రోడ్డుపై నడిపించుకుంటూ తీసుకెళ్లి కోర్టులో హాజరుపర్చారు. సీఎంఆర్ కూడలి, ఆంజనేయ స్వామి గుడి మీదుగా భారీ బందోబస్తు మధ్య నడిపించారు. కాకినాడ జిల్లా కోట నందూరు మండలం అల్లిపూడిలో ఈనెల 16న వైకాపా శ్రేణులు దాడి చేయడంతో తెదేపా కార్యకర్త బంగారయ్య మృతిచెందగా మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ కేసులో దర్యాప్తు చేపట్టి.. నిందితులను అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ శ్రీహరి రాజు వెల్లడించారు. పాతకక్షల నేపథ్యంలో గ్రామంలో రెండు పార్టీల మధ్య మిగతా .. 2లో..

### మాపై అధిక పన్ను

## విధించండి

- ప్రపంచ కుబేరుల ఆసక్తికర ప్రతిపాదన
- టైమ్ టు విన్ పేరిట సంతకాలు చేసి బహిరంగ లేఖ విడుదల
- సంపన్నులకు, సామాన్యులకు మధ్య అంతరం పెరుగుతోందని ఆందోళన
- ప్రపంచంలో అసలు సిసలైన ప్రజాస్వామ్య వ్యవస్థలను కోరుకుంటున్నామని వెల్లడి

విశ్వం వాయిస్ న్యూస్ : ప్రపంచంలోని 400 సూపర్ రిచ్ (అత్యంత సంపన్నులు) వ్యాపారవేత్తలు ఒక ఆసక్తికరమైన ప్రతి పాదన చేశారు. తమపై అధిక పన్నులు విధించాలని వారు కోరుతున్నారు. ప్రతి సంవత్సరం దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సుకు ప్రముఖ వ్యాపారవేత్తలు హాజరవుతారు. ఈ నేపథ్యంలో, అక్కడకి వచ్చిన 400 మంది సంపన్నులు తమపై భారీగా పన్ను విధించాలంటూ పిలుపు నివ్వడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. 24 దేశాలకు మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## ప్రకృతి సాగుచేద్దాం.. భూమిని బాగు చేద్దాం..

తీర్చిదిద్దేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. ఎరువుల వినియోగం.. రసాయనాల వినియోగంతో చేసే వ్యవసాయంతో పోలిస్తే, ప్రకృతి వ్యవసాయం వల్ల పెట్టుబడి ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. రైతులకు మొదటి సంవత్సరం నుంచే అధిక నికర ఆదాయం లభిస్తోంది... రైతులు బలోపేతం కావడం వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది."అని ముఖ్యమంత్రి వివరించారు.

**పర్యావరణానికి మేలు చేసేలా... గ్లోబల్ మార్కెట్టుకు తగ్గట్టుగా...**

"ప్రకృతి వ్యవసాయం ద్వారా భూమిలో కార్బన్ నిల్వ సామర్థ్యం పెరుగుతుంది... అలాగే పర్యావరణానికి మేలు జరుగుతుంది. అలాగే నీటి వినియోగం తగ్గడంతో పాటు... బయోడైవర్సిటీ పెరిగేలా చూసుకోవచ్చు. అలాగే భూసారం తగ్గకుండా... భూమిని మరింత బలంగా... పోషకాలు ఉండేలా చేసుకోవచ్చు. ఫార్మర్ టు ఫార్మర్ అనే పద్ధతిలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రతి గ్రామానికి చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇక ప్రకృతి సేద్యంలో అనుభవజ్ఞులైన రైతులు ఇతర రైతులకు శిక్షణ ఇచ్చేలా వ్యవస్థను రూపొందించాం. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులకు గ్లోబల్ మార్కెట్లలో ఉన్న డిమాండ్?ను అందిపుచ్చుకోవడానికి వీలుగా సరైన మార్కెటింగ్ వ్యవస్థను, సర్టిఫికేషన్ ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేస్తోంది. టెక్నాలజీని ఉపయోగించి రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకుంటున్నాం. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని, పర్యావరణాన్ని అందించేలా రాష్ట్ర ప్రభుత్వం రైతులను సిద్ధం చేస్తోంది. అయితే ప్రకృతి సాగును ప్రోత్సహించేందుకు మెరుగైన పారిశ్రామిక పద్ధతులు, ఆర్థిక ప్రోత్సాహకాలు అవసరం. వ్యాపార సంస్థలు తమ ఆర్థిక లాభాల పరంగానే కాకుండా... పర్యావరణాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. అలాగే ప్రస్తుతం గ్లోబల్ మార్కెట్టులో ఉన్న డిమాండ్ ను అంచనా వేసుకుంటూ... అంతర్జాతీయంగా రాష్ట్ర ఉత్పత్తులను ఎగుమతులు చేసేలా భారీ ప్రణాళికలతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. ప్రకృతి సేద్యం ద్వారా పర్యావరణాన్ని కాపాడడంతో పాటు... ఓ పెద్ద బిజినెస్ ఆపర్చునిటీగా నిరూపించే దిశగా ఏపీలోని రైతులను సిద్ధం చేస్తున్నాం."అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

**ఏపీ కేంద్రంగా ఉద్యాన, ఆక్వా ఉత్పత్తుల ఎగుమతి**

ఏపీ నుంచి ఉద్యాన, ఆక్వా, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులతో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటును పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యూఏఈకి ప్రతిపాదించారు. దావోస్ లో ఆ దేశ విదేశీ వాణిజ్య మంత్రి థాని బిన్ అహ్మద్ తో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఏపీలో దుబాయ్ ఫుడ్ క్లస్టర్ ఏర్పాటు ప్రతిపాదనపై ఇరువురు నేతలు చర్చించారు. యూఏఈ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ఏపీలో విస్తృతంగా మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని సీఎం వివరించారు. అగ్రిటెక్ , ఫుడ్ టెక్, ఆక్వా టెక్ తో పాటు ఫుడ్ పార్కుల అభివృద్ధి, ఆహార భద్రతా చర్యల గురించి ఇరువురు నేతలు చర్చించుకున్నారు. ఆహార ఉత్పత్తులను వేగంగా రవాణా చేసేందుకు వీలుగా ఏపీలో పోర్టులు, ఎయిర్ పోర్టులు, రోడ్డు, రైలు నెట్వర్క్ విస్తృతంగా ఉందని యూఏఈ వాణిజ్య మంత్రికి వివరించారు. వీటితో పాటు జాతీయ పారిశ్రామిక కారిడార్లు కూడా రాష్ట్రంతో అనుసంధానమై ఉన్నాయని తెలిపారు. యూఏఈకి చెందిన డీపీ వరల్డ్, షరాఫ్ గ్రూప్, ట్రాన్స్ వరల్డ్ , ఏడీ పోర్ట్స్, యాడ్ నాక్ లాంటి కంపెనీలు ఏపీలో పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేసే అవకాశాన్ని పరిశీలించాలని సీఎం కోరారు. పునరుత్పాదక ఇంధన రంగంలో 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా ఏపీ పనిచేస్తోందని..యూఏఈకి చెందిన టాక్వా, మజ్దార్ లాంటి కంపెనీలతో పాటు ఏడీఐఏ, ముబాద్లా, ఏడీక్యూ లాంటి ఫండింగ్ సంస్థల ద్వారా పెట్టుబడులకు అవకాశాలు ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ లోని స్పేస్, డ్రోన్ సిటీల్లో లోనూ యూఏఈ భాగస్వామ్యం వహించాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించగా... దీనిపై యూఏఈ విదేశీ వాణిజ్య మంత్రి సానుకూలంగా స్పందించారు.

## '26-26' ఉగ్ర కుట్ర.. నిఘా వర్గాల అలర్ట్

నిఘా సంస్థ ఐఎస్ఐ ఉగ్రవాదులకు సహకరిస్తున్నట్టు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. దేశంలోని పలు ప్రాంతాల్లో జనవరి 26న భీకర దాడులకు పాల్పడేందుకు '26-26' అనే కోడ్ నేమ్‌ను పెట్టుకున్నట్లు తెలిపాయి. గణతంత్ర వేడుకలకు అంతరాయం కలిగించాలనే ఉద్దేశంతో దాడులకు దిగవచ్చని తెలిపాయి. నిఘా వర్గాల సమాచారంతో అప్రమత్తమైన అధికారులు సరిహద్దులు సహా జమ్మూ కశ్మీర్, దిల్లీ, పంజాబ్ వంటి కీలక ప్రాంతాల్లో భద్రతా చర్యలను ముమ్మరం చేశారు. ఈ క్రమంలో పలువురు అనుమానితుల ఫొటోలతో దిల్లీ పోలీసులు వాంటెడ్ నోటీసులు జారీ చేశారు. వారిని ఎక్కడైనా గుర్తిస్తే సమాచారం ఇవ్వాల్సిందిగా ప్రజలను కోరారు. సోషల్ మీడియాలో ఉగ్రవాద భావజాలాన్ని ప్రచారం చేస్తున్న కొందరు యువకులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. నిందితులు సామాజిక మాధ్యమాలలో విద్వేషపూరిత ప్రసంగాలు చేస్తూ.. జమ్మూ కశ్మీర్, పంజాబ్, దిల్లీ, హరియాణాలోని యువకులను ఉగ్రవాదం వైపు ప్రోత్సహిస్తున్నట్లు గుర్తించామన్నారు.

## ఫిబ్రవరి 3న తెరుచుకోనున్న రాష్ట్రపతి భవన్ 'అమృత్‌ఉద్యాన్'

ప్రవేశానికి రాష్ట్రపతి భవన్‌కు సమీపంలో ఉండే గేట్ నంబర్ 35 ద్వారా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సందర్శకులకు అనుమతి ఇవ్వనున్నారు. ఉద్యానవనం నిర్వహణ నిమిత్తం అన్ని సోమవారాలు సెలవు ఉంటుంది. మార్చి 4న హోలీ సందర్భంగా సెలవు ప్రకటించారు. అమృత్ ఉద్యానవనాన్ని సందర్శించాలనుకునేవారు రాష్ట్రపతి భవన్ అధికారిక వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. 35వ ప్రవేశద్వారం వద్దకు చేరుకున్నాక ఆఫ్‌లైన్ ద్వారా కూడా స్లాట్‌ను బుక్ చేసుకోవచ్చు. ప్రజల సౌకర్యార్థం సమీప మెట్రోస్టేషన్ నుంచి బస్సు సౌకర్యం కల్పించనున్నారు.

## ముగ్గురు నిందితులకు సుప్రీంలో ఎదురుదెబ్బ

వెళ్లాలని సీజేఐ ధర్మాసనం సూచిస్తూ 4 వారాల గడువు ఇచ్చింది. నిందితులు ముగ్గురూ ఇప్పటికే డిఫాల్ట్ బెయిల్‌పై ఉన్నట్లు ప్రభుత్వ న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. దీంతో డిఫాల్ట్ బెయిల్‌ను రెగ్యులర్ బెయిల్‌గా మార్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. నిబంధనలు అనుసరించాల్సిందేనని స్పష్టం చేసింది.

## నేనున్నానంటూ భరోసా ఇచ్చి..

పెడన నియోజకవర్గం, కృత్తివెన్ను మండల పరిధిలోని పెదచందాల గ్రామానికి చెందిన జనసేన క్రియాశీలక సభ్యుడు చందు వీర వెంకట వసంతరాయలు కుటుంబాన్ని పరామర్శించారు. గత ఏడాది జులైలో దిగమర్రు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వసంతరాయలుకి బ్రెయిన్ డెడ్ కాగా, అతని కుటుంబ సభ్యులు అవయవ దానానికి ముందుకు వచ్చారు. విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ ఆ కుటుంబాన్ని స్వయంగా పరామర్శించి భరోసా ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు బుధవారం పెదచందాలలోని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. భార్య నాగ పుష్పావతి, కుమారుడు సీతారామరాజు, కుమార్తె జాహ్నవిలను ప్రమాదానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ స్థితిగతులపై ఆరా తీశారు. వారు చెప్పిన సమస్యలు ఓపికగా విన్నారు. తండ్రి మరణానంతరం ఉద్యోగం వదిలి కుటుంబ బాధ్యతలు చూసుకుంటున్న సీతారామరాజుని అభినందించి, అతని వివరాలు తెలుసుకున్నారు. కుమార్తె జాహ్నవికి వినికిడి లోపం, మాటలు రావని తెలుసుకుని టీటీడీ శ్రవణం ప్రాజెక్టు ద్వారా సాయం చేయాలని అధికారులకు సూచించారు. సెల్ఫ్ ఎంప్లాయ్ మెంట్ స్కీం కింద ఉపాధి కల్పించే ఏర్పాటు చేయాలన్నారు. మీ కష్టంలో మేము తోడుంటామంటూ భరోసా ఇచ్చారు. జనసేన క్రియాశీలక సభ్యులకు ఇచ్చే రూ. 5 లక్షల బీమా చెక్కుని కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడుతూ శ్రీ వసంత రాయలు కుటుంబం అవయవదానం కదిలించింది. పశ్చిమ గోదావరి జిల్లా, దిగమర్రు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులు వసంత రాయలు మరణం బాధించింది. ఇంటి పెద్దను కోల్పోతున్నామన్న బాధలోనూ వారి కుటుంబ సభ్యులు అవయవ దానం చేయడం నన్ను కదిలించింది. ఇలాంటి సంఘటనలు అరుదుగా జరుగుతాయి. దుఃఖాన్ని దిగమింగుకుని అవయవదానం చేసిన వసంతరాయలు కుటుంబానికి అభినందనలు తెలియజేస్తున్నాను. మరణంలోనూ మరో ఐదుగురికి ఊపిరి పోయడం గొప్ప విషయం. వసంత రాయలు కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటాం. ఆయన కుమార్తెకు వినికిడి సమస్య ఉన్నట్టు తెలిసింది. టీటీడీ శ్రవణం పథకం కింద ఆ సమస్యను పరిష్కరిస్తాం. వారి కుటుంబ సభ్యులు రెండు సమస్యలు నా దృష్టికి తీసుకువచ్చారు. వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

**అడుగడుగునా జననీరాజనం**

వసంతరాయలు కుటుంబాన్ని పరామర్శించేందుకు పవన్ కళ్యాణ్ వస్తున్న విషయం తెలుసుకున్న పెడన నియోజకవర్గ ప్రజలు ఆయనకు స్వాగతం పలికేందుకు రోడ్ల వెంబడి బారులు తీరారు. పూలు, పూలమాలలతో కార్యకర్తలు, హారతులతో ఆడపడుచులు గ్రామ గ్రామాన స్వాగతం పలికారు. మచిలీపట్నం శివారు, పెడన, తోటమూల, హుస్సేన్ పాలెం, కట్లపల్లి, సింగరాయపాలెం, బల్లిపర్రు, మడక, నందమూరు, మంజులూరు, బంటుమిల్లి, చిన పాండ్రాక, చెరుకుమల్లి, కృత్తివెన్ను, గాంధీనగర్, పెద చందాల గ్రామాల్లో ప్రజలంతా రోడ్డు వెంట బారులుతీరారు. పలువురు సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రాలు అందజేశారు. ప్రతి ఒక్కరికీ అభివాదం చేస్తూ పవన్ కళ్యాణ్ ముందుకు సాగారు. కార్యక్రమంలో పెడన శాసన సభ్యులు కాగిత కృష్ణప్రసాద్, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, అవనిగడ్డ శాసన సభ్యులు మండలి బుద్దప్రసాద్, కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ, వివిధ కార్పోరేషన్ల డైరెక్టర్లు, జనసేన ఎన్టీఆర్, కృష్ణా, జిల్లాల అధ్యక్షులు సామినేని ఉదయభాను, బండ్రెడ్డి రామకృష్ణ, నియోజకవర్గాల పీఓసీలు పాల్గొన్నారు.

## 'నో వర్క్ - నో పే'..

చింతకాయల అయ్యన్నపాత్రుడు సంచలన ప్రతిపాదన చేశారు. ఒకవేళ అప్పటికీ తీరు మార్చుకోకపోతే, ప్రజలే వారిని వెనక్కి పిలిపించేలా "రైట్ టు రీకాల్" హక్కును కల్పించాలని లోక్‌సభ స్పీకర్‌ను కోరారు. ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్న చట్ట సభల సభాపతుల 86వ అఖిల భారత మహాసభలో బుధవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా "ప్రజలపట్ల శాసనవ్యవస్థ జవాబుదారీతనం" అనే అంశంపై ఆయన ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో నెలకొన్న పరిస్థితులను ఉదహరిస్తూ గౌరవ స్పీకర్ ఆవేదన వ్యక్తం చేశారు. 2024 జూన్‌లో ఎన్నికైనప్పటి నుంచి కొంతమంది సభ్యులు ఇప్పటివరకు ఒక్క రోజు కూడా సభకు హాజరు కాలేదని, కనీసం చర్చల్లో కూడా పాల్గొనలేదని ఆయన తెలిపారు. సభకు రాని సభ్యుల్లో ఎక్కువ మంది క్రమం తప్పకుండా వేతనాలు, భత్యాలు మాత్రం తీసుకుంటున్నారని, ఇది చాలా బాధాకరమైన విషయమని అన్నారు. ఇలాంటి అనైతిక ప్రవర్తన వల్ల ప్రజల దృష్టిలో చులకన అవుతామని పేర్కొన్నారు. సభకు హాజరుకాని వారిపై చర్యలు తీసుకునేందుకు ప్రస్తుతం స్పష్టమైన నిబంధనలు లేనందున, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా దీనికి మార్గం చూపాలని అయ్యన్నపాత్రుడు కోరారు. ఆయన ఈ సందర్భంగా రెండు ప్రధాన సూచనలు చేశారు. ఉద్యోగులు విధులకు రాకపోతే జీతాలు కోత విధించినట్లే, సభకు రాని ప్రజాప్రతినిధులకు కూడా "నో వర్క్ - నో పే" నిబంధన అమలు చేయాలి. ప్రజాప్రతినిధులు తమ బాధ్యతను విస్మరిస్తే, రాజ్యాంగాన్ని లేదా ప్రజాప్రాతినిధ్య చట్టాన్ని సవరించి అయినా సరే.. వారిని వెనక్కి పిలిపించే "రైట్ టు రీకాల్" హక్కును ఓటర్లకు కల్పించాలి. దురదృష్టవశాత్తు చట్టసభల పనిదినాలు ఏటికాయేడు తగ్గిపోతున్నాయని, ఇది వ్యవస్థ అనారోగ్యానికి సూచిక అని స్పీకర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఏటా కనీసం 60 రోజులైనా చట్టసభలు పనిచేయాలని, అప్పుడే ప్రశ్నోత్తరాలు, ఇతర చర్చల ద్వారా ప్రభుత్వాన్ని నిలదీసి, ప్రజలకు జవాబుదారీగా ఉండగలమని ఆయన స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధుల పట్ల ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతోందని, ఆత్మవిమర్శ చేసుకుని వారి ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని ఆయన సభ్యులకు హితవు పలికారు. ఈ కాన్ఫరెన్స్లో ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణం రాజు, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌తో కలిసి పాల్గొన్న చిరంజీవి

చిరంజీవి వీక్షించారు. అంతర్జాతీయ వేదికపై తెలంగాణ అభివృద్ధి దృక్పథాన్ని ఈ డాక్యుమెంట్ ప్రతిబింబించింది. అనంతరం చిరంజీవితో రేవంత్ మాట్లాడుతూ తమ కుటుంబసభ్యులతో కలిసి 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా వీక్షించానని.. ఎంతో ఆస్వాదించానని తెలిపారు. ఈ సందర్భంగా చిరంజీవికి సీఎం అభినందనలు తెలిపారు. చిరంజీవి తన కుటుంబంతో కలిసి విహారయాత్ర నిమిత్తం స్విట్జర్లాండ్ వెళ్లారు. ఈ సమయంలోనే దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సదస్సు జరుగుతుండటంతో సీఎం రేవంత్?రెడ్డి.. చిరంజీవిని అక్కడికి ఆహ్వానించారు.

## జాతీయ రహదారి వస్తుంది

కత్తిపూడి-పామర్రు 216 జాతీయ రహదారి వెళ్తుంటే పశ్చిమ వైపున రాజమండ్రి-ఏలూరు 216ఎ నేషనల్ హైవే వెళ్తుంది. మధ్యలో మాత్రం ఈ రెండింటికి అనుసంధానం లేదు.ఇప్పుడు ఈ రెండు రోడ్లను కలుపుతూ 216ఇ పేరుతో జాతీయ రహదారి వస్తుంది. ఇందుకు రూ. 630 కోట్లు కేంద్ర ఉపరితల మంత్రిత్వ శాఖ మంజూరు చేసింది. భూసేకరణకు సంబంధించి ఈనెల 8న నోటిఫికేషన్ కూడా జారీ చేశారు.ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈనెల 28 నాటికి చెప్పుకోవాల్సి ఉంది. 22 గ్రామాల పరిధిలో 727 మందికి చెందిన రైతులు, గృహ యజమానులు నుంచి 55.98 హెక్టార్ల భూమిని సేకరిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న రోడ్డును కొంతమేర విస్తరిస్తుండగా మరికొంత గ్రీన్ ఫీల్డ్ హైవే (పొలాల మధ్య నుంచి కొత్త రోడ్డు) నిర్మాణం చేపడతారు. అన్నిటికంటే ప్రధానంగా ట్రాఫిక్ సమస్యతో ఊపిరి సలపకుండా ఉండే కొత్తపేట, రావులపాలెం రోడ్లుకు ఉపశయనం కలుగుతుందని చెప్పవచ్చు. ఎందుకంటే కొత్తపేట గ్రామంలో ప్రవేశించకుండా పలివెల వంతెన నుంచి నేరుగా వెదిరేశ్వరం మీదుగా జాతీయ రహదారిని కలుస్తుంది. ఈ రోడ్డు అమలాపురం ఈదరపల్లి వంతెన నుండి మెసలపల్లి, ముక్కామల, అవిడి,ఖండ్రిగ, పలివెల, వెదిరేశ్వరం మీదుగా హైవేను 31.6 కిలోమీటర్ల పొడవైన ఈ రోడ్డు నిర్మాణం జరుగుతుంది. దీనివల్ల దూరం భారం కూడా తగ్గనుంది. ఆధునిక టెక్నాలజీతో ఈ నిర్మాణం చేపట్టనున్నందున తరుచూ గోతులు పడి రోడ్డు అధ్వానంగా మారే అవకాశాలు అంతగా ఉండవు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రంగా ఉన్న అమలాపురం చేరుకోవడానికి అందరికీ ఎంతో సులభంగా ఉంటుంది. అంటే అమలాపురం నుంచి విజయవాడ వెళ్లాలన్నా రాజమహేంద్రవరం వెళ్లాలన్నా జాతీయరహదారి పైనే ప్రయాణం చేయవచ్చు. అందువల్ల రాకపోకలకు ఎంతో సులభతరం అవుతుంది. సకాలంలో రోడ్డు నిర్మాణం పూర్తయితే కూటమి ప్రభుత్వానికి ఎంతో ప్రయోజనకరంగా మారుతుంది. దివంగత లోక్?సభ స్పీకర్ జిఎంసి బాలయోగి కోనసీమకు జాతీయ రహదారి తీసుకురావాలని ప్రతిపాదన ఆనాడే చేశారు. కానీ అనేక కారణాల వల్ల ఇన్నాళ్లకు ఆయన కుమారుడు హరీష్ మధూర్ ఎంపీగా ఉండగా కార్యరూపం దాల్చడం విశేషం.

## త్రుటిలో తప్పిన ప్రమాదం

రాడ్లను పైలట్ గుర్తించారు. వెంటనే ఎమర్జెన్సీ బ్రేక్‌లు వేసి రైలు ఆపారు. రైల్వే అధికారులకు సమాచారం అందించడంతో వారు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. దాదాపు 5 అడుగుల పొడవు ఉన్న ఇనుప రాడ్లను గుర్తించారు. వీటిని దుండగులు ఉద్దేశపూర్వకంగానే పట్టాలపై పెట్టి ఉంటారని అధికారులు అనుమానిస్తున్నారు. ఘటనాస్థలంలో జాగిలాల సాయంతో తనిఖీలు చేపట్టారు. ఈ ఘటన కారణంగా రైలు దాదాపు అరగంట పాటు నిలిచిపోయింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు వెల్లడించారు. ఈ రైల్లో ఎక్కువ మంది విదేశీ ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది.

## బంగారయ్య హత్య కేసు..

చిన్న విషయాలకే గొడవలు జరుగుతున్నాయని పోలీసులు తెలిపారు. ముందస్తు కుట్రలో భాగంగానే.. వైకాపా నాయకుడు చింతకాయల చినబాబు ఇంటి వద్దకు ఆ పార్టీ శ్రేణులు చేరుకున్నాయన్నారు. వారంతా కాపుకాసి కత్తులు, రాడ్లు, కర్రలతో తెదేపా కార్యకర్తలపై దాడి చేశారని వివరించారు. బంగారయ్యను లక్ష్యంగా చేసుకుని కత్తులతో దాడి చేయడంతో ఆయన కుప్పకూలిపోయాడన్నారు. అనంతరం నిందితులు అక్కడ నుంచి పరారయ్యారని తెలిపారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బంగారయ్య మృతి చెందాడని, తెదేపా కార్యకర్తలను హతమార్చాలనే కుట్రతోనే దాడికి పాల్పడ్డారని డీఎస్పీ వివరించారు.

## మహా అద్భుతం

మీడియాలో తెగ వైరల్ అవుతోంది. గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ ప్రాంతంలో ఒక వాటర్ ట్యాంక్ నిర్మించారు తాగునీటి సరఫరా కోసం. దీనిని ఒక ప్రతిష్టాత్మకమైన స్కీమ్ కింద దాదాపు రూ.21 కోట్లు వెచ్చించి నిర్మించారు. 33 గ్రామాలకు తాగునీరు అందించేందుకు దాదాపు 3 ఏళ్లుగా నిర్మాణంలో ఉన్న వాటర్ ట్యాంక్ రాక కోసం వెయ్యి కళ్లతో అక్కడి ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం రోజున టెస్టింగ్ లో భాగంగా తొలిసారి వాటర్ ట్యాంకును నీళ్లతో నింపారు అధికారులు. అయితే అది ఒక్కసారిగా కుప్పకూలిపోవటం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది.

## ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక

వైద్యులతో పరిశీలక బృందాలను ఏర్పాటు చేసినట్లు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

**ప్రతి వెయ్యి మంది శిశువుల్లో 19 మంది మృతి**

శిశువుల్లో ప్రతి వెయ్యి మందిలో 19 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. జాతీయ స్థాయిలో ప్రతి వెయ్యి మందిలో 25 మంది ప్రాణాలు విడుస్తున్నారు. దీంతో పోల్చితే రాష్ట్రంలో న?వ?జాత శిశు మరణాలు తక్కువగానే ఉన్నాయి. రాష్ట్రంలో ప్రతి వెయ్యి మంది న?వజాత శిశువుల్లో ప్రాణాలు విడుస్తున్న 19 మందిలో 16 మంది పుట్టిన 28 రోజుల్లోపు కన్ను మూస్తున్నారు. ఇదే విధంగా జాతీయ స్థాయిలో పరిశీలించినట్లయితే ప్రతి వెయ్యి మంది నవజాత శిశువుల్లో 19 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రసవం ముందు, ఆ తర్వాత కొందరు, కొన్ని రోజులు గడిచిన అనంతరం ఇంకొందరు శిశువులు ప్రాణాలు విడుస్తున్నారు. వీటిపై కూడా రాష్ట్రశీలో స్టడీ చేయనున్నారు.

**యునిసెఫ్, డబ్ల్యూహెచ్ ఓ సహకారం**

నవజాత శిశు మరణాలను నియంత్రించే చర్యల్లో భాగంగా ప్రస్తుతం ఆసుపత్రుల్లో గర్భిణిలు,మాతా, నవజాత శిశువులకు అందుతున్న వైద్యం, ప్రసవ సమయంలో అనుసరిస్తున్న విధానాల్లో లోపాలను (గ్యాప్ అసెస్మెంట్) గుర్తిస్తున్నారు. యునిసెఫ్, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్) సహకారంతో క్షేత్ర స్థాయిలో వైద్య సేవలు, ఇతర అంశాలను ఎలా పరిశీలించాలన్న దానిపై కేంద్ర ప్రభుత్వం పంపించిన 'ఇండియా న్యూబార్న్ యాక్షన్ ప్లాన్' ఫ్రేమ్ వర్క్ ను అధికారులు అనుసరిస్తున్నారు

**ప్రభుత్వాసుపత్రుల సందర్శన**

ఈ క్రమంలో జిల్లాల వారీగా ముగ్గురు సీనియర్ వైద్యులతో ప్రత్యేక పరిశీలక బృందాలను వైద్య ఆరోగ్య శాఖ నియ?మించింది. ఈ బృందంలో చిన్న పిల్లల వైద్యులు, గైనకాలజిస్టు, సోషల్ అండ్ ప్రివెంటివ్ మెడిసిన్ వైద్యులు ఉన్నారు. ఈ బృందాలు సదరు జిల్లాల్లోని అన్ని రకాల ప్రభుత్వాసుపత్రులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాన్ని సందర్శించి. గర్భిణిల?కు అందుతున్న వైద్య సేవలు, ఐదేళ్లలోపు వయసు కలిగిన చిన్నారుల వరకు వివిధ దశల్లో అందుతున్న వైద్య సేవల గురించి పూర్తి సమాచారాన్ని సేకరిస్తారు. అదేవిధంగా గర్భిణిలు, తల్లుల నుంచి కూడా వారికి అందుతున్న క్లినికల్ కేర్ కు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకుంటారు. వీటి ఆధారంగా ప్రతి జిల్లా నుంచి రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రధాన కార్యాలయానికి "యథాస్థితి " నివేదికలు అందుతాయని, వీటిని అనుసరించి రాష్ట్ర, జిల్లాల స్థాయిల?లో తీసుకోవాల్సిన చర్యలపై 'కార్యాచరణ ప్రణాళిక' ను రూపొందిస్తామని మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ వివరించారు.

**పరిశీలక బృందాలకు ప్రత్యేక కార్యశాల**

రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాశీడియన్ ఆదేశాల మేరకు కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనలో భాగంగా జిల్లాల్లో ఏ విధంగా సమాచారాన్ని సేకరించాలన్న దానిపై పరిశీలక బందాల్లోని సభ్యులకు విజయవాడలో ప్రత్యేకంగా కార్యశాల (సదస్సు)ను బుధవారం నిర్వహించారు. రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు డాక్టర్ అనిల్ కుమార్ (మెటర్నల్ చైల్డ్ హెల్త్), సంయుక్త సంచాలకులు డాక్టర్ ఎల్బీఎస్ హెచ్ దేవి మాట్లాడుతూ మాతా నవజాత శిశు మరణాల తగ్గింపునకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి వివరిస్తూ ఇంకా దృష్టిపెట్టాల్సిన అంశాలపై పరిశీలక బృందాలకు అవగాహన కల్పించారు. అలాగే యునిసెఫ్ ముఖ్య ప్రతినిధులు, వైద్యులు శ్రీధర్, సలీమా (హెల్త్ స్పెషలిస్టులు), నాగేంద్ర (ఎంసీహెచ్ కన్సల్టెంటెంట్?), డబ్ల్యూహెచ్ ఓ ఢిల్లీ ప్రతినిధులు డాక్టర్ దీపాంకర్, వికాస్ మాట్లాడుతూ ఇండియా న్యూబార్న్ యాక్షన్ ప్లాన్ ఆధారంగా మాతా, నవజాత శిశు ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన అదనపు చర్యల గురించి కూలంకుషంగా వివరించారు. దీనికి అనుగుణంగా తయారయ్యే ప్రణాళిక భవిష్యత్తు తరాలకు ఓ దిక్సూచిగా ఉంటుందని అధికారులు వివరించారు.

## రియాక్టర్ విద్యుత్ ప్లాంట్!

ఐక్యూ క్యాపిటల్ గ్రూప్ ఛైర్మన్ డాక్టర్ జాన్ బాబిక్, గ్రూప్ సీఈఓ, డైరెక్టర్ అనిల్ కుమార్ బావిసెట్టి, గ్రీన్ హౌస్ ఎన్విరో సీఈఓ, డైరెక్టర్ మొలుగు శ్రీపాల్ రెడ్డి, స్లోవాక్ రిపబ్లిక్ కాన్సుల్ మాటుస్ జెమెస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందన్నారు. 2047 నాటికి నెట్ జీరో అభివృద్ధి లక్ష్యాన్ని సాధించడంలో సుస్థిర అభివృద్ధే తెలంగాణకు ప్రధానమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. స్లోవాకియాకు చెందిన ఐక్యూ క్యాపిటల్, భారత్‌కు చెందిన గ్రీన్ హౌస్ ఎన్విరో సంయుక్త భాగస్వామ్యంలో న్యూక్లర్ ప్రొడక్ట్స్ సంస్థ ఏర్పడిందని.. గరిష్ఠంగా 300 మెగావాట్ల సామర్థ్యంతో తెలంగాణలో కొత్త విద్యుత్ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తోందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ మొత్తం పెట్టుబడి విలువ 600 మిలియన్ యూరోలు సుమారు రూ.6,000 కోట్లు అని వెల్లడించారు.

## మాపై అధిక పన్ను విధించండి

ప్రాతినిధ్యం వహిస్తున్న సూపర్ రిచ్ బృందం 'టైమ్ టు విన్' పేరిట సంతకాలు చేసిన బహిరంగ లేఖను విడుదల చేసింది. మార్క్ రుఫలో, బ్రియాన్ ఎనో, అబిగైల్ డిస్నీ వంటి సూపర్ రిచ్ ఈ మేరకు డిమాండ్ చేస్తూ బహిరంగ లేఖ రాశారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అసమానత్వాలు పెరుగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సంపన్నులకు, సామాన్యులకు మధ్య అంతరం నానాటికి పెరుగుతోందని తెలిపారు. ఆర్థిక అసమానంతలను రూపుమాపడానికి సూపర్ రిచ్‌పై అధిక పన్ను విధించాలని వారు పేర్కొన్నారు. సంపన్నులు ప్రజా జీవితాన్ని, రాజకీయ వ్యవస్థలను ప్రభావితం చేస్తున్నారని, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థలను బలహీనపరచడమే కాకుండా, ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తోందని అన్నారు. అత్యంత సంపన్నులు కొందరు ప్రజాస్వామ్యాలను కొనుగోలు చేశారని, ప్రభుత్వాలను స్వాధీనం చేసుకున్నారని ఆరోపించారు. ప్రపంచంలో అసలైన ప్రజాస్వామ్య వ్యవస్థలను తాము కోరుకుంటున్నామని వారు పేర్కొన్నారు. అధిక పన్నులు విధించడం వల్ల సంపన్నుల జీవన ప్రమాణాలు పడిపోవని గుర్తుంచుకోవాలని అన్నారు. పైగా ఆ నిధులు సామాన్యుల ఆరోగ్యం, విద్య వంటి వాటికి వినియోగించడానికి అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. వారు విడుదల చేసిన లేఖ ప్రకారం, ప్రపంచంలోని 1 శాతం సంపన్నుల వద్ద 95 శాతం కంటే ఎక్కువ సంపద ఉంది. జీ20 దేశాలలో నిర్వహించిన ఒక సర్వేలో ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. సంపన్నులు రాజకీయాలను ప్రభావితం చేస్తున్నారని 77 శాతం మంది భావించగా, కొందరి వద్దే అత్యధిక సంపద ఉండటం ప్రజాస్వామ్యానికి ముప్పుగా 62 శాతం మంది భావిస్తున్నారని సర్వేలో తేలింది.

# ఎడిటర్ వాయిస్

## జనాల్లోకి జగన్.. కానీ, పాదయాత్ర ఉండదు..!

ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉండటం వల్ల ఇప్పుడే పాదయాత్ర చేయడం, లేదా పాదయాత్ర చేసేంతవరకు ప్రజల్లోకి వెళ్లకుండా ఉండటం కరెక్టు కాదన్న ఆలోచనతో వైసీపీ అధినేత ఉన్నట్లు చెబుతున్నారు. వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్మోహనరెడ్డి పాదయాత్రపై కీలక నిర్ణయం తీసుకున్నారు. 2029 ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ప్రజల్లోకి వస్తానని, మళ్లీ పాదయాత్ర చేస్తానని గత ఏడాది జులైలో జగన్ రెడ్డి స్వయంగా ప్రకటించారు. అయితే ఇప్పుడు ఆ నిర్ణయాన్ని జగన్ వెనక్కి తీసుకున్నారని ప్రచారం జరుగుతోంది. 2019 ఎన్నికలకు ముందు జగన్ చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర వల్లే అఖండ విజయం దక్కింది. అయితే ఈ సారి అదే పద్ధతిలో ప్రజల్లోకి వెళ్లే బదులు మరో రూపంలో పర్యటించాలని జగన్ నిర్ణయించుకున్నట్లు చెబుతున్నారు.

ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉండటం వల్ల ఇప్పుడే పాదయాత్ర చేయడం, లేదా పాదయాత్ర చేసేంతవరకు ప్రజల్లోకి వెళ్లకుండా ఉండటం కరెక్టు కాదన్న ఆలోచనతో వైసీపీ అధినేత ఉన్నట్లు చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం తమ వైసీపీ పాలనలో అమలు చేసిన సంక్షేమాన్ని అమలు చేయడం లేదని, ఈ విషయంలో ప్రజలు ప్రభుత్వంపై వ్యతిరేకత చూపుతున్నారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. ఇలాంటి సమయంలో ప్రజల్లోకి వెళ్లడం వల్ల పార్టీ గ్రాఫ్ పెరుగుతుందని విశ్లేషిస్తున్నారు. అయితే ఇందుకోసం పాదయాత్ర చేయడం మూడేళ్ల పాటు సుదీర్ఘంగా ప్రజల్లో ఉండటం సాధ్యమయ్యే పని కాదని వైసీపీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

దీంతో జగన్ రెడ్డి కూడా తన ప్లాన్ మార్చుకున్నట్లు చెబుతున్నారు. పాదయాత్రకు బదులుగా బస్సు యాత్ర చేపట్టి రాష్ట్రం అంతా ఒకసారి చుట్టేయాలని మాజీ సీఎం ఆలోచిస్తున్నారని అంటున్నారు. ఈ ఏడాది అంతా బస్సు యాత్ర ద్వారా రాష్ట్రంలో ప్రతి మారుమూల గ్రామానికి కూడా వెళ్లాలని జగన్ రెడ్డి భావిస్తున్నారని చెబుతున్నారు. ఇందుకోసం తగిన రూట్ మ్యాప్ రెడీ చేయాలని పార్టీ సహచరులకు మాజీ సీఎం సూచించినట్లు కథనాలు వస్తున్నాయి. నిజానికి ఈ ఏడాది ప్రారంభంలోనే జగన్ రెడ్డి జిల్లాల పర్యటనలు ఉంటాయని వైసీపీ గతంలో ప్రకటించింది. అయితే అధినేత స్వయంగా పాదయాత్ర చేస్తానని ప్రకటించడంతో జిల్లాల పర్యటనకు బదులు పాదయాత్రే ఉంటుందని కార్యకర్తలు ఊహించారు. కానీ, ఇప్పుడు కొత్తగా బస్సు యాత్ర చేయాలనే ప్రతిపాదన తెరపైకి రావడం విస్తృత చర్చకు దారితీస్తోంది. 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత జగన్ రెడ్డి పెద్దగా జనాల్లోకి రాలేదని అంటున్నారు. ఆయన అప్పుడప్పుడు చేసిన పర్యటనల వల్ల పార్టీకి పెద్ద ఉపయోగం లేకపోయిందన్న విశ్లేషణలను కార్యకర్తలు వ్యక్తం చేస్తున్నారు. అదేసమయంలో జగన్ ఎక్కువ సమయం బెంగళూరులో గడపడం, తాడేపల్లి వచ్చినప్పుడు సుదీర్ఘ పత్రికా సమావేశాలు నిర్వహించడం వల్ల కూడా పార్టీకి ఎలాంటి ఉపయోగం ఉండటం లేదని వైసీపీ కార్యకర్తలు అభిప్రాయపడుతున్నట్లు చర్చ జరుగుతోంది. అయితే ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కేవలం 19 నెలలు కావడం వల్ల కొంత సమయం ఇవ్వాలన్న ధోరణితోనే జగన్ రెడ్డి జిల్లాల పర్యటనను వాయిదా వేస్తూ వస్తున్నారని కూడా చెబుతున్నారు. ప్రస్తుతం పరిస్థితులు అనుకూలంగా ఉండటం, స్థానిక ఎన్నికలు కూడా దగ్గరపడుతుండటం వల్ల జిల్లాల పర్యటనకు రెడీ అవ్వాలని అధినేత జగన్ డిసైడ్ అయినట్లు చెబుతున్నారు.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

# క్రైం వాయిస్

## దూసుకొచ్చిన మృత్యువు..

### కిందపడ్డ బాలుడి పైనుంచి వెళ్లిన ఆర్మీ వాహనం

**విశ్వం వాయిస్ న్యూస్ :** సికింద్రాబాద్‌లోని తిరుమలగిరి ఆర్మీ పాఠశాల సమీపంలో బుధవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ బాలుడు దుర్మరణం చెందాడు. ఘటనకు సంబంధించిన దృశ్యాలు సమీపంలోని సీసీకెమెరాల్లో రికార్డు అయ్యాయి. ఆర్కేపురం వంతెన నుంచి ఏడేళ్ల కుమారుడిని తల్లి స్కూటీపై పాఠశాలకు తీసుకెళ్తుండగా ద్విచక్రవాహనం అదుపుతప్పింది. దీంతో తల్లీకుమారులు కిందపడిపోయారు. వెనకే వస్తున్న ఆర్మీ వాహనం క్షణాల వ్యవధిలోనే వారిని ఢీకొని పైనుంచి వెళ్లింది. ఈ ప్రమాదంలో బాలుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా తల్లికి గాయాలయ్యాయి. ఘటనపై నేరేడ్‌మెట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బాలుడి తండ్రి జమ్మూకశ్మీర్‌లో సైన్యంలో సేవలు అందిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఒడిశా ఆంధ్రా సరిహద్దులో

## యథేచ్ఛగా పశువుల తరలింపు

### తాళ్లతో ఒక దానిపై మరొకటి కట్టేసి.. ఊపిరాడక మృతి చెందిన గోవు
### అడ్డుకున్న మహిళను వాహనంతో ఢీకొట్టే యత్నం – సొమ్మసిల్లి పడిపోయిన పశువులు



**ఇచ్ఛాపురం గ్రామీణం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఒడిశా ఆంధ్రా సరిహద్దు ప్రాంతాలనుంచి పశువుల అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. ఒడిశా పితాతోలి నుంచి గోవులను మంగళవారం అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఓ మహిళను ఢీకొట్టే యత్నం జరిగింది. పశువులను అక్రమంగా రవాణా చేస్తున్నారన్న సమాచారంతో పితాతోలికి చెందిన వసంతి, స్థానికులు కొందరు పురుషోత్తపురం ఎల్‌సీ గేటు వద్ద మూడు వాహనాలను అడ్డుకొనేందుకు ప్రయత్నించారు. రెండు వాహనాలను ఆపేందుకు ప్రయత్నిస్తుండగా అవి అతివేగంగా వసంతిపైకి రావడంతో ఆమె తప్పించుకున్నారు. తరవాత మరో వాహనాన్ని అడ్డుకోగా వాహనదారుడు తాళం తీసుకుని పారిపోయాడు. ఆమె స్థానికుల సాయంతో పశువుల వాహనాన్ని గ్రామీణ పోలీసుస్టేషన్‌కు అప్పగించారు. అందులో 18 పశువులు ఉన్నాయి. వాటిని మెడకు తాళ్లతో గట్టిగా ఒక దానిపై ఒకటి కట్టేయడంతో ఊపిరాడక ఒక పశువు మృతి చెందింది. మిగిలిన పదిహేడూ సొమ్మసిల్లిపోగా వాటిని కిందకు దింపి వైద్యం చేయించారు. అనంతరం వాటిని పోలీసుల అనుమతితో ఒడిశాలోని దిగపొండి గోశాలకు తరలించారు. దీనిపై గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేశారు.

## వేధిస్తున్నాడని.. భర్త మెడకు చున్నీ బిగించి హత్య

### మంచం కోడు తగిలి చనిపోయాడని నమ్మించే యత్నం – పోస్టుమార్టం నివేదికలో వెలుగుచూసిన భార్య నిర్వాకం



**మూసాపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** నిత్యం తనను వేధిస్తున్నాడని భర్త మెడకు చున్నీ బిగించి హత్య చేసిందో ఇల్లాలు. తాగిన మైకంలో మంచం కోడు తగిలి చనిపోయాడని నమ్మించింది. అయితే పోస్టుమార్టం నివేదిక ఆమె దురాగతాన్ని బయటపెట్టింది. హైదరాబాద్ కూకట్‌పల్లి ఠాణా పరిధిలో ఈ ఘటన జరిగింది. కూకట్‌పల్లి సీఐ కె.వెంకట సుబ్బారావు తెలిపిన వివరాలు.. ఏపీలోని ఏలూరు జిల్లా నూజివీడు సమీపంలోని తూర్పు దిగవల్లి గ్రామానికి చెందిన జగ్గవరపు సుధీర్‌రెడ్డి(44)కి అదే ప్రాంతానికి చెందిన బ్రహ్మ జ్ఞానప్రసన్నతో వివాహమైంది. కొన్నాళ్లుగా వారు హైదరాబాద్ కూకట్‌పల్లిలోని వివేకానందనగర్‌లో నివాసముంటున్నారు. ప్రైవేట్ సంస్థలో మార్కెటింగ్ మేనేజర్‌గా సుధీర్‌రెడ్డి పనిచేస్తుండగా భార్య ఇంట్లోనే ఉంటున్నారు. వీరిద్దరికీ ఒకరిపై ఒకరికి అనుమానం ఉండేది. దీంతో రోజూ గొడవలు జరుగుతుండేవి. ఈనేపథ్యంలో డిసెంబరు 23న రాత్రి తాగిన మైకంలో తన భర్త మంచం కోడుకు తగిలి ప్రాణాలు కోల్పోయినట్లు జ్ఞానప్రసన్న తన బంధువులు, ఇరుగు పొరుగువారిని నమ్మించింది. మృతుడి సోదరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానాస్పద మృతి కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇటీవల వచ్చిన పోస్టుమార్టం నివేదికలో సుధీర్‌రెడ్డి హత్యకు గురైనట్లు నిర్ధారణ అయింది. దీంతో పోలీసులు ప్రసన్నను అదుపులోకి తీసుకుని విచారించారు. రోజూ తాగొచ్చి వేధిస్తున్నందున.. తనభర్త గొంతుకు చున్నీ బిగించి హత్య చేసినట్లు అంగీకరించింది. నిందితురాలిని మంగళవారం న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు తెలిపారు.

## రోకలితో తలపై మోది.. ఆపై స్టేటస్‌గా పెట్టుకొని..

### భార్యపై అనుమానంతో హత్య చేసిన భర్త



రహ్మత్‌నగర్, న్యూస్‌టుడే: కడదాకా కలిసి ప్రయాణం చేస్తామని.. ప్రమాణం చేసిన భర్త అనుమానంతో కట్టుకున్న ఆలిని దారుణంగా కడతేర్చాడు. తలపై రోకలి బండతో బలంగా మోది పాశవికంగా హత్య చేశాడు. అక్కడే నిద్రపోతున్న పిల్లలు మేల్కొనడంతో అమ్మ పడుకుందని.. మీరూ నిద్రపోండని బయటకు వెళ్లి.. తన భార్యను చంపేశానంటూ మొబైల్ స్టేటస్‌గా పెట్టుకున్నాడు. ఈ ఘటన హైదరాబాద్ బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధి రాజీవ్‌గాంధీ నగర్‌లో సోమవారం రాత్రి జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వనపర్తి జిల్లా చింతకుంట గ్రామానికి చెందిన ఆంజనేయులు, నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌కు చెందిన సరస్వతి(34)లకు 2013లో వివాహమైంది. కొన్నేళ్లుగా రాజీవ్‌గాంధీ నగర్‌లోని అద్దె ఇంట్లో నివసిస్తున్నారు. వీరికి 12 ఏళ్ల కుమారుడు, 9 ఏళ్ల కుమార్తె ఉన్నారు. ఆంజనేయులు కారు డ్రైవర్‌గా, సరస్వతి హైటెక్ సిటీ ప్రాంతంలోని ఒక కంపెనీలో హౌస్‌కీపింగ్‌లో సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నారు. వీరి కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యేది. దీనికి తోడు భార్యపై ఆంజనేయులు అనుమానం పెంచుకున్నాడు. ఉద్యోగం మానేసి జులాయిగా తిరగసాగాడు. సరస్వతి పలుమార్లు కొలువుకు వెళ్లాలని సూచించినా ప్రయోజనం లేకపోయింది. డబ్బుల్లేకపోవడంతో పిల్లలను సైతం బడికి పంపడం మాన్పించేశారు. అయినా ఆంజనేయులు బుద్ధి మారకపోవడంతో నీతో బతకలేనంటూ ఇటీవల పిల్లలను తీసుకొని పుట్టింటికి వెళ్లారు. తాను మారిపోతానని.. మంచిగా ఉంటానని.. మాయమాటలు చెప్పి ఈనెల 17న భార్య, పిల్లలను ఇంటికి తీసుకొచ్చాడు. సోమవారం విధులు ముగించుకొని వచ్చిన సరస్వతి.. పిల్లలకు భోజనం పెట్టి పడుకున్నారు. ఆ సమయంలో ఆంజనేయులు నిద్రిస్తున్న భార్య తలపై రోకలిబండతో పలుమార్లు బలంగా మోదడంతో ఆమె అక్కడికక్కడే చనిపోయారు. అక్కడే నిద్రపోయిన పిల్లలు దుస్తులు సైతం రక్తంతో తడిసిపోయాయి. ఆ సమయంలో వారిద్దరూ నిద్రలేవడంతో.. అమ్మ పడుకుంది.. మీరు నిద్రపోండి అని ఆంజనేయులు బయటికి వెళ్లిపోయాడు. ఆ వెంటనే భయంతో పిల్లలు నిద్రలేచి లైట్ వేసి తల్లి రక్తపుమడుగులో పడి ఉండటాన్ని చూశారు. వెంటనే సమీపంలో ఉంటున్న మేనమామ సుధాకర్‌కు ఫోన్‌చేసి చెప్పారు. ఆయన అక్కడికి చేరుకొని 100కు సమాచారం అందించారు. భార్యను చంపిన నిందితుడు తన మొబైల్ స్టేటస్‌లో 'నా జీవితంలో సగభాగమైన నిన్ను నా చేతులారా చంపుకొన్నాను' అని స్టేటస్ పెట్టుకోవడం గమనార్హం. ఆంజనేయులు గతంలో సరస్వతి మరో సోదరుడైన ప్రశాంత్‌ను కత్తితో గాయపరచడంతో కేసు నమోదైనట్లు సమాచారం. సరస్వతి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు పరారీలో ఉన్నాడు.

## వైద్యుడి ఘాతుకం.. డబ్బుల కోసం పెద్దమ్మ, పెదనాన్ననే కడతేర్చాడు

**బెంగళూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆ వైద్యుడి ఆలోచన భయానకం. చేసిన అప్పులు తీర్చడానికి ఏకంగా పెద్దమ్మ పెదనాన్నను కడతేర్చాడు. కర్ణాటకలోని శివమొగ్గ జిల్లా భద్రావతి తాలూకా పరిధిలో వృద్ధ దంపతులు చంద్రప్ప, జయమ్మల అనుమానాస్పద మృతి కేసు బుధవారం ఓ కొలిక్కి వచ్చింది. జయమ్మ సోదరి కుమారుడు డా.మల్లేశ్ ఆ ఇద్దరిని కడతేర్చాడని పోలీసు అధికారులు తేల్చారు. సోమవారం రాత్రి వారింటికి వెళ్లిన మల్లేశ్ ఇద్దరినీ మాటలతో మాయ చేసినట్లు గుర్తించారు. తాను ఒక ఇంజక్షన్ ఇస్తానని, దాంతో ఒంటి నొప్పులు మాయం అవుతాయని నమ్మించినట్లు పోలీసులు తెలిపారు. ఈ క్రమంలోనే బెడ్‌రూమ్‌లో ఉన్న చంద్రప్పకు, టీవీ చూస్తున్న జయమ్మకు వేర్వేరుగా ఇంజక్షన్లు వేశాడు. వాటి ప్రభావంతో వారిద్దరూ ప్రాణాలు కోల్పోయారు. అనంతరం అతడు ఇంట్లో ఉన్న నగలు, డబ్బు మూటగట్టుకుని వెళ్లిపోయాడు. మరుసటి రోజు అందరిలాగే మృతదేహాల వద్ద కన్నీరు కార్చాడు. ఆ ఇంటికి ఎవరెవరు వచ్చి వెళ్లారనే విషయాలపై పోలీసులు ఆరా తీశారు. పోస్టుమార్టం రిపోర్ట్ ఆధారంగా మల్లేశ్ హత్య చేసినట్లు గుర్తించి అరెస్టు చేశారు.

## ఫుడ్ డెలివరీ బాయ్‌పై కత్తితో దాడి చేసి రీల్స్

### ముగ్గురు నిందితుల అరెస్టు – అరెస్టయిన నిందితులు



**చెన్నై(ప్యారిస్), విశ్వం వాయిస్ న్యూస్ :** ఫుడ్ డెలివరీ బాయ్‌పై కత్తులతో దాడి చేసిన ఓ ముఠా... ఆ దాడిని వీడియో తీసి ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్‌గా పోస్టు చేసిన ఘటన చెన్నైలో కలకలం సృష్టించింది. చెన్నై వేళచ్చేరి నెహ్రూనగర్ ఏఎల్ ముదలియార్ వీధిలో సోమవారం రాత్రి ఫుడ్ డెలివరీ చేసేందుకు వచ్చిన యువకుడిపై ఓ ముఠాలోని ఇద్దరు వ్యక్తులు కత్తితో దాడి చేశారు. మరికొందరు దానిని వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో రీల్స్‌గా పోస్టు చేశారు. ఘటనపై వేళచ్చేరి పోలీసులు కేసు నమోదు చేసి విష్ణు, నంద, సుందర్ అనే నిందితులను అరెస్టు చేశారు. పరారీలో ఉన్నవారి కోసం గాలిస్తున్నారు.

## డయాబెటిస్ రోగులు చేపలు తినొచ్చా..?

### ఇలా చేస్తే దెబ్బకు షుగర్ కంట్రోల్..






ప్రస్తుత కాలంలో చాలామంది డయాబెటిస్ (మధుమేహం)తో బాధపడుతున్నారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా లక్షలాది మంది దీనితో పోరాడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో డయాబెటిస్ ఉన్నవారు చేపలు తినవచ్చా అనే సందేహం చాలామందిలో ఉంటుంది. దీనిపై వైద్య నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసుకుందాం.. ప్రస్తుత కాలంలో చాలామంది డయాబెటిస్ (మధుమేహం) తో బాధపడుతున్నారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా లక్షలాది మంది దీనితో పోరాడుతున్నారు. డయాబెటిస్ అనేది రక్తంలో చక్కెర స్థాయిలు సాధారణం కంటే ఎక్కువగా ఉండే దీర్ఘకాలిక వ్యాధి.. ఇది శరీరానికి సరిపడినంత ఇన్సులిన్ ఉత్పత్తి కానప్పుడు లేదా ఉన్న ఇన్సులిన్‌ను సరిగ్గా ఉపయోగించుకోలేనప్పుడు వస్తుంది. ముఖ్యంగా డయాబెటిస్ ఉన్న వారు తీసుకునే ఆహారం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.. ఇలాంటి పరిస్థితుల్లో చాలా మందికి పలు సందేహాలు వస్తుంటాయి.. డయాబెటిస్ ఉన్నవారు చేపలు తినవచ్చా అనే ప్రశ్న తరచుగా ఉత్పన్నమవుతుంది. అయితే.. దీనిపై వైద్యులు ఫుల్ క్లారిటీ ఇస్తున్నారు. డయాబెటిస్ ఉన్నవారు చేపలు తినడంలో ఎటువంటి ఇబ్బంది లేదని, వాస్తవానికి ఇది లీన్ ప్రోటీన్ కు అద్భుతమైన మూలమని వైద్య నిపుణులు చెబుతున్నారు. చేపలలో విటమిన్ డి, ఐరన్ వంటి అనేక విలువైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు శరీరానికి చాలా అవసరం. కండరాల బలోపేతానికి చేపలు పనికివస్తాయని పేర్కొంటున్నారు.

**వండే విధానం..**

అయితే.. చేపలను వండే విధానం వాటి పోషక విలువలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అధిక ఉష్ణోగ్రత వద్ద వండటం వల్ల చేపలలోని విటమిన్లు, ఖనిజాలు నశించే అవకాశం ఉంది. దీనికి విరుద్ధంగా, కుండలో తక్కువ మంటపై వండటం ఒక ఆరోగ్యకరమైన ప్రక్రియ. అలాగే.. చేపల కూరలో నూనె వాడకం గురించి కూడా జాగ్రత్త వహించాలి. సాధారణంగా చేపల కూర అంటే ఎక్కువ నూనె వాడుతుంటారు.. అయితే వీలైనంత తక్కువ నూనెతో వండటం అలవర్చుకోవాలి.

**మసాలాల ప్రభావం..**

చేపల పులుసులో వాడే మసాలాలకు కూడా కొన్ని పోషక విలువలు ఉంటాయి. కొన్ని మసాలాలకు యాంటీ-ఆక్సిడెంట్, యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నందున అవి రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. అయితే, మసాలాలను, ముఖ్యంగా కారం, ఉప్పును, మితంగా వాడాలంటున్నారు. అధికంగా కారం వాడటం వల్ల ఎసిడిటీ, గ్యాస్ట్రైటిస్ వంటి జీర్ణ సమస్యలు తలెత్తవచ్చని హెచ్చరిస్తున్నారు వైద్య నిపుణులు.. ఏదైనా ఆహారాన్ని మితంగా తీసుకోవడం చాలా ముఖ్యం. డయాబెటిస్ ఉన్నవారు చేపలను సరైన పద్ధతిలో వండి, మితంగా తీసుకోవడం ద్వారా వాటి పూర్తి పోషక ప్రయోజనాలను పొందవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు.

## అరికాళ్ళపై షుగర్ దాడి..

### ఉస్మానియాలో ప్రత్యేక చికిత్స




డయాబెటిస్ వ్యాధి ప్రపంచ వ్యాప్తంగా చాపకింద నీరులా వ్యాపిస్తోంది. ప్రతి ఇంట్లో మధుమే వ్యాధిగ్రస్తులు ఉంటున్నారు. అయితే ఇప్పుడు ఈ వ్యాధి అరికాళ్లపై ప్రభావం చూపుతోంది. దీంతో హైదరాబాద్ లోని ఉస్మానియా ఆస్పత్రిలో ప్రత్యేక చికిత్స అందిస్తున్నారు. అలాగే.. షుగర్ ఉన్న చాలామందికి అసలు తెలియకుండానే కాళ్లలో ప్రమాదం మొదలవుతోంది. నొప్పి లేదు.. మంట లేదు.. కానీ లోపల నాడులు క్రమంగా పనిచేయడం మానేస్తున్నాయి. ఇదే డయాబెటిక్ న్యూరోపతి. ఈ సమస్యను గుర్తించడంలో ఆలస్యం అయితే చిన్న గాయం కూడా పెద్ద ముప్పుగా మారుతోంది. కొన్నిసార్లు అది కాళ్లు కోల్పోయే స్థాయికి తీసుకెళ్తోంది. షుగర్ ఎక్కువకాలంగా ఉన్నవారిలో నాడీ వ్యవస్థ దెబ్బతినే ప్రమాదం ఎక్కువ. ముఖ్యంగా పాదాల్లో స్పర్శ తగ్గిపోతుంది. కాలికి గాయం అయినా నొప్పి తెలియదు. రక్త ప్రసరణ సరిగా లేక గాయం మానడానికి సమయం పడుతుంది. అదే సమయంలో ఇన్‌ఫెక్షన్ శరీరంలోకి చొచ్చుకుపోయే అవకాశాలు పెరుగుతాయి. పరిస్థితి చేయి దాటితే ప్రాణాలు కాపాడేందుకు కాలును తొలగించాల్సిన పరిస్థితి కూడా ఎదురవుతోంది.ఇలాంటి ప్రమాదకర పరిస్థితుల్లో ఉస్మానియా ఆసుపత్రి మధుమేహ బాధితులకు కీలక సహాయంగా నిలుస్తోంది. ఆసుపత్రిలో పనిచేస్తున్న 'డయాబెటిక్ ఫుట్ కేర్ క్లినిక్'లో పాదాలకు సంబంధించిన సమస్యలను ప్రత్యేకంగా గుర్తించి చికిత్స అందిస్తున్నారు. ప్రతిరోజూ వందల సంఖ్యలో రోగులు ఈ క్లినిక్‌కు వస్తుండగా, ఎక్కువ మంది 30 నుంచి 70 ఏళ్ల మధ్య వయసు వారే. మహిళలకంటే పురుషులే అధికంగా చికిత్స పొందుతున్నారు. కాళ్లలో అల్సర్లు, పుండ్లు, మానని గాయాలతో బాధపడుతూ వచ్చే రోగులను ముందుగా స్క్రీనింగ్ చేసి, న్యూరోపతి ఉందా లేదా అన్నది వైద్యులు నిర్ధారిస్తున్నారు. పరిస్థితిని బట్టి గాయాలకు చికిత్సలు చేయడంతో పాటు, మళ్లీ గాయాలు కాకుండా ప్రత్యేకంగా రూపొందించిన చెప్పులను కూడా అందిస్తున్నారు. పేద రోగులకు ఈ సేవలు పూర్తిగా ఉచితంగా లభిస్తున్నాయి.

గత రెండేళ్లలో దాదాపు రెండు వేల మంది డయాబెటిక్ న్యూరోపతి రోగులకు చికిత్సలు అందించామని, వారిలో 200 మందికి ప్రత్యేక చెప్పులు పంపిణీ చేసినట్లు వైద్యులు తెలిపారు. షుగర్ ఉన్నవారు కాళ్లను నిర్లక్ష్యం చేయకుండా ప్రతిరోజూ పరిశీలించుకోవడం, చిన్న సమస్య కనిపించినా వెంటనే ఆసుపత్రిని సంప్రదించడం ద్వారా పెద్ద ప్రమాదాలను తప్పించుకోవచ్చని డాక్టర్స్ సూచిస్తున్నారు. ఈ సేవలను టెలి కాల్ ద్వారా ముందే బుక్ చేసుకుని.. సమయం వృథా అవ్వకుండా చికిత్స పొందవచ్చు.

ఎంపీ హరీష్ మధూర్ చొరవతో

# కోనసీమ కల నెరవేరింది

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** కోనసీమ ప్రాంతానికి తొలిసారిగా జాతీయ రహదారి రానుంది. కేంద్ర ఉపరితల రవాణా మంత్రిత్వ శాఖ రూ.630 కోట్లతో 216ఈ పేరుతో కొత్త నేషనల్ హైవే నిర్మాణానికి అనుమతి ఇచ్చింది. అమలాపురం ఈదరపల్లి వంతెన నుంచి మొసలపల్లి, ముక్కామల, అవిడి, ఖండ్రిగ, పలివెల, వెదిరేశ్వరం మీదుగా 31.6 కిలోమీటర్ల పొడవున 22 గ్రామాల పరిధిలో ఈ రహదారి నిర్మించనున్నారు. ఇందుకు సంబంధించి 55.98 హెక్టార్ల భూసేకరణకు జనవరి 8న నోటిఫికేషన్ జారీ కాగా, అభ్యంతరాలకు జనవరి 28 వరకు గడువు ఇచ్చారు.ప్రస్తుతం రావులపాలెం--అమలాపురం మధ్య ఇరుకైన రోడ్లు, మలుపులు, వంతెనలతో ప్రయాణం తీవ్ర ఇబ్బందిగా మారింది. తూర్పున కత్తిపూడి-పామర్రు 216, పశ్చిమాన రాజమహేంద్రవరం-ఏలూరు 216ఏ ఉన్నప్పటికీ మధ్యలో కోనసీమకు ప్రత్యక్ష జాతీయ రహదారి లేకపోయింది. ఇప్పుడు ఈ రెండు హైవేలను అనుసంధానిస్తూ 216ఈ రహదారి రావడంతో కొత్తపేట, రావులపాలెం ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గనున్నాయి. కొత్తపేట గ్రామంలోకి ప్రవేశించకుండా పలివెల వంతెన నుంచి నేరుగా హైవేను కలపడం విశేషం. ఆధునిక సాంకేతికతతో గ్రీన్ ఫీల్డ్ హైవే భాగాలతో నిర్మించనున్న ఈ రహదారి పూర్తైతే అమలాపురం నుంచి విజయవాడ, రాజమహేంద్రవరం ప్రయాణం మరింత సులభం కానుంది. దివంగత లోక్‌సభ స్పీకర్ జీఎంసీ బాలయోగి కలగా చూసిన కోనసీమ జాతీయ రహదారి ప్రతిపాదన ఆయన కుమారుడు హరీష్ మధూర్ ఎంపీగా ఉన్న సమయంలో కార్యరూపం దాల్చడం ప్రత్యేకంగా నిలుస్తోంది.

### 216ఈ నేషనల్ హైవేకు గ్రీన్ సిగ్నల్



సీనియర్ జర్నలిస్ట్

## ఏసురాజును పరామర్శించిన జగ్గిరెడ్డి




**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆలమూరు మండలం మండల సీనియర్ జర్నలిస్ట్ (సాక్షి దినపత్రిక )నామాల ఏసురాజును డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్సీపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి బుధవారం పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల ఏసురాజుకు ప్రమాదవశాత్తు కాలు విరిగి చికిత్స అనంతరం స్వగ్రామమైన సంధిపూడిలో ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసిందే. ఈ నేపద్యంలో ఏసురాజును మండల వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులతో కలిసి పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. సోదరుడు ఏసురాజు తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

నిరుపేద బాలుడికి అండగా

## కిమ్స్ చైర్మన్ చైతన్య రాజు

### మానవత్వానికి మారు పేరు.. కోనసీమలో ప్రశంసల వెల్లువ




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** వైద్యం అనేది కేవలం వ్యాపారం కాదు.. అది ఒక పవిత్రమైన సేవ అనే విషయాన్ని అమలాపురం కిమ్స్ మెడికల్ కాలేజీ చైర్మన్ డాక్టర్ కలిదిండి సత్యనారాయణ రాజు (చైతన్య రాజు) మరోసారి నిరూపించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ నిరుపేద బాలుడి పట్ల ఆయన చూపిన ఉదారత, మానవతా దృక్పథం కోనసీమ జిల్లావ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళ్తే.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, బోడసకుర్రు పల్లిపాలెం గ్రామానికి చెందిన చింతా నాగేశ్వరరావు కుమారుడు చింత యశ్వంత్ గత 45 రోజులుగా తీవ్రమైన అనారోగ్యంతో అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సుదీర్ఘకాలం చికిత్స అవసరం కావడంతో ఆసుపత్రి ఖర్చులు ఆ పేద కుటుంబానికి భరించలేని భారంగా మారాయి.ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించిన కిమ్స్ చైర్మన్ డాక్టర్ చైతన్య రాజు మానవతా దృక్పథంతో స్పందించి, ఆసుపత్రి బిల్లులో భారీ రాయితీని మంజూరు చేశారు. మెరుగైన వైద్యం అందించడమే కాకుండా, ఆర్థికంగా అండగా నిలవడంతో యశ్వంత్ కుటుంబం ఊపిరి పీల్చుకుంది.

**భావోద్వేగానికి లోనైన తండ్రి..**

ఈ సందర్భంగా యశ్వంత్ తండ్రి చింత కనకరాజు మాట్లాడుతూ "మా కుమారుడిని ప్రాణాపాయం నుంచి కాపాడడమే కాకుండా, మా ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకుని ఆసుపత్రి బిల్లు తగ్గించిన చైతన్య రాజు మా పాలిట 'కనిపించే దేవుడు'. మా కుటుంబాన్ని ఆదుకున్న ఆయనకు పాదాభివందనాలు తెలియజేస్తున్నాం" అంటూ భావోద్వేగానికి లోనయ్యారు. తమకు అండగా నిలిచిన కిమ్స్ చైర్మన్ డాక్టర్ చైతన్య రాజుతో పాటు, ఆసుపత్రి నిర్వహణలో కీలక పాత్ర పోషించిన రాయ్, సురేష్‌లకు, అలాగే ఈ విషయంలో సహకరించిన బీజేపీ నాయకులు మోకా వెంకట సుబ్బారావుకు యశ్వంత్ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆపదలో ఉన్న నిరుపేద పేషెంట్లకు అండగా నిలుస్తున్న చైతన్య రాజు లాంటి వ్యక్తులు ఉండటం కోనసీమ ప్రాంతానికి గర్వకారణమని స్థానికులు కొనియాడుతున్నారు.

రొయ్యల సాగులో

## ఆర్థిక భద్రతే లక్ష్యం

### బీమాపై అవగాహన సదస్సు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** రొయ్యల సాగులో ఎదురయ్యే ఆర్థిక నష్టాల నుంచి రైతులకు రక్షణ కల్పించడమే లక్ష్యంగా అలయన్స్ ఇన్సూరెన్స్ బ్రోకర్స్, రాష్ట్ర మత్స్య శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఉప్పలగుప్తంలో అవగాహన సదస్సు నిర్వహించారు. రొయ్యల సాగులో తరచూ ఎదురయ్యే వ్యాధులు, ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాలను బీమా ద్వారా ఎలా అధిగమించవచ్చో ఈ సదస్సులో రైతులకు వివరించారు. రొయ్యల సాగులో వచ్చే వైట్ స్పాట్ సిండ్రోమ్ వైరస్, ఈ హెచ్ పి వంటి ప్రధాన వ్యాధులతో పాటు తుఫానులు, వరదలు తదితర ప్రకృతి విపత్తుల వల్ల కలిగే నష్టాలకు బీమా రక్షణ ఉంటుందని నిపుణులు తెలిపారు. వనామీ, నల్ల రొయ్యల సాగు చేసే రైతులకు, వారు అనుసరించే సాగు విధానాలు, సాగు కాలం, చెరువు విస్తీర్ణాన్ని బట్టి బీమా సదుపాయం కల్పిస్తామని వెల్లడించారు. నలభై ఐదు రోజుల నుంచి నూట ఎనభై రోజుల వరకు సాగు కాలాన్ని బట్టి ప్రీమియం రేట్లు నిర్ణయిస్తామని పేర్కొన్నారు. నష్టం సంభవించిన వెంటనే ఇరవై నాలుగు గంటల లోపు బీమా సంస్థకు సమాచారం అందించాలని, అవసరమైన ఆధారాలతో దరఖాస్తు చేసుకుంటే త్వరితగతిన పరిహారం అందే విధంగా క్లెయిమ్ ప్రక్రియను సరళీకృతం చేశామని అధికారులు వివరించారు. ఈ సందర్భంగా మత్స్య శాఖ అధికారులు మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో రొయ్యల సాగు అధిక పెట్టుబడితో కూడుకున్న వ్యవసాయ రంగమని, అకస్మాత్తుగా వచ్చే వ్యాధులు లేదా ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో బీమా రైతులకు ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని అన్నారు. అలయన్స్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు సి.ఏ. శ్రీనివాసన్, కె.వి. పార్థసారథి, పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, రైతులకు సులభమైన విధానంలో బీమా సేవలు అందించడమే తమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అలాగే రైతులు బీమా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇదే కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి చెరువుల రిజిస్ట్రేషన్‌ను ఈ నెల ఇరవై ఐదవ తేదీలోగా తప్పనిసరిగా పూర్తి చేసుకోవాలని రైతులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సదస్సులో ఏపీఎస్?డా డైరెక్టర్లు దేశింశెట్టి లక్ష్మీనారాయణ, విత్తనాల శ్రీనివాసరావు, అగ్నికుల క్షత్రియ సంఘం అధ్యక్షుడు లంకే భీమరాజు, అకేటి పెద్ద, రమేష్ రాజు తో పాటు స్థానిక మత్స్య శాఖ అధికారులు, అలయన్స్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ఆక్వా రైతులు పాల్గొన్నారు.

## వృద్ధులు నిరాశ్రయులను ఆదరించాలి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కుటుంబ సభ్యుల నిర్లక్ష్యం వల్ల రోడ్డున పడుతున్న వృద్ధులు నిరాశ్రయులను చేరదీసి ఆదరించడం ద్వారా అనేక మందికి స్వర్ణాంధ్ర నివాస కేంద్రంగా మారిందని రాంబాబు తెలిపారు. కుటుంబ నిర్లక్ష్యం, ఆర్థిక సమస్యలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక వృద్ధులు నిరాశ్రయులు ఇబ్బందులకు గురవుతున్నట్లుగా తమ అధ్యయనంలో తేలిందన్నారు. వారి కనీస అవసరాలు అయిన భోజనం, నివాస వసతి, కావలసిన దుస్తులతో పాటు వారి రోజువారి చిన్న చిన్న అవసరాలు తీర్చేందుకు స్వర్ణాంధ్ర సేవా సంస్థ చేతి ఖర్చులకు నగదును అందించేందుకు కృషి చేస్తుందని స్వర్ణాంధ్ర ముఖ్య నిర్వాహకులు లైన్ డాక్టర్ గుబ్బల రాంబాబు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం స్థానిక స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమ ప్రాంగణంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో120 మంది వృద్ధులు నిరాశ్రయులకు నగదు నూతన దుస్తులు అందించి ఫిబ్రవరి 3 వృద్ధాశ్రమ 22వ వార్షికోత్సవశీ రోజున ధరించాలని కోరారు. సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ వారి యోగక్షేమాలతో పాటు కుటుంబ వివరాలను అడిగి తెలుసుకున్నారు. సమాజంలో పేదరికంతోపాటు ప్రేమను పంచకపోవడశీ అతిపెద్ద లోటుగా భావించి అవసరార్థులకు ఉచిత అన్నదాన సేవలతో పాటు దుస్తులు అందించేందుకు స్వర్ణాంధ్ర నిరంతరం కృషి చేస్తుందన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛంద సేవలకు సహకరిస్తున్న వాలంటీర్స్ కు దాతలకు రాంబాబు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్వర్ణాంధ్ర సిబ్బంది మీరా కుమారి, దివ్య ,సింధు, ప్రసాద్ ,శ్రీను, మేనేజర్ హరికృష్ణ, మీరా స్వామి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : ఎస్సై షరీఫ్




**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్ :** రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం కంబలం పాలెం, పోతవరం గ్రామాలలో ఎస్సై షరీఫ్ రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై వాహనదారులకు, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వాహనాలను పరిశీలించి హెల్మెట్, సంబంధిత పత్రాలు లేని వాహన దారులకు చలానా విధించారు. ఎస్సై షరీఫ్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనానికి సంబంధించిన పత్రాలను కలిగి ఉండాలని ఆయన తెలిపారు. అదే విధంగా ఆటో ఇతర వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదు అని ఆయన తెలిపారు.మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ ఇతర ప్రయాణికులకు, పాదచారులకు ఇబ్బంది కలిగించకూడదని ఆయన తెలిపారు.నిర్లక్ష్యం గా వ్యవహరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ఆయన తెలిపారు. మరొక వైపు సైబర్ నేరాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలి అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీలో కొత్త అధికార కేంద్రం... జగన్ ప్లాన్ అదేనా..?



వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పార్టీలో సంస్థాగతంగా భారీ మార్పులు చేయాలని చూస్తున్నారు అని ప్రచారం సాగుతోంది. వైసీపీ అంటే ఇప్పటిదాకా వైఎస్ జగన్ మాత్రమే అన్న భావన ఉంది. దానిని మారి పార్టీలో కొత్త ముఖాలను పరిచయం చేయాలని ఆయన ఆలోచిస్తున్నారు అని అంటున్నారు. అంతే కాదు వైసీపీలో కొత్త అధికార కేంద్రం. సృష్టించాలని కూడా జగన్ తీవ్రంగా చర్చిస్తున్నారు అని అంటున్నారు.

**వర్కింగ్ ప్రెసిడెంట్‌గా :** వైసీపీ ప్రాంతీయ పార్టీగా ఉంది. అయితే తెలంగాణాలో ఆ పార్టీ అభిమానులు ఉన్నా పోటీ చేయడం లేదు, 2014 తరువాత వైసీపీ ఆ వైపు చూడడం మానుకుంది. కానీ జగన్ ని జాతీయ అధ్యక్షుడిగానే పార్టీలో సంభోదిస్తారు. ఈ నేపధ్యంలో వైసీపీలో కొత్త పదవిని ఒకటి క్రియేట్ చేయాలని చూస్తున్నారుట. ఆ పదవి పేరు వర్కింగ్ ప్రెసిడెంట్. అంటే వైసీపీకి సర్వాధికారిగా జగన్ ఉంటారు. కానీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అన్న పదవిని ఏర్పాటు చేస్తే దైనందిన కార్యక్రమాలు అన్నీ ఆయన చేతుల మీద జరిపించాలని చూస్తున్నారు అని అంటున్నారు.

**బీసీ ముద్ర కోసం :** వైసీపీకి 40 శాతం ఓటు బ్యాంక్ ఉంది. ఎస్సీ ఎస్టీలు మైనారిటీలు ఆ పార్టీకి మద్దతుగా ఉన్నారు. అయితే వచ్చే ఎన్నికల్లో గెలవాలి అంటే ఈ 40 శాతం సరిపోదు, మరో అయిదారు శాతం ఓటింగ్ కలవాల్సి ఉంది. బీసీల కోసం 2024 ఎన్నికల్లో వైసీపీ వేసిన ప్లాన్స్ అన్నీ బెడిసి కొట్టాయి. అత్యధిక శాతం వారు టీడీపీకి అండగా ఉంటున్నారు టీడీపీ కూడా బీసీలకు పెద్ద పీట వేస్తోంది. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు ఉంటున్నారు. ఏపీకి సంబంధించి పల్లా శ్రీనివాస్ ని నియమించారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన వారికి ఉత్తరాంధ్ర వారికే గతంలోనూ టీడీపీ ఈ విధంగా ఏపీ ప్రెసిడెంట్ పదవులు ఇస్తూ వచ్చింది. ఇపుడు ఇదే ఫార్ములాను వైసీపీ ఫాలో అవుతుందని అంటున్నారు. పార్టీలో వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని క్రియేట్ చేసి ఉత్తరాంధ్ర కు చెందిన సీనియర్ బీసీ నాయకుడికి ఆ పదవి ఇవ్వాలని అనుకుంటున్నట్లుగా ప్రచారం సాగుతోంది.

**ధర్మానకు చాన్స్ :** వైసీపీలో సబ్జెక్ట్ మీద అనర్గళంగా మాట్లాడే నేర్పు ఉన్న వారిగా మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావుని చెప్పుకుంటారు. ఆయన అనుచిత వ్యాఖ్యలు చేయరు, ప్రభుత్వం చేసే తప్పులను ఆయన బాగా ఎత్తి చూపుతారు. అంతే కాదు సూటిగా సుత్తి లేకుండా ఏమి చేయాలో అదే చెబుతారు. ఎక్కడా డైవర్ట్ కాదు, ప్రతీదీ రికార్డులు చూసి మరీ చెబుతారు. దాంతో ఆయనను ఈ కీలక పదవికి ఎంపిక చేయడం ద్వారా టీడీపీ కూటమి మీద ప్రయోగించాలని జగన్ చూస్తున్నారు అని అంటున్నారు.

**రాజకీయ మైలేజ్ :** ఇక ఉత్తరాంధ్రా జిల్లాలు అన్నీ కూడా బీసీలతో ఎక్కువగా ఉన్నాయి. నూటికి ఎనభై శాతం వారే ఉంటారు. అంతే కాదు 34 అసెంబ్లీ సీట్లు ఇక్కడ ఉన్నాయి. ఏపీలో ఏ పార్టీ అధికారంలోకి రావాలన్నా ఉత్తరాంధ్రా ఓట్లూ సీట్లే కీలకంగా మారుతున్నాయి. దాంతో జగన్ కూడా బీసీ నినాదంతో ఉత్తరాంధ్రా మీద ఫోకస్ చేశారు అని అంటున్నారు. ఈ క్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గా ధర్మాన ప్రసాదరావుని తొందరలో నియమిస్తారు అని అంటున్నారు. రేపటి రోజున జగన్ పాదయాత్ర చేసినా పార్టీ తరపున గట్టిగా మాట్లాడేందుకు అందరినీ కో ఆర్డినేట్ చేసుకునేందుకు ఈ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఎంతో ఉపయోగపడుతుందని అంటున్నారు. ఇక ఇప్పటికే ఉత్తరాంధ్రాకు చెందిన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడి పదవిని ఇచ్చి కేబినెట్ ర్యాంక్ హోదా అవకాశం కల్పించిన జగన్ మరో సీనియర్ బీసీ నేతకు కూడా పార్టీ తరపున ఉన్నత స్థానం కల్పించడం ద్వారా బీసీల మద్దతు చూరగొనే ప్రయత్నం చేస్తున్నారు అని అంటున్నారు. చూడాలి మరి ఈ ప్రచారం ఎపుడు వాస్తవ రూపం దాలుస్తుందో.

## నూతన జిల్లాలో గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు



**రంపచోడవరం, విశ్వం వాయిస్ :** నూతన పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రంలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించేందుకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. ఈనెల 26 తేదీన జరుగు గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఈనెల 26వ తారీకు సోమవారం స్థానిక జూనియర్ కాలేజీ ప్రాంగణంలో పోలవరం జిల్లా మొదటి గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించేందుకు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులను సిబ్బందిని నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించిన శకటాలు, స్టాల్స్ అదేవిధంగా ప్రజా ప్రతినిధులకు, పాత్రికేయులకు, అవార్డు గ్రహీతలకు వేరువేరుగా గ్యాలరీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా ప్రత్యేక మెడికల్ క్యాంపు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వివిధ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులతో కల్చరల్ ప్రోగ్రాములు, పోలీస్ కవాతు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించడం జరిగిందని ఆయన తెలిపారు. పోలవరం జిల్లాలో మొదటి గణతంత్ర దినోత్సవానికి అందరూ ఆహ్వానితులేనని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్, ఆర్మ్మార్ రిజర్వ్ డి.ఎస్.పి సీతారాం, తహసిల్దార్ పి.బాలాజీ, ఏవో వై.రాజు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. వెంకటరమణ,డిఇలు చైతన్య, మల్లికార్జునరావు, డిప్యూటీ సర్వే ఆఫ్ ఇన్స్పెక్టర్ మిరియాల లక్ష్మణ్, ఎంఈఓ శ్రీనివాసరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ స్వామి నాయుడు, ఈ ఈ శ్రీనివాసరావు, లైన్ ఇన్స్పెక్టర్ కె.బాపిరాజు దొర, మండల సర్వేయర్ యం.లక్ష్మణ్,ఫిజికల్ డైరెక్టర్ కె.పోతురాజు, పిఈటీలు తదితరులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
VISWAMVOICE TELUGU DAILY
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్
గురువారం, 22 జనవరి 2026
www.viswamvoice.com





రీ సర్వే అనంతరం రాజముద్రతో

# పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

## రైతుల భూ హక్కుల బలోపేతం : జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** రీ సర్వే అనంతరం ఖచ్చితత్వం కలిగిన రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ ద్వారా రైతుల భూ హక్కులను బలోపేతం చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అన్నారు. బుధవారం కాట్రేనికోన మండలం దొంతికుర్రు గ్రామంలో నిర్వహించిన రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా భూ యజమానులకు, భావితరాలకు వివాదరహిత భూములు అందించడమే లక్ష్యమని తెలిపారు. ఈ ప్రక్రియ రైతుల్లో నమ్మకం, పారదర్శకతను పెంచుతుందన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీని వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రీ సర్వేలో ఉన్న తప్పులను సరిచేసి, రాజముద్రతో కూడిన కొత్త పాస్



పుస్తకాలను రైతులకు ఉచితంగా అందిస్తామని చెప్పారు. రైతులు గ్రామసభలకు తప్పక హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొత్త పాస్ పుస్తకాలు ఈకేవైసీ, క్యూ ఆర్ కోడ్‌లతో రూపొందించి పూర్తి పారదర్శకతను నెలకొల్పుతున్నామని తెలిపారు. రీ సర్వే పూర్తైన గ్రామాలలో ప్రతి నెల మొదటి వారంలో గ్రామసభల ద్వారా పంపిణీ జరుగుతుందని వెల్లడించారు. రైతులకు భూసమస్యలు లేకుండా చేయడమే ప్రభుత్వ ప్రధాన కర్తవ్యమన్నారు. ఆర్డీవో కె. మాధవి మాట్లాడుతూ, రీ సర్వే ద్వారా భూ సరిహద్దులు, విస్తీర్ణం, యాజమాన్య వివరాలు శాస్త్రీయంగా నమోదు చేయడం జరిగిందని చెప్పారు. దీనివల్ల భూ వివాదాలకు తావు లేకుండా రైతులకు సంపూర్ణ హక్కులు లభిస్తాయని తెలిపారు. బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు పొందడంలో ఈ పాస్ పుస్తకాలు ఎంతో ఉపయోగకరమన్నారు. రైతులు తమ పాస్ పుస్తకాల్లోని వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, ఏవైనా పొరపాట్లు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. రెవెన్యూ సిబ్బంది వాటిని సరిదిద్దుతారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవికిరణ్, ఎంపీడీవో రాజేశ్వరరావు, సర్పంచ్ జి. ఈశ్వరి, మత్స్యకార సంఘం డైరెక్టర్ నాగిడి నాగేశ్వరరావు, ఆర్?ఐ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక

# అభివృద్ధి పరుగులు

## ఈతకోట బ్రిడ్జి పునర్నిర్మాణానికి రూ.2.90కోట్ల నిధులు మంజూరు

### కొత్తపేట ఎమ్మెల్యే బండారు



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పరుగులు పెడుతుందని, మౌలిక సదుపాయాల కల్పన మీద అధికంగా ప్రభుత్వం దృష్టి సారించిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఈతకోట వద్ద గోరింకల డ్రైన్ పై నాలుగు లైన్ల రహదారి తో కూడిన బ్రిడ్జ్ పునర్నిర్మాణానికి రూ.2.90కోట్ల నిధులు మంజూరు అయినట్లు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. నిధులు మంజూరు చేసిన నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు ఎమ్మెల్యే బండారు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలోనే టెండర్ల ప్రక్రియ పూర్తయ్యాక పనులు మొదలవుతాయని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ బ్రిడ్జి నిర్మాణంతో ట్రాఫిక్ సమస్యలు పరిష్కారమవుతాయని, దేవరపల్లి వైపు భారీ వాహనాలు వెళ్లడానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందని ఆయన అన్నారు. ఈతకోట నుంచి వయా దేవరపల్లి మీదుగా కొత్తపేట రావడానికి వాహనదారులకు, ప్రజలకు అనువుగా ఉంటుందని తెలిపారు.

# ఈ నెల 24న రామచంద్రపురంలో జాబ్ మేళా

## రాయల్ ఎన్ఫీల్డ్, అపోలో టైర్స్ కంపెనీలలో జాబ్ అవకాశాలు



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో నిరుద్యోగ నిర్మూలన కోసం వారం వారం రామచంద్రపురం ఉపాధి భవన్ లో నిర్వహించే జాబ్ మేళాలో భాగంగా ఈ నెల 24 న శనివారం ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహించబడుతుందని మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఇందులో రాయల్ ఎన్ఫీల్డ్ కంపెనీలో లైన్ ఆపరేటర్ పోస్టులకు 2023 నుంచి 2024 వరకు డిగ్రీ అనగా బిఏ, బీఎస్సీ ,బీకాం, బి బి ఏ, ఐటిఐ మరియు బిటెక్ డిప్లమా లో ఆటోమొబైల్, మెకానికల్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ చదివిన 18 నుంచి 23 సంవత్సరాల పురుష అభ్యర్థులకు 18750 నుంచి 21 వేలు వేతనం వచ్చే విధంగా మరియు అపోలో టైర్స్ లో ప్రొడక్షన్ ఆపరేటర్ పోస్టులకు ఏదైనా డిగ్రీ, ఐటిఐ ఫిట్టర్ ,ఎలక్ట్రికల్, అభ్యర్థులకు డిప్లమా ఎలక్ట్రికల్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, డి ఎం ఈ చదివిన 18 నుంచి 24 సంవత్సరాల వారికి 17,500/- నుంచి 18,500/- వేల జీతంతో ఉద్యోగం చేసే విధంగా ఇంటర్వ్యూలు నిర్వహించబడుతున్నాయిరాయల్ ఎన్ఫీల్డ్ లో ఎంపికైన వారు కాంచీపురంలోను, అపోలో టైర్స్ లో ఎంపికైన వారు శ్రీ సిటీ లోను పనిచేయాల్సి ఉంటుంది. రాయల్ ఎన్ఫీల్డ్ లో ఎంపికైన వారికి మొదటి మూడు నెలలు ఉచిత భోజన, వసతి ,రవాణా సౌకర్యం కలదు. అపోలో టైర్స్ లో ఎంపికైన వారికి షిఫ్ట్ సమయంలో రవాణా, భోజన సదుపాయం కలదు. ఇవి కాకుండా రెండు కంపెనీలలో సంవత్సరం పాటు నిర్విరామంగా పనిచేసిన వారికి రిటెన్షన్ బెనిఫిట్ కింద రాయల్ ఎన్ఫీల్డ్ లో 12000 అపోలో టైర్స్‌లో 7500 చెల్లించబడును 9515481671,8179329396 ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

"సత్యం వాసంశెట్టి ఫౌండేషన్"కు

# అరుదైన గౌరవం

## రాష్ట్ర గవర్నర్ "ఎట్ హోమ్" కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానం



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యంకి అరుదైన గౌరవం దక్కింది. జనవరి 26 రిపబ్లిక్ డే(గణతంత్ర దినోత్సవం)ను పురస్కరించుకొని రాష్ట్ర గవర్నర్ లోక్ భవన్లో అదే రోజు సాయంత్రం 4:30 గంటలకు నిర్వహించే ఎట్ హోమ్ కార్యక్రమానికి హాజరుకావాలని ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానం అందింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ ద్వారా వాసంశెట్టి సత్యం కు ఆహ్వానం అందింది. సమాజానికి వివిధ రూపాల్లో సామాజిక సేవలు అందిస్తున్న వారిని గుర్తించి ఎట్ హోమ్ కార్యక్రమానికి ఆహ్వానించడం పరిపాటి. రామచంద్రపురం నియోజవర్గంలోనూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగ నిర్మూలన కోసం జాబ్ మేళాలు నిర్వహించడం, మహిళా సాధికారత దిశగా పలువృత్తి నైపుణ్య శిక్షణలు ఇచ్చి ఉపాధి కల్పించడం, నిరుపేద విద్యార్థులను దత్తత తీసుకొని చదివించడం, వృద్ధులు, వికలాంగులుకు ఆర్థిక సహాయం అందించడం, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం రక్తదాన శిబిరాలు, మెడికల్ క్యాంపులు వంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఎట్ హోం కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానం అందుకున్న వాసంశెట్టి సత్యం ను కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అభినందించారు.

అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి

# కళ్యాణోత్సవానికి పటిష్ట బందోబస్తు

## భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ రాహుల్ మీనా



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం, తీర్థం మహోత్సవాన్ని పురస్కరించుకుని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్ పి రాహుల్ మీనా ఐపీఎస్ బుధవారం అంతర్వేది పుణ్యక్షేత్రాన్ని సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయ పరిసరాలు, రథోత్సవ మార్గం, కళ్యాణ వేదిక, ట్రాఫిక్ నిర్వహణతో పాటు భక్తుల రాకపోకలకు సంబంధించి చేపట్టిన భద్రతా చర్యలను క్షేత్రస్థాయిలో ఆయన సమీక్షించారు. రథోత్సవ సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ తీగలు, ఇతర ఆటంకాలు తొలగించాలని, కళ్యాణ వేదిక వద్ద రద్దీ నియంత్రణకు క్యూలైన్లు పటిష్టంగా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్?ను ఏకమార్గ విధానంలో నిర్వహిస్తూ తాత్కాలిక బస్ స్టాండ్, వాహనాల పార్కింగ్ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతర్వేది సముద్ర తీర ప్రాంతం మరియు తెప్పోత్సవం జరిగే ప్రాంతాలను కూడా పరిశీలించిన ఎస్పీ, తీర్థం సమయంలో భక్తుల భద్రతకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆలయానికి విచ్చేసిన ఎస్పీకి ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికి స్వామివారి దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భక్తులందరూ ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకునేలా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని, ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ పర్యటనలో కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీకృష్ణ, రాజోలు సీఐ నరేష్ కుమార్, సఖినేటిపల్లి ఎస్సై, ఎస్‌బీసీఐ పుల్లారావు తదితర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబిన్ ప్రమాణ స్వీకారం

# కోనసీమ జిల్లా బిజెపి హర్షం



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులుగా నితిన్ నబిన్ ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా డా.బీ.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా బీజేపీ పార్టీ తరపున జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ ఆయనకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అమలాపురం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో అడబాల సత్యనారాయణ మాట్లాడుతూ బీజేపీ పార్టీ వయసు కన్నా చిన్న వ్యక్తి అయిన నితిన్ నబిన్ ను పార్టీ అధ్యక్షుడిని చేయడం అభినందనీయం అన్నారు. యువమోర్చా నేతగా, ఇప్పటికే 4 సార్లు ఎమ్మెల్యేగా గెలిచి పార్టీ కి విధేయుడుగా ఉంటున్న నితిన్ నబిన్ కి జాతీయ అధ్యక్షుడు గా అవకాశం లభించడం చాలా సంతోషకరం అన్నారు. బీజేపీ పార్టీ లో సామాన్య కార్యకర్తలకు ఇటువంటి సంఘటనలు మనోధైర్యాన్ని పెంచుతాయన్నారు. పార్టీ లో నిర్ణయాలు ఎంపిక అన్నీ ప్రజాస్వామ్యయుతంగా ఉంటాయన్నారు. కార్యకర్త కేంద్రంగా బీజేపీ సిద్ధాంతాలు ఉంటాయన్నారు. రావులపాలెం నుంచి అమలాపురం వరకు హైవే నాలుగు లైన్లు విస్తరణ ను మంజూరు చేసిన కేంద్ర ప్రభుత్వం జిల్లా తరపున ప్రధాని మోడీ కి, మంత్రి నితిన్ గడ్కరీ కి ధన్యవాదాలు తెలుపుతున్నాం అన్నారు. నల్లా పవన్ కుమార్ మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన నితిన్ నబిన్ బుధవారం బీజేపీ భారత దేశ జాతీయ అధ్యక్షునిగా ఎన్నిక కావడం పట్ల ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ హర్షం వ్యక్తం చేస్తున్నాం అన్నారు. నితిన్ నబిన్ నాయకత్వంలో దేశ సంక్షేమం, పార్టీ అభివృద్ధి వికసిత్ భారత్ వైపు నడిపించడంలో ఆయన యొక్క శక్తి పార్టీ కి ఎంతో ఉపయోగపడుతుందని, ఆయన నాయకత్వంలో పార్టీ ప్రతి చోటా విజయం సాధించేలా పార్టీ ముందుకు దూసుకు వెళ్తుందని ఆశిస్తూ, అలాగే రావులపాలెం - అమలాపురం హైవే పనులు ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాం అన్నారు. ఈ హైవే వల్ల రావులపాలెం, అమలాపురం మధ్య ప్రయాణ సమయం తగ్గడమే కాకుండా, వాణిజ్యపరంగా మండపేటకు మిల్లులకు అమలాపురం నుంచి వెళ్లే వ్యవసాయ ఆధారిత వాహనాలకు ఉపయోగపడుతుందని అన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమైందని అన్నారు. ఈ సందర్భంగా హైవే విస్తరణ ఆమోదం చేసిన మంత్రి నితిన్ గడ్కరీ కి, ప్రధాని నరేంద్ర మోడీకి, ఈ విస్తరణకు కృషి చేసిన రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్‌కు డా.బీ.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బీజేపీ పార్టీ నుంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం పట్టణ అధ్యక్షులు అయ్యల భాషా, అయినవిల్లి మండల అధ్యక్షులు యనమదల వెంకటరమణ, పట్టణ ప్రధాన కార్యదర్శి డీవీఎస్ రాజు పాల్గొన్నారు.

వాడపల్లి వెంకన్న హుండీ

# ఆదాయం రూ.2 కోట్లు

## 34 రోజులకు రికార్డు స్థాయిలో ఆదాయం



**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానానికి రికార్డు స్థాయిలో హుండీ ఆదాయం సమకూరింది. బుధవారం నిర్వహించిన హుండీ లెక్కింపులో 34 రోజులకు రూ.2,05,51,004 ఆదాయం వచ్చిందని దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), దేవస్థానం కార్యనిర్వహణాధికారి, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు వెల్లడించారు. ఉదయం అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హుండీలను తెరిచి లెక్కింపు ప్రారంభించారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ప్రధాన హుండీలు, ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ విశ్వేశ్వరస్వామి వారి ఆలయ హుండీల నుంచి రూ.1,46,07,768, అన్న ప్రసాదం హుండీల నుంచి రూ.59.43,236 వెరసి రూ.2,05,51,004 ఆదాయం నగదు రూపంలో సమకూరింది. అలాగే 26 గ్రాముల బంగారం , 1.200 కేజీల వెండి, 14 విదేశాలకు చెందిన 87 కరెన్సీ నోట్లు కానుకలుగా వచ్చాయని తెలిపారు. పర్యవేక్షణాధికారులుగా ద్రాక్షారామ దేవస్థానం కార్యనిర్వహణాధికారి, అసిస్టెంట్ కమిషనర్ ఏ.వి.దుర్గా భవాని, దేవాదాయ శాఖ రాజమండ్రి తనిఖీదారు ఎస్.టి.పి.టి. శ్రీనివాస్, వెలిచేరు గ్రూపు దేవాలయాల కార్యనిర్వహణాధికారి ఎం.సత్యనారాయణ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పి.భవాని, సి.హెచ్.సత్యనారాయణ, టి.సాయి ప్రసాద్, ఎస్. సూర్య కుటుంబరావు, ఎం.త్రిమూర్తులు, వై.సుబ్బారావు, పి.వెంకన్న, వై.వేంకటేశ్వరరావు, అర్చకస్వాములు, వేద పండితులు, బ్యాంక్ అధికారులు, శ్రీవారి సేవకులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీశైల మహా గాయత్రి పీఠానికి పీఠాధిపతులుగా

# కారుపర్తి తేజేశ్వర కోటవెంకటేశ్వరరావు



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** దేవ బ్రాహ్మణ (దేవాంగ కుల) ద్వితీయ గురు పీఠం శ్రీశైల మహా గాయత్రి పీఠానికి పీఠాధిపతులుగా కారుపర్తి తేజేశ్వర కోటవెంకటేశ్వరరావు (శ్రీ కారుపర్తి తేజేశ్వర శర్మ) స్వామి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం వాస్తవ్యులు దేవాంగ కుల ద్వితీయ గురు పీఠం శ్రీశైల మహా గాయత్రి పీఠానికి పీఠాధిపతులుగా జమదగ్ని మహర్షి గోత్రీకులు కారుపర్తి వంశీకులు కారుపత్తి తేజేశ్వర కోటవెంకటేశ్వరరావు (శ్రీ కారుపర్తి తేజేశ్వర శర్మ) స్వామి పీఠాధిపతులుగా పట్టాభిషిక్తుడు అవ్వడానికి ముందుకు వస్తు దేవాంగ కుల సంఘాలు, కుల బంధువులు, కుల గురువులు అందరూ కూడా తోడ్పాటు అందించాలని పిలుపునిస్తూ దేవ బ్రాహ్మణ సమాజం నిర్మాణం, సంప్రదాయాలను మళ్లీ పునః రుద్ధరించుటకు ,దేవాంగ కుల ద్వితీయ గురు పీఠం నిర్మాణం , అభివృద్ధి, దేవాంగ కులం క్షేమం, శ్రీశైల మహా గాయత్రి పీఠం పవిత్రతను కాపాడుట కొరకు, దేవాంగ కుల ద్వితీయ గురు పీఠం శ్రీశైల మహా గాయత్రి పీఠానికి పీఠాధిపతులుగా బాధ్యతలను తీసుకోవడానికి ముందుకు వస్తున్నాను అని పత్రికా ముఖంగా దేవాంగ కుల బంధువులందరికీ తెలియపరుస్తూ ,సహాయ సహకారాలు దేవాంగ కుల ద్వితీయ గురు పీఠం శ్రీశైలం మహా గాయత్రి పీఠం పీఠాధిపతుల కి అందించాలని శ్రీశైల మహా గాయత్రి పీఠానికి పీఠాధిపతులుగా జమదగ్ని మహర్షి గోత్రీకులు కారుపర్తి వంశీకులు కారుపర్తి తేజేశ్వర కోటవెంకటేశ్వరరావు (కారుపర్తి తేజేశ్వర శర్మ) స్వామి ఒక ప్రకటనలో తెలిపారు.

# జాతీయ కవితా పోటీల్లో టాప్ 20 విజేతగా సుబ్బారావు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** జాతీయ కవితా పోటీల్లో టాప్ 20 విజేతగా సుబ్బారావు కవిగా రాణించడం నియోజకవర్గానికి గర్వకారణం అధ్యాపకుడు పాత్రికేయుడు నటుడు గాయకుడు డాక్టర్ వివివిఎస్ సుబ్బారావు కవిగా రాణించడం నియోజవర్గానికే గర్వకారణమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు 36 ప్రపంచ రికార్డులు సాధించిన శ్రీ శ్రీ కళావేదిక ఇటీవల ఆన్లైన్ జాతీయ కవితా పోటీలు నిర్వహించారు "పులితోలు కప్పుకున్న"జంతువు చిత్రంపై నిర్వహించిన కవిత పోటీల్లో కొత్తపేటకు చెందిన డాక్టర్ సుబ్బారావు తన ప్రతిభను కనబరిచి టాప్ 20 విజేతగా నిలిచారు ఆ మేరకు శ్రీశ్రీ కళావేదిక అధినేత కళా రత్న డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సంస్థ జాతీయ అధ్యక్షురాలు జి.ఈశ్వరి భూషణం జాతీయ కార్యవర్గ అధ్యక్షుడు నూక సంపత్ కుమార్ జాతీయ సోషల్ మీడియా కన్వీనర్ నల్ల భాగ్యలక్ష్మి లు విజేత సుబ్బారావు ను అభినందిస్తూ మెమొంటోను పంపించారు ఇదే సంస్థ గతంలో నిర్వహించిన తెలుగు కీర్తి కిరీటం ఎన్టీఆర్ అనే అంశంపై సుబ్బారావు టాప్ టెన్ విజేతగా నిలిచారు, ఆ(అపూర్వ బాల్యం) అనే అంశంపై కవితను అందించి టాప్ టెన్ విజేతగా నిలిచారు "దగ్గరవుతున్న దూరాలు"అనే అంశంపై టాప్ 20 గా నిలిచారు అలాగే మరో కవితా సంస్థ ఇటీవల నిర్వహించిన జాతీయ కవితా పోటీల్లో టాప్ 20 విజేతగా నిలిచారు. దానిని పురస్కరించుకుని శాసనసభ్యులు బండారు సత్యానందరావు డిసి వైస్ ప్రెసిడెంట్ మైగాపుల పుష్పావతి గురవయ్య నాయుడు బిజెపి మండల శాఖ అధ్యక్షుడు సంపతి కనకేశ్వరరావు తదితరులు కవి సుబ్బారావును అభినందించారు.

# జిల్లా వ్యాప్తంగా ముమ్మర వాహన తనిఖీలు

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు : జిల్లా ఎస్పీ రాహుల్ మీనా




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రోడ్డు భద్రతను మరింత పటిష్టం చేయడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐపిఎస్ ఆదేశాల మేరకు బుధవారం జిల్లా వ్యాప్తంగా ముమ్మర వాహన తనిఖీలు నిర్వహించారు. అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎస్‌హెచ్‌ఓలు మరియు పోలీస్ సిబ్బంది ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో వాహన తనిఖీలు చేపట్టి ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా మైనర్ డ్రైవింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించి, వయసు నిండకుండానే వాహనాలు నడుపుతున్న యువకులను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. అలాగే మద్యం సేవించి వాహనం నడిపిన వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేశారు. ద్విచక్ర వాహనదారుల్లో హెల్మెట్ ధరించని వారిపై జరిమానాలు విధించడంతో పాటు, ప్రాణ రక్షణలో హెల్మెట్ ప్రాముఖ్యతను వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా అతి వేగంగా వాహనాలు నడిపిన వారిపైనా చర్యలు చేపట్టారు. కేవలం జరిమానాలకే పరిమితం కాకుండా, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించడంపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వల్ల కలిగే ప్రయోజనాలు, ప్రమాదాల వల్ల కుటుంబాలు ఎదుర్కొనే ఆర్థిక, మానసిక ఇబ్బందులను వివరించారు. ప్రతి వాహనదారుడు బాధ్యతాయుతంగా వాహనం నడిపి, నిబంధనలు పాటించడం ద్వారా తనతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐపిఎస్ మాట్లాడుతూ, ప్రజల రక్షణే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. ముఖ్యంగా యువత మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి తమ ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టుకోవద్దని హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్, వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలు కలిగి ఉండాలని ఆయన సూచించారు.



### రూ. 2712 కోట్లతో

# ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ బడ్జెట్ ఆమోదం..

**రూ. 45 లక్షల మిగులుతో జడ్పీ అంచనా బడ్జెట్‌కు గ్రీన్ సిగ్నల్..**
**జడ్పీ సర్వసభ్య సమావేశంలో నిధుల గర్జన: ఆయిల్ సంస్థల నుంచి రూ. 500 కోట్ల రాయల్టీ వసూలు చేయాలి!**
**త్రాగునీటి ఎద్దడి, బకాయిలపై జడ్పీ సమావేశంలో సభ్యుల ఆగ్రహం..**

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం కాకినాడలోని జీఎంసీ బాలయోగి జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో చైర్మన్ విప్పర్తి వేణుగోపాల రావు అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ. 43 లక్షల మిగులుతో రూ. 1019 కోట్ల సవరణ బడ్జెట్‌కు, అలాగే 2026-27 సంవత్సరానికి రూ. 45 లక్షల మిగులుతో రూ. 2712.65 కోట్ల అంచనా బడ్జెట్?కు సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.



**బడ్జెట్ కేటాయింపులు ఇలా..**

సవరించిన బడ్జెట్‌లో సామాజిక సంక్షేమానికి పెద్దపీట వేశారు.

ఎస్సీ సంక్షేమం: రూ. 249 లక్షలు, ఎస్టీ సంక్షేమం: రూ. 99 లక్షలు, స్త్రీ శిశు సంక్షేమం: రూ. 249 లక్షలు, త్రాగునీరు: రూ. 199 లక్షలు, అభివృద్ధి పనులు: రూ. 381 లక్షలు కేటాయించారు

**తైల సంస్థల నుంచి రాయల్టీ వసూలు చేయాలి: ఎమ్మెల్సీ కుడిపూడి**

సమావేశంలో ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ మాట్లాడుతూ.. జిల్లాలో చమురు నిక్షేపాలు తవ్వుతున్న సంస్థలు సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం పదేళ్లుగా రాయల్టీ చెల్లించడం లేదని మండిప‌డ్డారు. దాదాపు రూ. 500 కోట్ల మేర రావాల్సిన ఈ రాయల్టీ కోసం జడ్పీ తరపున న్యాయపోరాటం చేయాలని సూచించారు. రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ, ఇసుక సీనరేజీ ద్వారా రావాల్సిన రూ. 19.48 కోట్లను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.



**అధికారులపై జ్యోతుల నెహ్రూ ఆగ్రహం:**

జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ.. పురుషోత్తపట్నం సత్యసాయి తాగునీటి పథకం నిర్వహణ లోపం వల్ల 88 గ్రామాల్లో ప్రజలు దాహంతో అలమటిస్తున్నారని, అధికారుల నిర్లక్ష్యంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. తక్షణమే నీటి సరఫరాను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

**గౌరవ వేతనాలు, ప్రోటోకాల్‌పై జడ్పీటీసీల నిరసన:**

గత 14 నెలలుగా గౌరవ వేతనాలు అందడం లేదని, అధికారుల నుంచి ప్రోటోకాల్ గౌరవం లభించడం లేదని పలువురు జడ్పీటీసీలు నిరసన వ్యక్తం చేశారు. దీనిపై చైర్మన్ స్పందిస్తూ.. ప్రోటోకాల్ పాటించని వారిపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు, పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జడ్పీ సీఈఓ లక్ష్మణరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### కాకినాడ జిల్లా రైతులకు శుభవార్త

# అందుబాటులో సరిపడా యూరియా నిల్వలు

**ఎరువుల కొరత లేదు.. కృత్రిమ కొరత సృష్టిస్తే లైసెన్సులు రద్దు: అధికారుల హెచ్చరిక..**
**జిల్లాకు చేరిన 1900 మెట్రిక్ టన్నుల యూరియా.. ఎంఆర్పీ ధరలకే అమ్మాలి..**
**నానో యూరియా వాడకంపై దృష్టి పెట్టండి.. రైతులకు వ్యవసాయ శాఖ సూచన..**



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లాలో ప్రస్తుత రబీ (దాళ్వా) సీజన్ 2025-26 కు సంబంధించి ఎరువుల కొరత లేదని, రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. జిల్లాలో పంటల సాగుకు అవసరమైన ఎరువుల సరఫరా సంతృప్తికరంగా ఉందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది.

**నిల్వల వివరాలు:**

జిల్లాలో ఈ సీజన్‌కు మొత్తం 35,576 మెట్రిక్ టన్నుల (మీం) యూరియా అవసరం కాగా, జనవరి నెలాఖరు వరకు 23,497 మెట్రిక్ టన్నులు అవసరమని గుర్తించారు. ఇప్పటివరకు 18,863 మెట్రిక్ టన్నుల సరఫరా పూర్తయింది. ప్రస్తుతం జిల్లాలో వివిధ కేంద్రాల వద్ద 4,163 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉంది.

ప్రైవేటు డీలర్ల వద్ద: 2,195 ఎంటిఎస్, రైతు సేవా కేంద్రాల్లో: 894 ఎంటిఎస్, పీఏసీఎస్ వద్ద: 342 ఎంటిఎస్, మార్క్‌ఫెడ్ వద్ద: 689 మీం నిల్వలు ఉన్నాయి.

**కొత్తగా వచ్చిన నిల్వలు:**

బుధవారం (జనవరి 21) క్రిబ్కో రేక్ ద్వారా 900 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు చేరుకుంది. దీనిని వెంటనే మండలాల వారీగా డీలర్లకు, రైతు సేవా కేంద్రాలకు తరలిస్తున్నారు. అలాగే, రేపు (జనవరి 22) ఆర్ఎఫ్‌సీఎల్ రేక్ ద్వారా మరో 1000 మెట్రిక్ టన్నుల యూరియా రానున్నట్లు అధికారులు వెల్లడించారు.

**నానో యూరియాపై అవగాహన:**

సాంప్రదాయ ఎరువులకు ప్రత్యామ్నాయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన నానో యూరియా, నానో డి.ఎ.పి లను రైతులు వినియోగించుకోవాలని కోరారు. ప్రస్తుతం జిల్లాలోని రైతు సేవా కేంద్రాలలో 702 లీటర్ల నానో యూరియా అందుబాటులో ఉందని తెలిపారు.

**అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు:**

ఎరువుల విక్రయాల్లో నిబంధనలు ఉల్లంఘించే వారిపై వ్యవసాయ శాఖ కఠిన హెచ్చరికలు జారీ చేసింది:

రైతులు బస్తాపై ఉన్న ఎం.ఆర్.పి (వీక్రా) ధరను చూసి మాత్రమే నగదు చెల్లించాలి.

తప్పనిసరిగా డీలర్ నుండి అధికారిక రసీదు పొందాలి.

ఎవరైనా డీలర్లు కృత్రిమ కొరత సృష్టించినా, ఎం.ఆర్.పి కంటే ఎక్కువ ధరకు విక్రయించినా లేదా నిల్వలను మళ్లించినా వారి లైసెన్సులు రద్దు చేయడమే కాకుండా.. ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**కాకినాడ జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ - ఘనంగా 'రోడ్డు భద్రత వాక్ థాన్'లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్సీలు**



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** 37వ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని కాకినాడలో మంగళవారం భారీ 'వాక్ థాన్' కార్యక్రమం నిర్వహించారు. "శిక్షణ భద్రత - సాంకేతికత ద్వారా పరివర్తన" అనే నినాదంతో జిల్లా పోలీస్ మరియు రవాణా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో భానుగుడి సెంటర్ నుండి బోట్ క్లబ్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్, జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్, ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖర్, కర్రి పద్మశ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోవడం వల్ల సదరు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధిక శాతం ప్రమాదాలు కేవలం స్వీయ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, కారు ప్రయాణంలో ప్రతి ఒక్కరూ సీట్ బెల్ట్ పెట్టుకోవాలి, ప్రతి డ్రైవర్ వద్ద డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి ఇన్సూరెన్స్ ఉండాలి. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వల్ల ప్రాణాపాయం నుంచి



తప్పించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ (ఇంఛా) శ్రీధర్, అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ మనీష్ దేవరాజ్ పాటిల్, ఆర్?టీఓ మురళీ కృష్ణ మరియు మెడికవర్ హాస్పిటల్ వైద్యులు పాల్గొన్నారు. వారితో పాటు ఆదిత్య డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ఐటీఐ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని రహదారి భద్రతపై నినాదాలు చేశారు.

# ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

**జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు**
**కాకినాడ జిల్లాలో 43,217 మంది విద్యార్థులతో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు**
**ఫిబ్రవరి 1 నుండి ఇంటర్ ప్రాక్టికల్స్.. అధికారులతో డీఆర్వో సమన్వయ సమావేశం**
**పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్.. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు**




**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** త్వరలో జరగనున్న ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ మరియు పబ్లిక్ పరీక్షలను అత్యంత పారదర్శకంగా, కట్టుదిట్టమైన భద్రత మధ్య నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో) జె.వెంకటరావు అధికారులను ఆదేశించారు. బుధవారం కాకినాడ కలెక్టరేట్?లో ఇంటర్మీడియట్ విద్యాధికారి (డీఐఈఓ) వి.కేశవరావు మరియు వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు.

**పరీక్షల షెడ్యూల్ మరియు విద్యార్థుల వివరాలు:**

ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ.. జిల్లాలో పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు.

**ప్రాక్టికల్ పరీక్షలు:** ఫిబ్రవరి 1 నుండి 10 వరకు జరుగుతాయి. వీటి కోసం 117 కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 18,221 మంది విద్యార్థులు (జనరల్: 15,712, ఒకేషనల్: 2,509) హాజరుకానున్నారు.

**థియరీ (పబ్లిక్) పరీక్షలు:** ఫిబ్రవరి 23 నుండి మార్చి 24 వరకు నిర్వహిస్తారు. దీని కోసం జిల్లావ్యాప్తంగా 58 కేంద్రాలను సిద్ధం చేశారు. మొత్తం 43,217 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారు.

**శాఖల వారీగా ఆదేశాలు:**

పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ఆయా శాఖలకు డీఆర్వో కీలక సూచనలు చేశారు:

పోలీస్ శాఖ: పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించాలని, ప్రశ్నాపత్రాల రవాణాలో భద్రత కల్పించాలని సూచించారు.

వైద్య శాఖ: విద్యార్థులకు ఏవైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే తక్షణ చికిత్స అందించేలా పరీక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు, మందులు అందుబాటులో ఉంచాలన్నారు.

విద్యుత్ & రవాణా: పరీక్షా సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, విద్యార్థులు కేంద్రాలకు చేరుకోవడానికి ఆర్టీసీ బస్సుల సౌకర్యం కల్పించాలని ఆదేశించారు.

పోస్టల్ శాఖ: జవాబు పత్రాల సేకరణ, రవాణా విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. పరీక్షల నిర్వహణలో సమన్వయం అత్యంత కీలకమని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేసి విద్యార్థులకు ప్రశాంతమైన వాతావరణం కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎస్బీ డీఎస్పీ సత్యనారాయణ, జిల్లా పరీక్షల కమిటీ (డీఈసీ) సభ్యులు జె.రాంబాబు, వి.శ్రీనివాసరావు, డి.వి.కె.వర్మ, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# లోక్ సభ స్పీకర్ డెసిషన్... ఏపీలో వైసీపీకి ట్రబుల్స్!



దేశంలో అత్యున్నత చట్ట సభగా పార్లమెంట్ ని చెబుతారు. ఏ నిర్ణయం అయినా పార్లమెంట్ నుంచే రాష్ట్రాలు పరిశీలించి అనుసరిస్తాయి. ఇదిలా ఉంటే చట్ట సభలో సభ్యులు హాజరు అన్నది ఎపుడూ అతి పెద్ద చర్చగానే ఉంటోంది. ఏడాదికి మూడు సార్లు నిర్వహించే సమావేశాలకు సభ్యులు పూర్తి స్థాయిలో హాజరు కావడం లేదన్న ఆవేదన అంతటా ఉంది. కొన్ని సార్లు కోరం కి సరిపడా సభ్యులు లేక సభలను వాయిదా వేయడాన్ని అంతా చూస్తున్నారు. మరి దీనికి పరిష్కారం ఏమిటి అన్న చర్చ కూడా లోతుగా సాగుతోంది.

**లోక్ సభలో కొత్త రూల్స్ :**

ఈ క్రమంలో ఈ నెల 28 నుంచి ప్రారంభం కాబోతున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా కొత్త రూల్స్ ని ప్రవేశపెడుతున్నారు. ముఖ్యంగా సభ్యుల అటెండెన్స్ విషయంలో ఆయన కీలక ఆదేశాలను జారీ చేశారు. లోక్ సభ సభ్యులు సభలో కూర్చున్నప్పుడే వారి నుండి అటెండెన్స్ తీసుకుంటామని ఆయన అంటున్నారు. ఈ విషయాన్ని ఆయన మీడియాకు చెబుతూ పారదర్శకత జవాబు దారీ తనంతో ఈ నిర్ణయం తీసుకుంటున్నామని అన్నారు.

**హౌస్ బయట హాజరు రద్దు :** అదే సమయంలో సభ బయట నుంచే హాజరు తీసుకునే విధానాన్ని రద్దు చేస్తున్నామని స్పీకర్ సంచలన నిర్ణయాన్ని ప్రకటించారు. సభలో సభ్యులు కూర్చున్నాక వారి సీట్ల వద్దనే కన్సోల్ పరికరాలు ఏర్పాటు చేసినట్లుగా చెప్పారు. అంటే ఎంపీలు సభలోకి వచ్చాక హాజరు నమోదు అన్నది వారి సీట్ల వద్ద ఉన్న కన్సోల్ ని ఆపరేట్ చేసే ఆటోమేటిక్ గా అయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు అన్న మాట. ఇక సభ ముగిసినా లేదా సభ అర్ధాంతరంగా వాయిదా పడినా హాజరు వేయడానికి లేదని కూడా స్పీకర్ ఓం బిర్లా స్పష్టం చేస్తున్నారు. దాంతో సభ్యులు అంతా తప్పనిసరిగా తమ సీట్లలో అసీనులు అయిన తరువాతనే హాజరు విధానం ఉంటుంది. సో అంతా సభలోకి వచ్చి చర్చలో పాల్గొంటారు అన్నదే ఈ రూల్ ఉద్దేశ్యంగా కనిపిస్తోంది.

**వైసీపీకి ఇదే రూల్ :** ఇక ఏపీ అసెంబ్లీలో చూస్తే గత ఏడాదిన్నరగా వైసీపీ ఎమ్మెల్యేలు ఎవరూ సభకు హాజరు కావడం లేదు, పైగా వారంతా సభ బయట రిజిస్టర్ లో సంతకాలు చేసి అటు నుంచి అటు వెళ్ళిపోతున్నారు అని కూటమి ప్రభుత్వ పెద్దలు ఆరోపిస్తున్నారు. ఈ విధయం మీద ఎథిక్స్ కమిటీ సైతం పరిశీలన చేస్తోంది అని అంటున్నారు. ఇపుడు లోక్ సభ స్పీకర్ కొత్త రూల్ ని తీసుకుని వస్తున్నారు. ఏపీ అసెంబ్లీ కూడా ఇదే విధానాన్ని అమలు చేస్తే కనుక కచ్చితంగా వైసీపీ ఎమ్మెల్యేలు కూడా సభలోకి వచ్చిన మీదటనే హాజరు వేయించుకోవాల్సి ఉంటుంది లేకపోతే వారు గైర్ హాజరు అయినట్లుగానే నమోదు అవుతుంది. అరవై పని దినాల లోపు సభకు రాకపోతే వారి మీద అనర్హత వేటు కూడా పడుతుందని చెబుతున్నారు. మరి ఏపీ అసెంబ్లీలో ఈ రూల్ ని అమలు చేస్తారా అన్న చర్చ అయితే సాగుతోంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో. అదే కనుక జరిగితే వైసీపీ ఎమ్మెల్యేలు ఎవరైతే రిజిష్టర్ లో సంతకాలు చేసి వెళ్తున్నారో వారంతా సభలోకి రావాల్సి ఉంటుందని అంటున్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్
గురువారం, 22 జనవరి 2026
www.viswamvoice.com






# 29వ డివిజన్‌లో సమస్యలకు పరిష్కారం

## రూ. 23 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏనాటి నుంచో అపరిష్కృతంగా ఉన్న 29వ డివిజన్?లోని సమస్యలకు కూటమి ప్రభుత్వం పరిష్కారం చూపిస్తోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 29వ డివిజన్ రంభ వారి వీధిలో రూ. 23లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు, సీసీ డ్రైనేజీ నిర్మాణం పనులకు, అలాగే లో ఓల్టేజీ సమస్య పరిష్కారం ఏర్పాటు చేయనున్న ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటనకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సదరు డివిజన్?లోని ఈ ప్రాంతంలో సమస్యలు పరిష్కరించాలని స్థానిక ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. ప్రజల విన్నతి మేరకు రూ. 23 లక్షల 50 వేల రూపాయలతో 150 మీటర్ల సీసీ రోడ్డు, దానికి ఇటు-అటు 300 మీటర్ల డ్రైనేజీలు, మరియు 90 మీటర్ల మరో సీసీ రోడ్డు నిర్మించడం జరుగుతోందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత, ఈ డివిజన్‌లో గతంలో రూ. 30 లక్షలతో పనులు పూర్తి చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం మరో రూ. 48 లక్షల పనులు మొదలుపెట్టామన్నారు. మొత్తంగా 80 లక్షల పనులు జరుగుతున్నాయన్నారు. ఇంకా రోడ్లు, డ్రైనేజ్ లకు రూ. 2 కోట్ల 13 లక్షలు అవసరమన్నారు. స్థానిక ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పుష్కరాల సమయానికి అన్నీ అభివృద్ధి పనులు పూర్తి చేస్తామన్నారు. గత పాలకులు ఈ సమస్యలను వదిలేశారని... వారు రౌడీయిజం, డ్రగ్స్, ఫ్లెక్సీలతో అల్లరి చేశారని మండిపడ్డారు. కూటమి వచ్చిన తరువాత ఇప్పటికే చాలా మంది వంకర్లను సరి చేయడం జరిగిందన్నారు. విద్యుత్ సమస్యలు కూడా పరిష్కరిస్తున్నామన్నారు. లో వోల్టేజ్ సమస్యకు 11 కేవీ లైన్, ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఒక ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేసేందుకు శంకుస్థాపన చేయడం జరిగిందని, మరొకటి రానున్న వేసవి కాలానికి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సమస్యలు పరిష్కరించి ఇబ్బంది పడకుండా చూస్తామన్నారు. కాగా గతంలో వైసీపీ ప్రభుత్వం ఇక్కడ ఓవర్ బ్రిడ్జ్ నిర్మించేందుకు చేసిన మార్కింగ్ లో సీతారాముల విగ్రహాల మధ్యలో దారుణంగా గీత గీశారన్నారు. అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఇక్కడి ట్రాఫిక్?ను క్రమబద్ధీకరించేందుకు ప్రత్యామ్నాయ రోడ్డు (సమితా డిగ్రీ కాలేజ్ వద్ద) ఏర్పాటు చేస్తున్నామని, ప్రజల ఆలోచనలకు తగ్గట్టుగా వారి ఆమోదంతోనే కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

# బీజేపీ అందరి పార్టీ అని ప్రధాని మోడీ చాటారు

## జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ నాయకత్వంలో మరింత ఉత్సాహంగా పని చేస్తాం..
## అనారోగ్యం బారినపడిన వారికి రోజూ రూ.10 వేలు ఇస్తున్నాను - ధూప దీప నైవేద్యం లేని గుడులకు ఆర్థిక సహాయం
## నాపై కొందరు దుష్ప్రచారం చేయాలని చూస్తున్నారు - బీజేపీ నేత కంబాల శ్రీనివాసరావు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నా ద్వారా వేలమంది బీజేపీ లో చేరడానికి సిద్ధంగా ఉన్నారని బీజేపీ నేత కంబాల శ్రీనివాసరావు చెప్పారు. హోటల్ మంజీరాలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ జాతీయ అధ్యక్షుడుగా నియమితులైన నితిన్ నబిన్ నాయకత్వంలో మరింత ఉత్సాహంగా పని చేస్తామని చెప్పారు. చిన్నవయసులో అధికారంలో ఉన్న పార్టీకి జాతీయ అధ్యక్షుడుగా నియమితులైన నితిన్ నబిన్ తమ బాస్ అని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పడం గొప్ప విషయమని అన్నారు.బీజేపీ పట్ల కొందరిలో ఉన్న అపోహలు తొలగించి ఇది అన్ని మతాల పార్టీ అని మోడీ చాటిచెప్పారని పేర్కొన్నారు. పార్టీ ఆదేశాల మేరకు తాను రాజానగరం, రంపచోడవరం, జగ్గంపేట నియోజక వర్గాల పరిధిలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నానని, ఇప్పుడు రాజమండ్రిలో కూడా చేస్తున్నానని కంబాల శ్రీనివాసరావు చెప్పారు. అనారోగ్యంతో బాధ పడేవారికి రోజూ ఎక్కడో ఒకచోట రూ.10 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.ధూప దీప నైవేద్యం లేని గుడులకు ఆర్థిక సహాయం అందించి అక్కడ నిత్య దీపారాధన జరిగేందుకు తనవంతు కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు.అనేక దేవాలయాల్లో స్వామి, అమ్మవారికి అవసరమైన ఆభరణాలకు రూ.లక్షల నుంచి కోటి వరకు వెచ్చిస్తున్నట్లు ఆయన వివరించారు.తనపై ఓర్వలేక బురద జల్లేందుకు కొందరు దుష్ప్రచారం చేయాలని చూస్తున్నారని కంబాల శ్రీనివాసరావు అన్నారు.త్వరలో ఆ వివరాలు వెల్లడిస్తానని చెప్పారు.తమ పార్టీలో అందరూ తనకు సహకరిస్తున్నారని,అందరి సహకారంతో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని కంబాల శ్రీనివాసరావు చెప్పారు.

### రబీలో ఈకెవైసీ, పంట నమోదులకు

# ఫిబ్రవరి 20 ఆఖరి తేదీ

**నదురుబాద, పసలపూడి గ్రామాలలో రైతులకు పొలం పిలుస్తోంది**

**పంట నమోదులో కొత్తగా వచ్చిన మార్పులు గమనించాలి - మండల వ్యవసాయ అధికారి రమేష్ కుమార్**



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మండలంలోని రైతులు పంట నమోదు, ఈకేవైసీ నమోదు వంటి వాటి కొరకు ఫిబ్రవరి 20వ తేదీ లోపు పూర్తి చేయాలని మండల వ్యవసాయ అధికారి కెవిఎన్ రమేష్ కుమార్ పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా, రాయవరం మండలం నదురుబాద, పసలపూడి గ్రామాలలో రైతులకు బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రమేష్ కుమార్ మాట్లాడుతూ రబీ పంట నమోదు , ఎరువుల లభ్యత గురించి రైతులతో మాట్లాడి వివరించారు. మండల వ్యాప్తంగా రబీ పంట కాలంలో 2,100 మెట్రిక్ టన్నులు యూరియా అవసరం ఉండగా, ఇప్పటి వరకూ 1329 మెట్రిక్ టన్నులు యూరియాను రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. మండల వ్యాప్తంగా సొసైటీల ద్వారా 555 మెట్రిక్ టన్నులు, రైతు సేవా కేంద్రంల ద్వారా 437 మెట్రిక్ టన్నులు, ప్రైవేటు డీలర్ల ద్వారా 337 మెట్రిక్ టన్నులు యూరియాను రైతులకు సరఫరా చేసామని వివరించారు. ముఖ్యంగా పంట నమోదు విషయంలో కొత్తగా వచ్చిన మార్పుల ను రైతులకు వివరిస్తూ, పంట నమోదు గురించి రైతులకు మెసేజ్ రూపంలో సమాచారం వెళ్తుందని, పంట నమోదు, రైతుల ఈ కేవైసీని ఫిబ్రవరి 20 వ తేదీ లోపు పూర్తి చేయాలని మండల వ్యవసాయ అధికారి కెవిన్ రమేష్ కుమార్ గారు తెలిపారు. వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులు ఆదేశించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### క్షతగాత్రులను పరామర్శించిన

# డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్



**రాజమహేంద్రవరం రూరల్ , విశ్వం వాయిస్ న్యూస్ :** ధవలేశ్వరం స్థానిక సాయి బాబా గుడి వద్ద నూతనంగా నిర్మిస్తున్న పుంపు హౌస్ నిర్మాణంలో భాగంగా నేడు రెండొవ అంతస్తు స్లాబ్ వేస్తుండగా ప్రమాదవ సాత్తు స్లాబ్ కూలిపోవడం జరిగింది.ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరో ముగ్గురు గాయల పాలయ్యారు. విషయం తెలుసుకున్న రాజమహేం ద్రవరం రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి అదేశానుసరం టీడీపీ యువ నాయకులు ఆరోగ్య విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.గోరంట్ల రవిరామ్ కిరణ్ హుటాహుటిన రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యులను కలిసి వారిని పరామర్శించి ప్రమాదనికి కారణమైన విషయాలను తెలుసుకుని వారికీ అండగా నిలుస్తామని అన్ని విధాలుగా న్యాయం జరిగే విధంగా చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం క్షతగాత్రులను పరామర్శించి వారికీ అన్ని విధాలుగా మారుగైన వైద్యం అందించే విధంగా ప్రభుత్వ వైద్య అధికారులతో మాట్లాడి గాయపడిన వారందరికీ న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా రవిరామ్ కిరణ్ మీడియాతో మాట్లాడుతూ ఈరోజు ధవలేశ్వరం లో జరిగిన సంఘటన చాలా బాధకరమని ఆయన అన్నారు రోజు చేసే పని ఐనప్పటికి దురదృష్టవాసాత్తు నేడు ఒకరు ప్రాణాలను కోల్పోవడం చాలా విచారకరమని. మిగతా ముగ్గురు తృటిలో ప్రాణాపాయం తప్పి గాయలతో బయటపడ్డారని వారందరిని కలిసి పరామర్శించి వారికీ సకాలంలో చికిత్స అందించమని వైద్యులకు తెలియచేశామని ఆయన అన్నారు. గాయపడిన వారికీ అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంలో టీడీపీ నాయకులు మత్సెటి శివ ప్రసాద్, పందూరి అప్పారావు,ఆళ్ల ఆనందరావు,ఆళ్ల విఠల్, పుక్కళ్ళ రాజు,నాళ్ళ రమేష్, సాగర్,తదితరులు పాల్గొనడం జరిగింది.

# పెంతుకోస్తు క్రైస్తవ మహాసభలు విజయవంతం చేయండి : డాక్టర్ డేనియల్ పాల్



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఈ నెల 23 నుంచి మండపేటలో నిర్వహించే పెంతుకోస్తు క్రైస్తవ మహాసభలలో ప్రతి ఒక్కరు పాల్గొని ఆ దేవుని ఆశీర్వాదాలు పొందాలని బిషప్ డాక్టర్ డేనియల్ పాల్ కోరారు. బుధవారం మండపేట సూర్య ఫంక్షన్ హాల్ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 23 నుండి ఫిబ్రవరి ఒకటో తారీకు వరకు మండపేట బస్టాండ్ వెనుక ఉన్న సూర్య ఫంక్షన్ హాల్ గ్రౌండ్లో ఈ సభలు నిర్వహిస్తామని అన్నారు. ప్రతి సంవత్సరం ఏడు రోజులు లేదా తొమ్మిది రోజులు నిర్వహించేవారమని పేర్కొన్నారు. ఈ సంవత్సరం పది రోజులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సభలలో పలు రాష్ట్రాల నుండి వర్తమానికులు ప్రసంగించడానికి వస్తున్నట్లు ఆయన తెలిపారు. చివరి రోజులు జనవరి 31 ఫిబ్రవరి ఒకటో తారీఖున అంతర్జాతీయ ప్రసంగికులు అనిల్ కుమార్ వస్తున్నట్లు ఆయన చెప్పారు. ఒకటో తేదీన వైయస్ షర్మిల వచ్చే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఈ సభలకు విచ్చేసిన వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశామన్నారు. ఉదయం, మధ్యాహ్నం, రాత్రి భోజనం ఉండడానికి సదుపాయాలు చేసినట్లు తెలిపారు. 15 నూతన దేవుని పాటలను విడుదల చేస్తున్నామని ఆయన అన్నారు.క్రైస్తవులు విచ్చేసి సభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిషప్ డాక్టర్ ఉండ్రాజువరపు సుందర్ విజయం, వంక జయపాల్, ధూళి జయరాజు, గోసాల ప్రసాద్, గాలింకి నాగేశ్వరరావు, విక్టర్ శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం సభలకు సంబంధించిన పోస్టర్ విడుదల చేశారు.

### మాజీ ఎంపీపీ సత్యవేణిను

# పరామర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ రాణి



**కపిలేశ్వరపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** కపిలేశ్వరపురం మండల మాజీ ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి అత్తయ్య మేడిశెట్టి సత్యవతి ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు. టేకి గ్రామంలో ఉన్న వారి స్వగృహానికి మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి బుధవారం వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట కౌన్సిలర్లు జొన్నపల్లి విజయలక్ష్మి, నీలం దుర్గ, వైస్సార్సీపీ మండల ఆర్టీఐ కన్వీనర్ పిప్పర సంపత్ రావు, సొసైటీ మాజీ అధ్యక్షులు పెంకే గంగాధరం, వైస్సార్సీపీ నాయకులు సూరంపూడి సత్యప్రసాద్, తాతపూడి రాజేష్ శర్మ, కందుకూరి సత్యం, నదురు బాధ సర్పంచ్ చింతపల్లి శ్రీనివాసరావు శెట్టిబలిజ నాయకులు వనం పార్థసారథి శిలం రాంబాబు తదితరులు ఉన్నారు.

### ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్

# విడుదల చేయాలి

## ఏపీ ఆదివాసీ జేఏసీ డిమాండ్



**రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆదివాసీ స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెల్లం శేఖర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు అరకులో ఆదివాసీ నిరుద్యోగులకు 100% ఉద్యోగాలు స్థానిక ఆదివాసీ పట్టా బద్రులతోనే భర్తీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ (టి.ఏ.సి) ద్వారా తక్షణమే తీర్మానం చేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఏపీ సీఎం ఇచ్చిన హామీ అమలలో నిర్లక్ష్యం వలన ఆదివాసీ నిరుద్యోగులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఐటిడిఏల పరిధిలో ప్రాజెక్ట్ అధికారులు పరిరక్షణలో ఆదివాసీ స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్లు విడుదల చేసి ఆదివాసీ నిరుద్యోగుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేశారు. ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు స్థానిక ఆదివాసీ పట్టభద్రులతోనే భర్తీ చేసేందుకు నోటిఫికేషన్లు విడుదల చేయాలన్నారు. అలాగే ఆదివాసీ యువతీ యువకులకు ఉపాధి కల్పించేందుకు ఐటీడీఏల ద్వారా ట్రైకార్ రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,ఏపీ ఆదివాసీ జేఏసీ మండల కార్యదర్శి యలగాడ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

### ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను

# రైతులు సద్వినియోగం చేసుకోవాలి : డాక్టర్ ఫణీంద్ర



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం లంకూరు గ్రామంలో డిప్యూటీ డైరెక్టర్ మక్కిన వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఆంధ్రప్రదేశ్. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 19 నుండి 31 వరకు నిర్వహిస్తున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను రైతులు ఉపయోగించుకోవాలని సీతానగరం మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఫణీంద్ర కోరారు. ఈ శిబిరంలో 400 గొర్రెలు మేకలు దూడలకు నట్టల నివారణ మందులు వేయడంతో పాటు 52 గేదెలకు చూడి పరీక్షలు నిర్వహించగా సుమారు 47 మంది రైతులు ఈ సేవలు పొందారని పశువుల మరణం సంభవిస్తే ఆర్థిక సహాయంగా ప్రభుత్వం పశు భీమా పథకాన్ని ప్రారంభించిందని ఆయన తెలిపారు. ఇందులో 85% ప్రీమియం ప్రభుత్వం భరిస్తుందని రైతులు 15% చెల్లిస్తే సరిపోతుందని ఈ అవకాశాన్ని పశు పోషకులందరూ వినియోగించుకోవాలని కోరారు.

# జ్ఞాననిధిలో ఘనంగా స్పోర్ట్స్ డే



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం స్థానిక పోలీస్ స్టేషన్ వెనుక గల జ్ఞాననిధి విద్యానికేతన్ పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ దాసరి ప్రసన్న లక్ష్మి చేతుల మీదుగా స్పోర్ట్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్రికెట్, వాలీబాల్ వంటి ఆటలలో పాల్గొన్నారు.ప్రిన్సిపాల్ దాసరి మంగరాజు మాట్లాడుతూ తన తండ్రి కీర్తిశేషులు దాసరి మరిడి రాజు జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం జనవరి 21న స్పోర్ట్స్ డే నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని వివిధ ఆటలలో తమ ప్రతిభను చాటుకున్నారు. పోటీలలో గెలిచిన క్రీడాకారులకు బహుమతులు అందించారు. ఈ వేడుకలో కరస్పాండెంట్ దాసరి లక్ష్మి ప్రసన్న, ప్రిన్సిపాల్ దాసరి మంగరాజు, ఏకాడమిక్ డైరెక్టర్ ప్రసాద్, హెచ్. ఎం. ఫణి, డేవిడ్ రాజు, పి. ఈ. టి. మహేష్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ ఒలింపియాడ్‌లో శ్రీ మహతి స్కూల్ విద్యార్థుల ప్రతిభ



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం కాటవరంలోని శ్రీ మహతి హై స్కూల్ విద్యార్థులు న్యూఢిల్లీకి చెందిన సైన్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ నిర్వహించిన నేషనల్ సైన్స్ ఒలింపియాడ్ పరీక్షలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటారు. ఒకటి నుండి 10వ తరగతి విద్యార్థులు మొత్తం 42 గోల్డ్ మెడల్స్ (నేషనల్ అండ్ ఇంటర్నేషనల్) సాధించారు. నలుగురు విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో 9వ ర్యాంకును కైవసం చేసుకున్నారు.32 మంది విద్యార్థులు తదుపరి దశ లెవెల్ 2 కి ఎంపికయ్యారు. కూల్ పాఠశాల కరస్పాండెంట్ ఏ శ్రీనివాస్, ఐఐటి అకాడమిక్ డైరెక్టర్ ఏ రాంప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలలో అందిస్తున్న ఐఐటి/నీట్ శిక్షణ వల్లే విద్యార్థులు ఇలాంటి పోటీ పరీక్షల్లో ప్రథమ స్థానములో నిలుస్తున్నారని తెలిపారు.

# తలుపులమ్మ అన్నసమారాధనకు లక్ష 25వేలు విరాళం

## ఉగాదికి కోరుకొండలో ప్రతిగడపకు పట్టుచీర : కంబాల



**కోరుకొండ, విశ్వం వాయస్ న్యూస్ :** కోరుకొండ దేవుని కొన్నేరు వద్ద ఉన్న మాతృశ్రీ తలుపులమ్మ తల్లి జాతర మహోత్సవం ఘనంగా ముగిసింది. బుధవారం విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు,బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు మాతృశ్రీ తలుపులమ్మ తల్లిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు తీన్మార్ డప్పులతో, మహిళలు హరతులు పట్టి, పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం కంబాల తలుపులమ్మ తల్లి అన్నసమారాధనకు లక్ష 25వేలు రూపాయలు విరాళాన్ని ఆలయ కమిటీసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కంబాల మాట్లాడుతూ కోరుకొండ గ్రామంలో ఉగాదిని పురస్కరించుకుని ప్రతి గడపకు కులమతాలకు పార్టీలకు అతీతంగా పట్టుచీర అందించే కార్యక్రమం నిర్వహిస్తానన్నారు. రాజానగరం, జగ్గంపేట, రంపచోడవరం నియోజకవర్గం ఎటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించిన అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ప్రతి ఒక్కరు హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేస్తూ, భారతీయ జనతాపార్టీకి మద్దతు పలకాలన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కంబాలకు పూలమాలలు వేసి సాల్వాల్తో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, ఆలయ కమిటీసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### క్యాన్సర్ చికిత్సలో

# కోతలు లేవు, నొప్పి లేదు..

## ఢిల్లీ వైద్యుల 'అద్భుతం'.. క్రయోఅబ్లేషన్ అంటే ఏంటీ?



ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. క్యాన్సర్ గురించి ప్రస్తావించగానే ప్రజలు చికిత్స పట్ల భయపడుతున్నారు. శస్త్రచికిత్స, కీమోథెరపీ, దీర్ఘకాలిక చికిత్స గురించి ఆలోచించడం వల్ల రోగులు మానసికంగా బలహీనపడతారు. అయితే, వైద్య శాస్త్రం ఇప్పుడు చికిత్సను చాలా సులభతరం చేసింది. ఢిల్లీలోని ఇంద్రప్రస్థ అపోలో ఆసుపత్రి వైద్యులు క్రయోఅబ్లేషన్ అనే కొత్త టెక్నిక్ ప్రవేశపెట్టారు. ప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. క్యాన్సర్ గురించి ప్రస్తావించగానే ప్రజలు చికిత్స పట్ల భయపడుతున్నారు. శస్త్రచికిత్స, కీమోథెరపీ, దీర్ఘకాలిక చికిత్స గురించి ఆలోచించడం వల్ల రోగులు మానసికంగా బలహీనపడతారు. అయితే, వైద్య శాస్త్రం ఇప్పుడు చికిత్సను చాలా సులభతరం చేసింది. ఢిల్లీలోని ఇంద్రప్రస్థ అపోలో ఆసుపత్రి వైద్యులు క్రయోఅబ్లేషన్ అనే కొత్త టెక్నిక్ ఉపయోగించి శస్త్రచికిత్స లేకుండానే రొమ్ము క్యాన్సర్‌కు విజయవంతంగా చికిత్స చేశారు. క్రయోఅబ్లేషన్ క్యాన్సర్‌ను చాలా తక్కువ ఉష్ణోగ్రతల వద్ద గడ్డకట్టడం ద్వారా నాశనం చేస్తుంది. ముఖ్యంగా, దీనికి అనస్థీషియా లేదా దీర్ఘకాలిక ఆసుపత్రిలో చేరాల్సిన అవసరం లేదు. శస్త్రచికిత్సకు సరిపోని రోగులకు ఈ చికిత్స చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ టెక్నిక్ గురించి మరింత తెలుసుకుందాం.

**అసలేం జరిగింది..**

77 ఏళ్ల వృద్ధురాలు రొమ్ము క్యాన్సర్?తో ఇంద్రప్రస్థ అపోలో ఆసుపత్రికి వచ్చింది. ఆమె వయస్సు పెరగడంతో పాటు, ఆమెకు తీవ్రమైన గుండె సంబంధిత వ్యాధి కూడా ఉంది. జనరల్ అనస్థీషియా తీసుకుని శస్త్రచికిత్స చేయించుకోవడం ప్రాణాంతకం కావచ్చని వైద్యులు భావించారు. క్యాన్సర్‌కు ప్రమాదం లేకుండా చికిత్స చేయడం వైద్యులు సవాలును ఎదుర్కొన్నారు. ఆమెను పరీక్షించిన తర్వాత, కణితి పరిమాణం దాదాపు 1.5 సెంటీమీటర్లుగా ఉన్నట్లు గుర్తించారు. రోగి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, వైద్యుల బృందం సాంప్రదాయ శస్త్రచికిత్సకు బదులుగా ఆధునిక క్రయోఅబ్లేషన్ పద్ధతిని అనుసరించాలని నిర్ణయించుకుంది. ఉత్తర భారతదేశంలో ఈ పద్ధతిని ఉపయోగించి రొమ్ము క్యాన్సర్ చికిత్సలో ఇది మొదటి విజయవంతమైన కేసు అని అపోలో వైద్యులు తెలిపారు. ఇది వృద్ధులు, తీవ్ర అనారోగ్య రోగులకు చికిత్స కోసం కొత్త మార్గాన్ని తెరుస్తుంది.

**క్రయోఅబ్లేషన్ అంటే ఏమిటి?**

అపోలో హాస్పిటల్స్‌లో లీడ్ బ్రెస్ట్ ఇమేజింగ్ స్పెషలిస్ట్ డాక్టర్ శైలి శర్మ ఇందుకు సంబంధించి పూర్తి వివరాలను వెల్లడించారు. క్రయోఅబ్లేషన్ అనేది ఒక ఆధునిక, సరళమైన చికిత్సా సాంకేతికత. ఇది పెద్ద శస్త్రచికిత్స లేకుండానే తీవ్రమైన మంచుగడ్డలతో క్యాన్సర్ కణాలను నాశనం చేస్తుంది. ఈ ప్రక్రియలో మొదట అల్ట్రాసౌండ్ లేదా జు స్కాన్‌లను ఉపయోగించి కణితి ఖచ్చితమైన స్థానాన్ని గుర్తించడం జరుగుతుంది. తరువాత ప్రోబ్ అని పిలువబడే ఒక సన్నని, బోలు సూదిని కణితిలోకి చొప్పిస్తారు. ద్రవ నత్రజని వంటి అత్యంత చల్లని వాయువును ఈ ప్రోబ్ ద్వారా పంపుతారు. ఈ టెక్నిక్ ఫ్రీజ్-థా-ఫ్రీజ్ సైకిల్?పై పనిచేస్తుంది. ఇక్కడ కణితిని మొదట స్తంభింపజేసి, తరువాత క్లుప్తంగా గది ఉష్ణోగ్రతకు తీసుకువచ్చి, ఆపై తిరిగి స్తంభింపజేస్తారు. ఇది మైనస్ 170 డిగ్రీల సెల్సియస్ వరకు చల్లని ఉష్ణోగ్రతను సృష్టిస్తుంది. తీవ్రమైన చలి క్యాన్సర్ కణాలను విచ్ఛిన్నం చేసి తక్షణమే చనిపోయేలా చేస్తుంది. అప్పుడు శరీర రోగనిరోధక వ్యవస్థ ఈ చనిపోయిన కణాలను తొలగిస్తుంది.

**30 నిమిషాల్లో చికిత్స - అదే రోజు డిశ్చార్జ్**

ఈ టెక్నిక్ అతి ముఖ్యమైన ప్రయోజనం ఏమిటంటే రోగిని ఆసుపత్రిలో చేర్చాల్సిన అవసరం లేదని డాక్టర్ శైలి శర్మ వివరించారు. మొత్తం ప్రక్రియ స్థానిక అనస్థీషియా కింద జరుగుతుంది. రోగి స్పృహలో ఉంటారు. ఎక్కువ నొప్పిని అనుభవించడు. ఎటువంటి కుట్లు అవసరం లేదు. ప్రోబ్‌ను ఒకే చిన్న కోత ద్వారా చొప్పించడం జరుగుతుంది. మొత్తం ప్రక్రియ దాదాపు 30 నిమిషాలు పడుతుంది. చికిత్స తర్వాత కొన్ని గంటల్లోనే రోగులు ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అవుతారు. శారీరక, మానసిక ఒత్తిడి రెండూ తగ్గుతాయని డాక్టర్ శైలి శర్మ వెల్లడించారు.

**వృద్ధ రోగులకు ఒక వరం**

ముఖ్యంగా వయస్సు లేదా ఇతర తీవ్రమైన అనారోగ్యాల కారణంగా శస్త్రచికిత్స చేయించుకోలేని రోగులకు క్రయోఅబ్లేషన్ టెక్నాలజీ ఒక వరంలా నిరూపితమైంది. భారతదేశంలో ప్రతి సంవత్సరం పెద్ద సంఖ్యలో వృద్ధ మహిళలు రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. కానీ చాలామంది శస్త్రచికిత్సకు నోచుకోలేక ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అటువంటి పరిస్థితిలో, ఈ సాంకేతికత సురక్షితమైన, ప్రభావవంతమైన ప్రత్యామ్నాయంగా ఉద్భవించింది. ఈ విజయం భారతదేశంలో క్యాన్సర్ చికిత్స కోసం ప్రపంచ స్థాయి సౌకర్యాలు ఇప్పుడు అందుబాటులో ఉన్నాయని రుజువు చేసింది. భవిష్యత్తులో అనేక ప్రాణాలను రక్షించడంలో ఈ సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని నిరూపిస్తుంది.

# భారత్‌ను తక్కువ అంచనా వేయకండి..

## అన్ని రంగాలలో ఎఐ అద్భుతమైన పురోగతి: అశ్విని వైష్ణవ్




భారతదేశం పూర్తి కృత్రిమ మేధస్సు పర్యావరణ వ్యవస్థపై పనిచేస్తోందని కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రముఖ దేశాలలో ఒకటిగా ఉందని ఆయన అన్నారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో జరిగిన చర్చ సందర్భంగా, ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జివా ఎఐ కోసం దేశాల సంసిద్ధత, కొత్త సూచికను విడుదల చేశారు. భారతదేశం పూర్తి కృత్రిమ మేధస్సుపర్యావరణ వ్యవస్థపై పనిచేస్తోందని కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రముఖ దేశాలలో ఒకటిగా ఉందని ఆయన అన్నారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం (ఔజుఖీ)లో జరిగిన చర్చ సందర్భంగా, ఐఎంఎఫ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రిస్టాలినా జార్జివా ఎఐ కోసం దేశాల సంసిద్ధత, కొత్త సూచికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రపంచ దేశాలను మూడు వర్గాలుగా విభజించారు. పరివర్తనకు నాయకత్వం వహించేవి, కేవలం గమనిస్తున్నవి. పరివర్తన గురించి తెలియనివి. ఖూ, డెన్మార్క్, సింగపూర్ ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉండగా, సౌదీ అరేబియా వంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్లతో పాటు భారతదేశం రెండవ స్థానంలో నిలిచింది. ఐటీ రంగంలో భారతదేశంలో పెరుగుతున్న పెట్టుబడులను ప్రశంసించినప్పటికీ, దానిని అగ్ర సమూహంలో చేర్చలేదు. అయితే సందర్భంగా కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఐఎంఎఫ్ ర్యాంకింగ్స్‌ను పూర్తిగా తిరస్కరించారు. భారతదేశం రెండవది కాదని, మొదటి గ్రూపులోనే ఉందని ఆయన నమ్మకంగా పేర్కొన్నారు. ఎఐ ప్రపంచంలో అగ్రగామి దేశాలలో భారతదేశం మొదటి గ్రూపులో ఉందని, భారత దేశాన్ని తక్కువ అంచనా వేయకూడదని వైష్ణవ్ స్పష్టం చేశారు. భారతదేశ వ్యూహాన్ని వివరిస్తూ, దేశం ఐదు ప్రధాన ఎఐ నిర్మాణ పొరలపై ఏకకాలంలో పనిచేస్తోందని మంత్రి అన్నారు. అప్లికేషన్, మోడల్, చిప్, మౌలిక సదుపాయాలు, శక్తి. ఈ అన్ని రంగాలలో భారతదేశం అద్భుతమైన పురోగతిని సాధిస్తోందని, ఇది కేవలం ఒక స్థాయికి పరిమితం కాదని ఆయన అన్నారు. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా అభివర్ణించిన వైష్ణవ్, మన ఎఐ సామర్థ్యాలు దేశ ఆర్థిక భవిష్యత్తును మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. భారీ మోడల్స్ కాదు, టెక్నాలజీ ఆచరణాత్మక వైపు పరుగెడుతోందన్నారు కేంద్ర మంత్రి. భారతదేశం నిజమైన ప్రయోజనం ఎఐ సరైన ఉపయోగంలో ఉందని అశ్విని వైష్ణవ్ అన్నారు. పెద్ద ఎఐ మోడల్?లను నిర్మించడం ద్వారా లాభాలు సాధ్యం కాదని, వ్యాపార, రోజువారీ సమస్యలను పరిష్కరించడానికి వాటిని వర్తింపజేయడం ద్వారా మాత్రమే సాధించవచ్చని ఆయన స్పష్టం చేశారు. వ్యవసాయం, ఆరోగ్యం, విద్య వంటి రంగాలలో ఉత్పాదకతను పెంచడానికి ఇప్పటికే అమలు అవుతున్న 20 నుండి 50 బిలియన్ పారామితులతో కూడిన తెలివైన నమూనాల సమగ్ర సూట్‌ను భారతదేశం అభివృద్ధి చేస్తోందని కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు. ఎఐ అడిగినప్పుడు దురుసుగా, తీపిగా కాకుండా ఖచ్చితమైన సమాధానాలను ఇస్తుంది. చాట్ జిపిటి భారతదేశం తన స్వంత మార్గాన్ని ఏర్పరుచుకుంటుందని బహిర్గతం చేస్తుంది. స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం నుండి డేటాను ప్రస్తావిస్తూ కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఐఎంఎఫ్ మూల్యాంకన పద్ధతులను ప్రశ్నించారు. భారతదేశం ఇతరులను అనుసరించడం కంటే ఎఐ రంగంలో తన స్వంత స్వతంత్ర మార్గాన్ని ఏర్పరుచుకుంటోందని అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఎఐ వ్యాప్తిలో భారతదేశం ప్రపంచంలో మూడవ స్థానంలో ఉందని, ఎఐ ప్రతిభ పరంగా రెండవ స్థానంలో ఉందని ఆయన పేర్కొన్నారు. వచ్చే నెలలో భారతదేశంలో ఒక ప్రధాన ఎఐ శిఖరాగ్ర సమావేశం జరగనుంది. ఇక్కడ భారతదేశం ఎఐ రంగంలో సమగ్ర, సురక్షితమైన సాంకేతికతలను ప్రదర్శిస్తుంది. భారతదేశం, అమెరికా - చైనా కంటే వెనుకబడి ఉండటానికి బదులుగా, ప్రపంచ ఎఐ చర్చలో కొత్త శక్తిగా ఎదగడానికి సిద్ధంగా ఉందని స్పష్టమైన సంకేతం ఇచ్చారు కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్.

### హైదరాబాద్‌లో ఖూ కాన్సుల్ జనరల్‌తో

# డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ దౌత్య సమావేశం..



హైదరాబాద్‌లో కజకిస్తాన్ రిపబ్లిక్ కాన్సుల్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్.. అమెరికా కాన్సుల్ జనరల్‌తో దౌత్యపరమైన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చలు జరిపారు. ఈ సమావేశం యునైటెడ్ స్టేట్స్, భారత్, కజకిస్తాన్ మధ్య.. కజకిస్తాన్ రిపబ్లిక్ కాన్సుల్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ అమెరికా కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్‌తో హైదరాబాద్‌లో దౌత్యపరమైన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ ఖాన్ ఇటీవల జరిపిన అమెరికా పర్యటన గురించి ఆమెకు వివరించారు. అమెరికా, భారత్, కజకిస్తాన్ రిపబ్లిక్‌లతో దౌత్య సంబంధాలు, సంభావ్య సహకార ప్రాజెక్టుల గురించి చర్చించారు. సమ్మిళిత వృద్ధి, ఆవిష్కరణ-ఆధారిత అభివృద్ధి కోసం ఉమ్మడి భాగస్వామ్య ప్రాధాన్యతలకు అనుగుణంగా స్థిరమైన అభివృద్ధి, పెట్టుబడి సులభతరం చేయడం, సాంకేతిక సహకారం (టెక్నాలజీ కొలాబరేషన్), ఆర్థిక దౌత్యం వంటి రంగాలలో సహకారాన్ని బలోపేతం చేయడం వంటి అంశాలపై చర్చలు సాగాయి. ఈ సందర్భంగా అట్లాంటాలో జరిగిన తెలంగాణ కనెక్ట్స్ ఖూూ సమ్మిట్‌ను డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ హైలెట్ చేశారు. తెలంగాణ, యునైటెడ్ స్టేట్స్ మధ్య ఆర్థిక, సాంకేతిక, ఆవిష్కరణ-నేతృత్వంలోని భాగస్వామ్యాలను బలోపేతం చేయడంలో వ్యూహాత్మక ప్రాముఖ్యతను వివరించారు. వాణిజ్యం, పెట్టుబడి, స్టార్ట్-అప్ ఎకోసిస్టమ్స్, సంస్థాగత సహకారాన్ని ప్రోత్సహించడంలో సమ్మిట్ పాత్రను ఆయన నొక్కి చెప్పారు. ఇక ఈ చర్చలను అమెరికా కాన్సుల్ లారా విలియమ్స్ స్వాగతించారు. యునైటెడ్ స్టేట్స్, భారత్, కజకిస్తాన్ మధ్య సాగిన ఈ చర్చలు త్రైపాక్షిక సంబంధాలు బలోపేతం చేయడానికి, పరస్పర ప్రయోజనకరమైన భాగస్వామ్యాలను ముందుకు తీసుకెళ్లడానికి ఉమ్మడి నిబద్ధతను ప్రతిబింబిస్తుందని అన్నారు. వ్యాపారం, పెట్టుబడి, సాంకేతిక మార్పిడి, దీర్ఘకాలిక వ్యూహాత్మక సహకారాన్ని పెంపొందించడంలో నిరంతర దౌత్యపరమైన సహకారం, ప్రాముఖ్యతను కొనసాగిసామని మూడు దేశాలు ఈ సమావేశంలో పునరుద్ఘాటించాయి.

# ఇంత సైకోగాడివి ఏందిరా..!

## పేర్లు నచ్చలేదని ఇద్దరు మహిళలపై ఇంత దారుణమా..!



ఇటీవల గోవాలో ఇద్దరు రష్యన్ మహిళల హత్య ఘటన సంచలనం స?ృష్టించింది. ఇద్దరూ ఒకే విధంగా హత్యకు గురయ్యారు. తాజాగా పోలీసుల విచారణలో ఆ మహిళలను చంపడానికి గల షాకింగ్ కారణాలు వెల్లడయ్యాయి. ఇద్దరు మహిళలను ఒక రష్యన్ వ్యక్తి హతమార్చినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు వారి పేర్లు తనకు నచ్చకపోవడంతో వారిని చంపానని చెప్పాడు. ఇటీవల గోవాలో ఇద్దరు రష్యన్ మహిళల హత్య ఘటన సంచలనం సృష్టించింది. ఇద్దరూ ఒకే విధంగా హత్యకు గురయ్యారు. తాజాగా పోలీసుల విచారణలో ఆ మహిళలను చంపడానికి గల షాకింగ్ కారణాలు వెల్లడయ్యాయి. ఇద్దరు మహిళలను ఒక రష్యన్ వ్యక్తి హతమార్చినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు వారి పేర్లు తనకు నచ్చకపోవడంతో వారిని చంపానని చెప్పాడు. అది తన తల్లి పేరు అని, చిన్నప్పుడు ఆమెను నిర్లక్ష్యం చేశానని అతను వెల్లడించాడు. ఈ హత్యలకు పాల్పడినందుకు పోలీసులు రష్యాకు చెందిన ఒక యువకుడిని అరెస్టు చేశారు. విచారణలో అతను నేరం అంగీకరించాడు. విచారణలో, అతను పోలీసులకు అనేక సంచలన విషయాలను చెప్పాడు. అయితే, ఈ రెండు హత్యలకు అసలు ఉద్దేశ్యం ఇది కాదని పోలీసులు స్పష్టం చేశారు. ఇద్దరు మహిళల హత్య కేసులో నిందితుడు అలెక్సీ లియోనోవ్‌ను అరెస్టు చేశారు. ఆ మహిళల పేర్లు ఎలెనా కస్తనోవా, ఎలెనా వనీవాగా గుర్తించారు. ఆ యువకుడు ఇద్దరు మహిళలకు సన్నిహిత స్నేహితుడని పోలీసులు భావిస్తున్నారు. ఈ కేసు ఆర్థిక వివాదం, వ్యక్తిగత సంబంధానికి సంబంధించినదిగా కనిపిస్తోందని పోలీసులు చెబుతున్నారు. హత్య కేసు దర్యాప్తులో నిందితుడు మానసిక రోగి అని తేలింది. అతను గతంలో చాలా మందిని చంపినట్లు పోలీసులు చెబుతున్నారు. అయితే, పోలీసులు అతని వాంగ్మూలాలను పరిశీలించినప్పుడు పోలీసులు కీలక సమాచారాన్ని రాబట్టారు. ఆ యువకుడు గతంలో ఒక విదేశీ మహిళను కూడా చంపినట్లు పేర్కొన్నాడు. అయితే, ఆ మహిళ ఇంకా బతికే ఉందని, భారతదేశం విడిచి వెళ్లిపోయిందని దర్యాప్తులో తేలింది. నాలుగు రోజుల క్రితం గోవాలో ఎలెనా కస్తానోవా (37), ఎలెనా వనేవా (37) అనే ఇద్దరు మహిళలు హత్యకు గురయ్యారు. ఇద్దరు మహిళలను ఒకే తరహాలో హత్య చేశారు. వారి చేతులు వెనుకకు కట్టివేసి, గొంతులు కోసిశారు. నిందితుడు ఇద్దరు మహిళలతో సంబంధం కలిగి ఉన్నాడని పోలీసులు తెలిపారు.

# తమిళనాడులో మరో రాజకీయ సంచలనం..


## ఎన్‌డిఎలోకి తిరిగి వచ్చిన దినకరన్..!

తమిళనాడు రాజకీయాల్లో ఒక ముఖ్యమైన పరిణామం చోటు చేసుకుంది. అమ్మ మక్కల్ మున్నేట్ర కజగం చీఫ్ టిటివి దినకరన్ అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని నెలల ముందు చీణూ కూటమిలోకి తిరిగి వచ్చారు. దినకరన్ గతంలో ఎన్‌డిఎలో భాగంగా ఉన్నాడు. కానీ ఎఐఎడిఎంకె నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి పళనిస్వామిపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ కూటమి నుండి వైదొలిగాడు. తమిళనాడు రాజకీయాల్లో ఒక ముఖ్యమైన పరిణామం చోటు చేసుకుంది. అమ్మ మక్కల్ మున్నేట్ర కజగం చీఫ్ టిటివి దినకరన్ అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని నెలల ముందు చీణూ కూటమిలోకి తిరిగి వచ్చారు. దినకరన్ గతంలో చీణూలో భాగంగా ఉన్నాడు. కానీ ఎఐఎడిఎంకె నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి పళనిస్వామిపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ కూటమి నుండి వైదొలిగాడు. తాజాగా మరోసారి కూటమిలో చేరుతున్నట్లు ప్రకటించడంతో తమిళ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎన్డీఏలో చేరిన తర్వాత మీడియాతో మాట్లాడిన టీటీవీ దినకరన్, రాజీపడేవారు ఎప్పుడూ ఓడిపోరంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీనిని కొత్త ఆరంభంగా అభివర్ణించిన ఆయన, "అమ్మ" (జె. జయలలిత) నిజమైన మద్దతుదారులందరూ తమిళనాడులో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఏకమవుతారని అన్నారు. దినకరన్ సెప్టెంబర్ 2024లో చీణూ నుండి దూరమయ్యారు. ఆ సమయంలో, అతను ఎఐఎడిఎంకె చీఫ్ పళనిస్వామిని అహంకారిగా ఆరోపించారు. అతని నాయకత్వాన్ని వ్యతిరేకించారు. చీణూ నుండి విడిపోయిన తరువాత, దినకరన్ నటుడు విజయ్ పార్టీ అయిన తమిళనాడు వెట్రి కజగం తో పొత్తుకు గల అవకాశాలను కూడా అన్వేషించారు. కానీ రెండు వర్గాలు ఒక ఒప్పందానికి రాలేకపోయాయి. చివరికి ఇటీవల దినకరన్ ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆయనను తిరిగి ఎన్డీఏలో చేరాలని ఆహ్వానించినట్లు సమాచారం. ఎన్డీఏ గూటికి తిరిగి వచ్చిన తర్వాత, దినకరన్ చెన్నై సమీపంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బహిరంగ సభలో పాల్గొనే అవకాశం ఉంది. ఈ కార్యక్రమంలో అన్నాడీఎంకే నాయకుడు ఇ. పళనిస్వామి సహా పలువురు ప్రముఖ ఎన్డీఏ నాయకులు పాల్గొంటారు. దినకరన్, మరో సీనియర్ ఎఐఎడిఎంకె నాయకుడు పన్నీర్ సెల్వం ఇద్దరూ దక్షిణ తమిళనాడులోని ప్రభావవంతమైన తేవర్ సామాజిక వర్గానికి చెందినవారు. దినకరన్ తిరిగి రావడం వల్ల ఆ సంఘం ఓటు ఏకీకృతం అవుతుందని భారతీయ జనతా పార్టీ భావిస్తోంది. మరోవైపు, పన్నీర్ సెల్వం తిరిగి రావడం గురించి పరిస్థితి అస్పష్టంగానే ఉంది. ఎందుకంటే ఆయనకు దగ్గరగా ఉన్న అనేక మంది నాయకులు ఇతర పార్టీల్లోకి ఫిరాయించారు.



# బిజినెస్ వాయిస్

## పసిడి ప్రియులకు
# దిమ్మతిరిగే షాక్..
### 4 గంటల్లోనే రికార్డ్ స్థాయికి బంగారం, వెండి ధరలు.. తులం ఎంతంటే?



పసిడి ప్రియులకు బంగారు ధరలు షాకిచ్చాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా బంగారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. కేవలం కొన్ని గంటల్లోనే తులం బంగారంపై ఏకంగా రూ. 5000 వరకు పెరిగింది. దీంతో ప్రస్తుతం తులం బంగారం ధర హాల్ టైం హైకి చేరి రూ.1,54,800 వద్ద స్థిరపడింది. కొనుగోలు దారులకు బంగారం, వెండి ధరలు అందని ద్రాక్షలా మారుతున్నాయి. రోజురోజుకూ ఈ రెండు లోహాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. బుధవారం ఏకంగా కొన్ని గంటల్లోనే బంగారంపై రూ.5000 వేలు పెరిగింది. దీంతో బంగారం ఆల్టైం రికార్డ్ ధరకు చేరుకుంది. కాబట్టి ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల సహా దేశీయ మార్కెట్?లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. బుధవారం బంగారం ధరలు భారీగా పెరిగాయి. ఉదయం 6 గంటల నుంచి కేవలం 10 గంటల మధ్యలో బంగారం ధరల్లో భారీ మార్పులు వచ్చాయి. హైదరాబాద్?లో ఉదయం 6 గంటలకు 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,49,790గా ఉండగా దీనిపై రూ. 5000లకుపై పెరిగి ప్రస్తుతం 1,54,800 చేరుకుంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.4,600 పెరిగి ప్రస్తుతం 1,41,900 వద్ద స్థిరపడింది. ఇక విజయవాడ, విశాఖ పట్నంలో సైతం ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఇక్కడ 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర ప్రస్తుతం రూ. 1,54,800 కొనసాగుతుండగా ఉదయం ఈ ధర రూ.1,49,790గా ఉంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర ప్రస్తుతం రూ. 1,41,900గా ఉండగా ఈ ధర ఉదయం రూ. .1,37,310గా ఉంది. ఇక దేశ వ్యాప్తంగా ప్రధాన నగరాల్లో బంగారం ధరలు చూసుసుకుంటే.. కేరళ, కోల్కతా, బెంగళూరు, పూణె, ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,54,800 ఉంది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర ప్రస్తుతం రూ. 1,41,900 వద్ద స్థిరపడింది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం రూ.1,54,950గా ఉండగా చెన్నైలో తులం బంగారం ధర రూ.1,55,450 వద్ద స్థిరపడింది. ఇక వెండి విషయానికి వస్తే ఇది.. బంగారం కంటే వేగంగా పరుగులు పెడుతుంది. ప్రస్తుతం మార్కెట్లో కేజీ వెండి ధర హైల్ టైం రికార్డ్ స్థాయి చేరి రూ.3,25,000 వద్ద స్థరపడింది. కేవలం 4 గంటల్లోనే కేజీ వెండిపై రూ.5000 పెరిగింది. ప్రస్తుతం హైదరాబాద్లో కేజీ వెండి ధర చూసుకుంటే రూ.3,40,000గా ఉండగా, ఢిల్లీ, ముంబై, బెంగళూరులో ఈ ధర రూ.3,25,000 వద్ద కొనసాగుతుంది.

# అంతటా ఊచకోతే..
### ఆ ఒక్క కారణంతో కుప్పకూలుతున్న స్టాక్ మార్కెట్లు.. రూటు మార్చిన ఇన్వెస్టర్లు..



గ్లోబల్ మార్కెట్స్ గూబగుయ్యిమనేలా రీసౌండ్ చేస్తున్నాయి. మన దేశీయ మార్కెట్లు కూడా ఇన్వెస్టర్లకు చుక్కలు చూపిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయాలతో గత మూడురోజుల నుంచి మార్కెట్లలో ఊచకోత కంటిన్యూ అవుతోంది. నిన్నటితో పోల్చితే ఇవాళ స్టాక్ మార్కెట్లు కాస్త కోలుకున్నా, పతనం మాత్రం కొనసాగుతోంది. ఇవాళ సెన్సెక్స్ 270పాయింట్లు, నిఫ్టీ 75పాయింట్లు నష్టంతో క్లోజ్ అయ్యాయి. గ్లోబల్ మార్కెట్స్ గూబగుయ్యిమనేలా రీసౌండ్ చేస్తున్నాయి. మన దేశీయ మార్కెట్లు కూడా ఇన్వెస్టర్లకు చుక్కలు చూపిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయాలతో గత మూడురోజుల నుంచి మార్కెట్లలో ఊచకోత కంటిన్యూ అవుతోంది. నిన్నటితో పోల్చితే ఇవాళ స్టాక్ మార్కెట్లు కాస్త కోలుకున్నా, పతనం మాత్రం కొనసాగుతోంది. ఇవాళ సెన్సెక్స్ 270పాయింట్లు, నిఫ్టీ 75పాయింట్లు నష్టంతో క్లోజ్ అయ్యాయి. ఎందుకిలా జరుగుతోంది..అంటే అందరి వేళ్లూ ఒక్కరినే చూపిస్తున్నాయి. ఆ ఒక్కడు అమెరికా అధ్యక్షుడు ట్రంప్..


స్టాక్ మార్కెట్ల ఈ పతనానికి ప్రధాన కారణం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న ఆర్థిక నిర్ణయాలే అంటున్నారు నిపుణలు. టారిఫ్?ల పెంపు, వాణిజ్య యుద్ధాల హెచ్చరికలు.. ప్రపంచవ్యాప్తంగా ఇన్వెస్టర్లలో భయాన్ని పెంచుతున్నాయి. అమెరికా-చైనా, అమెరికా-యూరప్ మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు మళ్లీ పెరిగే సంకేతాలు కనిపిస్తున్నాయి. దీంతో గ్లోబల్ మార్కెట్లు రిస్క్ తీసుకునే ధైర్యం చేయడంలేదు. మరోవైపు అమెరికాలో వడ్డీ రేట్లపై అనిశ్చితి కొనసాగుతోంది. ఫెడ్ రేట్లు తగ్గిస్తుందా లేదా అన్న క్లారిటీ లేకపోవడంతో పెట్టుబడులు ఈక్విటీల నుంచి బయటకు వెళు న్నాయి. మార్కెట్ల పతనానికి మరో కారణం, బంగారం వెండి ధరలు అమాంతం పెరగడం. స్టాక్ మార్కెట్లలో రిస్క్ పెరిగిందన్న భావనతో ఇన్వెస్టర్లు సేఫ్ అస్సెట్స్వైపు మొగ్గుచూపుతున్నారు. ఇన్వెస్టర్లు స్టాక్ మార్కెట్ల నుంచి డబ్బు తీసి, బంగారం, వెండి వంటి భద్రమైన పెట్టుబడుల్లోకి మళ్లిస్తున్నారు. ఇది స్పష్టంగా మెటల్ మార్కెట్లలో కనిపిస్తోంది. దీంతో బంగారం, వెండి రేట్లు భారీగా పెరుగుతున్నాయి.. మరోవైపు మన రూపాయి ఆల్?టైమ్ కనిష్టానికి పతనమైంది. డాలర్?తో రూపాయి మారకం విలువ 91రూపాయల70పైసలకు పడిపోయింది. గ్లోబల్ అనిశ్చితితో పాటు ట్రంప్ నిర్ణయాల షాక్తో ఫారెక్స్ మార్కెట్లో రూపాయి పతనం కొనసాగుతోంది. స్టాక్ మార్కెట్ల నష్టాలు, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, బంగారం డాలర్ వైపు ఇన్వెస్టర్లు మొగ్గు చూపడంతో రూపాయి విలువ మరింత పడిపోయింది. అయితే.. ఇప్పుడు ఇలా ఉన్నా.. మున్ముందు పరిస్థితి అనుకూలంగా ఉండే అవకాశం ఉందని పేర్కొంటున్నారు మార్కెట్ నిపుణులు.. కొంతకాలం తటస్థంగా కొనసాగే అవకాశం ఉందని.. లాంగ్ టర్మ్ ఇన్వెస్టర్లు భయపడకుండా ఇన్వెస్ట్మెంట్లను కంటిన్యూ చేయాలని సూచిస్తున్నారు. మొత్తానికి ట్రంప్ నిర్ణయాలతో ప్రపంచ మార్కెట్లన్నీ కుదేలవుతుండటం చర్చనీయాంశంగా మారింది.

# ఇక భారతదేశంలో వన్ప్లస్ మొబైళ్లు కనుమరుగవుతాయా?

గత కొన్ని రోజులుగా వన్ప్లస్కు సంబంధించిన అంశాలు ఇంటర్నెట్లో చక్కర్లు కొడుతున్నాయి. వన్ ప్లస్ భారతదేశంలో కనుమరుగు కానుందని వైరల్ అవుతుంది. అయితే దీనిపై వస్తున్న వార్తలను వన్ప్లస్ అధికారికంగా స్పందించింది. ఈ వార్తల గురించి వన్ప్లస్ ఇండియా సిఇవో రాబిన్ లియు.. గత కొన్ని రోజులుగా వన్ప్లస్కు సంబంధించిన అంశాలు ఇంటర్నెట్లో చాలా చర్చనీయాంశాలుగా మారాయి. భారతదేశంలో తన కార్యకలాపాలను మూసివేస్తున్నారనే వార్తలను వన్ప్లస్ అధికారికంగా తోసిపుచ్చింది. ఈ వాదనలలో ఎలాంటి లేదని పేర్కొంది. జనవరి 21 విడుదల చేసిన ఒక ప్రకటనలో దేశంలో తన వ్యాపార విధులు ప్రభావితం కాలేదని, అలాగే యథావిధిగా కొనసాగుతున్నాయని కంపెనీ పునరుద్ఘాటించింది. భారత మార్కెట్ నుండి బ్రాండ్ నిష్క్రమించే అవకాశం గురించి సోషల్ మీడియా ఊహాగానాల వస్తుండటంతో ఈ క్లారిటీ ఇచ్చింది. వన్ప్లస్ ఇండియా సిఇవో రాబిన్ లియు, (గతంలో ట్విట్టర్)లో పోస్ట్ ద్వారా తప్పుడు సమాచారాన్ని నేరుగా ప్రస్తావించారు. కంపెనీ సాధారణంగానే పనిచేస్తోందని ఆయన అన్నారు. "వన్ప్లస్ ఇండియా, దాని కార్యకలాపాల గురించి వ్యాపించిన కొన్ని తప్పుడు సమాచారాన్ని నేను పరిష్కరించాలనుకున్నాను. మేము యథావిధిగా పనిచేస్తున్నాము.. ఎప్పుడు కూడా అలానే కొనసాగిస్తాము అని అన్నారు. వన్ప్లస్ ఇండియా సిఇవో రాబిన్ లియు కూడా కస్టమర్లు, భాగస్వాములు, వాటాదారులు ఖచ్చితమైన సమాచారం కోసం అధికారిక కమ్యూనికేషన్ మార్గాలపై మాత్రమే ఆధారపడాలని కోరారు. అనవసరమైన ఆందోళన కలిగించే ఆధారాలు లేని వాదనలను పంచుకునే ముందు అన్ని వాటాదారులు అధికారిక సైట్ల నుండి వివరాలను ధృవీకరించాలని కంపెనీ సూచించింది.

**ఓప్పోలో వన్ప్లస్ విలీనం**

నివేదికల ప్రకారం.. ఓప్పో కంపెనీలో వన్ప్లస్ బ్రాండ్ విలీనం జరుగుతోంది. వన్ప్లస్లోని చాలా కీలక విభాగాలను ఓప్పో నియంత్రిస్తోంది. ప్రొడక్ట్ స్ట్రాటజీ, ఆర్అండ్డి, మార్కెటింగ్ నిర్ణయాలు ఓప్పో చేతిలో ఉన్నాయి. ఈ కారణాలతో




వన్ప్లస్ స్వతంత్ర బ్రాండ్గా ఇప్పుడు స్వేచ్ఛ తగ్గింది. వన్ప్లస్కు చెందిన చాలా టీమ్స్ ఇప్పుడు ఓప్పో మేనేజ్మెంట్ కింద పనిచేస్తున్నాయి. ప్రపంచ స్మార్ట్ఫోన్ పరిశ్రమలో గణనీయమైన వ్యూహాత్మక మార్పులు జరుగుతున్న సమయంలో ఇటీవలి స్పష్టత వచ్చింది. OnePlus 2013లో స్వతంత్ర సంస్థగా స్థాపించినప్పటికీ, ఇది చారిత్రాత్మకంగా బీబీకే ఎలక్ట్రానిక్స్ కింద భాగస్వామ్య సరఫరాలు, పెట్టుబడిదారుల ద్వారా OPPOతో లోతైన సంబంధాలను కొనసాగించింది. భారతదేశంలో OnePlus ఇప్పుడు విస్తృత OPPO పర్యావరణ వ్యవస్థలో ఒక ప్రత్యేక బ్రాండ్గా సమర్థవంతంగా పనిచేస్తుంది. ఓప్పోలో వన్ప్లస్ విలీనం విషయం తెలిసి వారంటీ, సాఫ్ట్వేర్ అప్డేట్స్ గురించి చాలా మంది ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతానికి ఉన్న యూజర్లకు ఎలాంటి రిస్క్ లేదు. వారంటీ, ఆఫ్టర్-సేల్స్ సర్వీసెస్ కొనసాగుతాయి. ఎక్సిస్టింగ్ డివైసెస్కు సాఫ్ట్వేర్ అప్డేట్స్ వస్తాయి. కొత్త వన్ప్లస్ స్మార్ట్ఫోన్లు ఇప్పటికీ డెవలప్ అవుతున్నాయి.

# సిల్వర్ మాయాజాలం..
### 20 రోజుల్లోనే ధనవంతులను చేసిన వెండి!

ఇటీవలి నెలల్లో రికార్డు స్థాయిలో లాభాలు సాధించిన తర్వాత వెండి ధరలు బలంగా ఉంటాయని భావిస్తున్నారు. అయితే అస్థిరత ఎక్కువగా ఉంటుంది. బలమైన డిమాండ్, సరఫరా పరిమితులు, ఇన్వెంటరీ పరిమితులు ధరలకు మద్దతు ఇస్తున్నాయి. ఈ వస్తువు చాలా అస్థిరంగా ఉంటుంది కాబట్టి, SIPలు లేదా పెరుగుతున్న పెట్టుబడుల ద్వారా వెండిలో పెట్టుబడి పెట్టాలని నివేదిక పెట్టుబడిదారులకు సలహా ఇస్తుంది.

వెండి ధర పరుగులు పెడుతోంది. ఇటీవల సిల్వర్ ETFలు అద్భుతమైన రాబడులను అందించాయి. ముఖ్యంగా 2026 ప్రారంభంలో వెండి ధరల పెరుగుదల వలన, కానీ ఇది పెట్టుబడికి సంబంధించినది. అందుకే లాభాలు, నష్టాలు రెండూ ఉంటాయి. సిల్వర్ ఋఖీలు అంటే భౌతిక వెండిని కొనుగోలు చేసి, దాని యూనిట్లను స్టాక్ ఎక్స్ఛేంజీలో అమ్మడం ద్వారా పెట్టుబడి పెట్టే మార్గం. ఇది భద్రత, నిల్వ సమస్యలను తగ్గిస్తుంది. అలాగే గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్లో డిమాండ్ పెరుగుదల వల్ల కూడా ధరలు పెరిగాయి. ఇది దీర్ఘకాలిక పెట్టుబడికి మంచి అవకాశం. కానీ అధిక అస్థిరతను కూడా గుర్తుంచుకోవాలి. ప్రస్తుతం కిలో వెండి ధర రూ.3,45,000 వద్ద ట్రేడవుతోంది. కమోడిటీ ఋఖీలు 2026 మొదటి 20 రోజుల్లో 25% కంటే ఎక్కువ రాబడిని అందించాయి. ఇప్పటికే పెట్టుబడి పెట్టిన పెట్టుబడిదారులు కొనసాగించవచ్చని, కొత్త పెట్టుబడిదారులు వెండిని కూడా తమ బహుళ-ఆస్తి పోర్ట్ఫోలియోలో భాగంగా చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

**సిల్వర్ ఇటిఎఫ్ అంటే ఏమిటి?**

వెండి ఋఖీ అనేది ఒక రకమైన కమోడిటీ ఆధారిత ఫండ్. పెట్టుబడిదారులు భౌతిక వెండిని కొనుగోలు చేయకుండా వెండిలో పెట్టుబడి పెట్టవచ్చు. వెండి ఋఖీలను స్టాక్ల మాదిరిగానే కొనుగోలు చేయవచ్చు. అమ్మవచ్చు. మీరు SIPల ద్వారా కూడా వాటిలో




పెట్టుబడి పెట్టవచ్చు.

**వెండికి భారీ డిమాండ్:**

ఛాయిస్ వెల్త్ పరిశోధన, ఉత్పత్తి విభాగాధిపతి అక్షత్ గార్గ్ ప్రకారం.. కొత్త పెట్టుబడిదారులు తమ మొత్తం పోర్ట్ఫోలియోలో వెండి ఋఖీలలో పెట్టుబడి పెట్టాలి. వెండికి బలమైన డిమాండ్, దాని నిర్మాణాత్మక కారకాల దృష్ట్యా, ఇప్పటికే ఉన్న పెట్టుబడిదారులు తమ పెట్టుబడుల నుండి ఇప్పుడే నిష్క్రమించకూడదని ఆయన చెబుతున్నారు. ధరలు తగ్గితే దానిని దీర్ఘకాలిక పెట్టుబడికి కొనుగోలు అవకాశంగా పరిగణించాలని కూడా ఆయన సూచిస్తున్నారు. గార్గ్ ప్రకారం.. బంగారం, వెండి రెండూ పెట్టుబడిదారులకు ముఖ్యమైనవి. ఎందుకంటే కేంద్ర బ్యాంకులు నిరంతరం కొనుగోళ్లు చేస్తున్నాయి. వడ్డీ రేట్లు తగ్గుతాయని భావిస్తున్నా. అలాగే వెండికి పారిశ్రామిక డిమాండ్ వేగంగా పెరుగుతోంది. ఈ సంవత్సరం మొత్తం 29 వెండి ఋఖీ-ఆధారిత నిధులలో 8 నిధులు 30% కంటే ఎక్కువ రాబడిని ఇచ్చాయి. టాటా సిల్వర్ ETF FoF ఇప్పటివరకు అత్యధికంగా 32.29% రాబడిని ఇచ్చింది. అయితే నిప్పాన్ ఇండియా సిల్వర్ ETF FoF 31.28% రాబడిని ఇచ్చింది. యాక్సిస్ సిల్వర్ FoF 30.20% రాబడిని ఇచ్చింది. అలాగే బంధన్ సిల్వర్ FoF 26.53% రాబడిని ఇచ్చింది.

**క్రమంగా పెట్టుబడి పెట్టండి:**


టాటా మ్యూచువల్ ఫండ్ నివేదిక ప్రకారం, ఇటీవలి నెలల్లో రికార్డు స్థాయిలో లాభాలు సాధించిన తర్వాత వెండి ధరలు బలంగా ఉంటాయని భావిస్తున్నారు. అయితే అస్థిరత ఎక్కువగా ఉంటుంది. బలమైన డిమాండ్, సరఫరా పరిమితులు, ఇన్వెంటరీ పరిమితులు ధరలకు మద్దతు ఇస్తున్నాయి. ఈ వస్తువు చాలా అస్థిరంగా ఉంటుంది కాబట్టి, SIPలు లేదా పెరుగుతున్న పెట్టుబడుల ద్వారా వెండిలో పెట్టుబడి పెట్టాలని నివేదిక పెట్టుబడిదారులకు సలహా ఇస్తుంది. గత సంవత్సరంలో సిల్వర్ ETF\T 200% కంటే ఎక్కువ రాబడిని ఇచ్చాయి. టాటా సిల్వర్ ETF జాబితాలో అగ్రస్థానంలో ఉండగా, నిప్పాన్ ఇండియా సిల్వర్ ETF 212%, UTI సిల్వర్ ETF 206% రాబడిని ఇచ్చాయి. కోటక్ మ్యూచువల్ ఫండ్ ఫండ్ మేనేజర్ సతీష్ దొండపాటి ప్రకారం.. గత సంవత్సరంలో వెండి ధరలు 170% పైగా పెరిగాయి. బంగారం దాదాపు 70% పెరిగింది. రెండూ సురక్షితమైన ఆస్తులు. కానీ వెండి కూడా ఒక పారిశ్రామిక లోహం. ఇది ప్రస్తుత ఆర్థిక వాతావరణంలో మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. అమెరికాలో వెండిని కీలకమైన ఖనిజంగా పేర్కొనడం, సరఫరా కొరత, బలమైన పెట్టుబడిదారుల డిమాండ్ దాని పెరుగుదలకు ప్రధాన కారణాలని నివేదిక పేర్కొంది. ఇంకా సుంకాల గురించి ఆందోళనలు, లండన్, న్యూయార్క్ మధ్య డెలివరీ ఇబ్బందులు, నిజమైన వడ్డీ రేట్లు తగ్గుతాయనే అంచనాలు కూడా వెండిని ఆకర్షణీయమైన పెట్టుబడిగా మార్చాయి. మరో ముఖ్యమైన సూచిక బంగారం-వెండి నిష్పత్తి, ఇది ఒక నెలలో 82 నుండి 58కి పడిపోయింది. దీని అర్థం వెండి బంగారం కంటే చౌకగా ఉండవచ్చు. ఇది వెండిపై పెట్టుబడిదారుల ఆసక్తిని పెంచుతుంది.

# గ్రాట్యుటీ అంటే ఏంటి? రూ.30 వేల జీతం ఉంటే ఎన్నేళ్లకు ఎంత వస్తుంది?

ఉద్యోగం చేసే ప్రతి ఒక్కరూ తమకు అందే ప్రయోజనాల గురించి తప్పకుండా తెలుసుకోవాల్సిందే. ఉద్యోగం చేస్తున్న కాలంలో సంస్థ నుంచి ఎన్నో ప్రయోజనాలు ఉంటాయి. చాలా మంది నెల జీతం వచ్చిందా రాలేదా అని చూసుకుంటారు తప్ప వాటి ప్రయోజనాలు గురించి పెద్దగా పట్టించుకోరు. ఉద్యోగులకు ముఖ్యమైనది గ్రాట్యుటీ. దీనిని ఎలా లెక్కిస్తారో తెలుసుకుందాం.. మీరు ఉద్యోగులా.. మీకు పీఎఫ్ అకౌంట్ ఉందా.. అయితే ఈపీఎఫ్ నుంచి ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చు. మీకు మీ ఉద్యోగ సర్వీసులో నెలనెలా జీతం నుంచి కట్ అయి పిఎఫ్ అకౌంట్లో జమ అవుతుంది. దీంట్లో డబ్బుల్ని పాక్షికంగా కొన్ని అవసరాల మేరకు విత్డ్రా చేసుకునేందుకు వీలుంటుంది. రిటైర్మెంట్ తర్వాత పూర్తిగా తీసుకోవచ్చు. ఇంకా పీఎఫ్ అకౌంట్ ఉన్న వారికి రిటైర్మెంట్ తర్వాత.. సర్వీసును బట్టి ఈపీఎస్ పెన్షన్ కూడా లభిస్తుంది. అయితే ఇదే సమయంలో ఉద్యోగులకు అందే మరో పెద్ద ప్రయోజనం ఉంది. దీని లెక్కల గురించి అందరికి పెద్దగా తెలియకపోవచ్చు. ఆ ప్రయోజనమే గ్రాట్యుటీ. కంపెనీలో కనీసం 5 సంవత్సరాలు పనిచేసి వెళ్లిపోయినా లేదా రిటైర్ అయినా కూడా ఈ గ్రాట్యుటీ ప్రయోజనాల్ని పొందవచ్చు. ఇది ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రైవేట్ రంగంలోని వారికి కూడా ప్రయోజనం కల్పిస్తోంది. అసలు గ్రాట్యుటీ అంటే ఏంటి? దీనిని ఎలా లెక్కిస్తారు? మీ ఉద్యోగ సర్వీస్ ఎన్నేళ్లు ఉంటే గ్రాట్యుటీ ఎంత వస్తుంది? పూర్తి వివరాలు తెలుసుకుందాం..గ్రాట్యుటీ అంటే ఏమిటి? గ్రాట్యుటీ అనేది ఒక కంపెనీ యజమాని ఉద్యోగికి అందించే సేవలకు చెల్లించే చెల్లింపు. సాధారణంగా ఐదు లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాలు సర్వీస్ ఉన్నవారికి మాత్రమే ఈ గ్రాట్యుటీని అందిస్తారు. గ్రాట్యుటీ చెల్లింపు చట్టం, 1972 ప్రకారం ఈ చెల్లింపును అందిస్తారు. ప్రమాదం లేదా వ్యాధి కారణంగా ఉద్యోగులు వైకల్యానికి గురైతే ముందుగానే గ్రాట్యుటీని పొందవచ్చు. ఈ మొత్తం చివరిగా పొందిన జీతం, సర్వీస్ సంవత్సరాలపై ఆధారపడి ఉంటుంది.

**గ్రాట్యుటీ కాలిక్యులేటర్ అంటే ఏమిటి?**

ఐదు సంవత్సరాల నిరంతర సేవ తర్వాత మీరు కంపెనీ నుంచి వెళ్లిపోయినప్పుడు మీరు అందుకునే మొత్తాన్ని గ్రాట్యుటీ కాలిక్యులేటర్ అంచనా వేస్తుంది. గ్రాట్యుటీ సంఖ్యను తక్షణమే పొందడానికి మీరు చివరిగా తీసుకున్న జీతం, పదవీకాలాన్ని నమోదు చేయండి.



**గ్రాట్యుటీని లెక్కించడానికి ఫార్ములా:**

గ్రాట్యుటీ చట్టం కింద కవర్ చేసిన ఉద్యోగులకు గ్రాట్యుటీని సూత్రాన్ని ఉపయోగించి లెక్కిస్తారు. కనీసం ఐదు సంవత్సరాలు పని చేయాలి. ఇలా అంతకుమించి ఎన్నేళ్లు పనిచేస్తే దానికి లెక్కించి ఇస్తారు. పని చేసిన ప్రతి ఏడాదికి 15 రోజుల వేతన సమాన మొత్తాన్ని కలిపి ఇవ్వాల్సి ఉంటుంది. ఏడాదిలో 6 నెలల కంటే ఎక్కువ పనిచేసినా సంవత్సరంగా లెక్కిస్తారు. అంటే మీరు ఐదేళ్ల 6 నెలలు పనిచేసినా కూడా ఆరేళ్లుగా పరిగణిస్తారు. ఇక గ్రాట్యుటీ ఫార్ములా (నెల జీతంఞ15ఞ సర్వీస్ కాలం)/26 (పనిదినాలు) గా ఉంటుంది. ఇక్కడ 15 రోజులు అనేది 15 రోజులకు సమానమైన వేతనం, 26 అనేది నెలకు 26 పనిదినాలు. నెల జీతం బేసిక్ పేపై వర్తిస్తుంది. ఇప్పుడు రూ. 30 వేల బేసిక్ పేపై 5 సంవత్సరాలు, పదేళ్లకు, ఏడేళ్లకు గ్రాట్యుటీ ఎంత వస్తుందనేది ఫార్ములాను తెలుసుకుందాం.


ముందుగా 5 సంవత్సరాలకు అయితే బేసిక్ పే రూ.30 వేలు గ్రాట్యుటీ= (30000×15×5)/26= రూ. 86,538.46 వస్తుంది. ఈ లెక్కన చూస్తే 7 సంవత్సరాల సర్వీసుపై రూ.1,21,153.84, అదే 5 సంవత్సరాల సర్వీసుకు అయితే రూ.1,73,076.92 గ్రాట్యుటీ అందుతుంది. ఇలాగే మీ మీ శాలరీపై, మీ సర్వీసు కాలానికి అనుగుణంగా లెక్కలు వేసుకొని తెలుసుకోవచ్చు.

మీరు చివరిగా రూ.30,000 జీతంతో 15 సంవత్సరాలు పనిచేసినట్లయితే గ్రాట్యుటీ ఇలా ఉంటుంది: గ్రాట్యుటీ = (15 × 30,000 × 15) / 26 = రూ.2,59,615

గరిష్ట గ్రాట్యుటీ మొత్తం రూ.20 లక్షలు. ఏదైనా అదనపు మొత్తాన్ని ఎక్స్-గ్రేషియాగా పరిగణిస్తారు.

## "అమెరికా సంతోషంగా ఉంటే, ప్రపంచం సంతోషంగా ఉంటుంది"

### అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్



స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదికగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. అమెరికా సంతోషంగా ఉంటేనే ప్రపంచం సంతోషంగా ఉంటుందన్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఆ దేశం ఆర్థికంగా పురోగమిస్తోందని ట్రంప్ పేర్కొన్నారు. తన మొదటి సంవత్సరం పదవీకాలంలో సాధించిన విజయాలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదికగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. అమెరికా సంతోషంగా ఉంటేనే ప్రపంచం సంతోషంగా ఉంటుందన్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఆ దేశం ఆర్థికంగా పురోగమిస్తోందని ట్రంప్ పేర్కొన్నారు. తన మొదటి సంవత్సరం పదవీకాలంలో సాధించిన విజయాలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అమెరికా ఇంజిన్ అని ఆయన అన్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందినప్పుడు, మొత్తం ప్రపంచం ప్రయోజనం పొందుతుంది. "అమెరికా సంతోషంగా ఉంటే, ప్రపంచం సంతోషంగా ఉంటుంది" అని ఆయన అన్నారు. తాను యూరప్‌ను ప్రేమిస్తున్నానని, యూరోపియన్ దేశాలు అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానని ఆయన అన్నారు. అయితే, ప్రస్తుతం యూరప్ సరైన దిశలో పయనించడం లేదని,. పెద్ద ఎత్తున వలసలు యూరప్‌కు హాని కలిగించాయని ట్రంప్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యాపార నాయకులను, తన స్నేహితులను, కొంతమంది శత్రువులను ఉద్దేశించి తాను ఈ ప్రసంగం చేస్తున్నానని ట్రంప్ వివరించారు. తాను అమెరికా బలమైన ఆర్థిక డేటాను కలిగి ఉందని, అమెరికా సురక్షితమైన, మూసివేసిన సరిహద్దులను తెరవడానికి, తన విధానాలు దేశ పరిస్థితిని మెరుగుపరిచాయని ట్రంప్ అన్నారు. ప్రపంచ ఆర్థిక వేదిక 2026 జనవరి 19న ప్రారంభమైంది. ఈ వార్షిక సమావేశం డిసెంబర్ 23 వరకు కొనసాగుతుంది. దీనికి ప్రపంచ నాయకులు, వ్యాపారవేత్తలు, వివిధ సంస్థల జజూలు, ప్రతినిధులు, పరిశీలకులు సహా 130 దేశాల నుండి 3,000 మంది ఉన్నత స్థాయి నాయకులు హాజరవుతున్నారు. ట్రంప్ ఔజుఖీలో ప్రపంచ నాయకులతో కూడా సమావేశం కానున్నారు.

## ఈ బడ్జెట్‌లో అవి నెరవేరుతాయా?

### గంపెడు ఆశలు పెట్టుకున్న సీనియర్ సిటిజన్లు





సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్‌లు, పోస్టాఫీస్ సేవింగ్స్ ఖాతాలపై వచ్చే వడ్డీపై ప్రభుత్వం పన్ను మినహాయింపును పెంచవచ్చనే ఊహాగానాలు కూడా పెరుగుతున్నాయి. తమ రోజువారీ ఖర్చుల కోసం ఈ పథకాలపై ఎక్కువగా ఆధారపడే పదవీ విరమణ పొందిన.. 2025 కేంద్ర బడ్జెట్ సమయంలో ఆదాయపు పన్ను నుండి ఎణా కు గణనీయమైన మినహాయింపులు అందించింది. ఇప్పుడు బడ్జెట్ 2026 సాధారణ పౌరుల నుండి సీనియర్ సిటిజన్ల వరకు అందరికీ గణనీయమైన ఉపశమనం కలిగించే కొన్ని మినహాయింపులను కూడా అందిస్తుందని భావిస్తున్నారు. అద్దె, స్థిర డిపాజిట్ల నుండి వచ్చే ఆదాయంపై టిడిఎస్ పరిధిని మరింత విస్తరింపజేయాలని భావిస్తున్నారు. ఇంకా పాత పన్ను విధానంలో మార్పుల కోసం చర్చలు జరుగుతున్నాయి.సీనియర్ సిటిజన్లకు వడ్డీ ఆదాయంపై ఎణా తగ్గింపు పరిమితిని పెంచడమే ఈ అధిక ఎణా పరిమితి లక్ష్యం. 2025-26 ఆర్థిక సంవత్సరం నుండి బ్యాంకులు వార్షిక ఆదాయం రూ.1 లక్ష దాటితేనే స్థిర డిపాజిట్ వడ్డీపై టిడిఎస్‌ను తగ్గిస్తాయి. ఇది మునుపటి రూ.50,000 పరిమితి. వడ్డీ ఆదాయంపై ఎక్కువగా ఆధారపడే పదవీ విరమణ చేసిన వ్యక్తులకు ఈ పరిమితిని మరింత పెంచాలనే డిమాండ్లు ఉన్నాయి.

**అద్దె ఆదాయానికి మరింత ఉపశమనం అంచనా**

అద్దె ఆదాయానికి కూడా ఉపశమనం కల్పించింది. కానీ ఇప్పుడు మరింత పెంచాలని డిమాండ్లు వస్తున్నాయి. అద్దె ఆదాయం కోసం వార్షిక ఎణా పరిమితిని రూ.2.40 లక్షల నుండి రూ.6 లక్షలకు పెంచారు. ఇది అద్దె ఆదాయం పొందుతున్న వారికి గణనీయమైన ఉపశమనం కలిగిస్తుంది. అయితే, ఇప్పుడు మరింత పెంచాలని డిమాండ్లు వస్తున్నాయి.

**పాత పన్ను విధానం మారవచ్చు:**

కేంద్ర బడ్జెట్ 2026 సమీపిస్తున్నందున సీనియర్ సిటిజన్లు మరోసారి మరిన్ని పన్ను మినహాయింపులు, కీలక పొదుపు పథకాలపై వడ్డీ రేట్లలో సవరణ కోసం ఆశిస్తున్నారు. పాత పన్ను విధానం ప్రకారం సీనియర్ సిటిజన్లకు గరిష్ట మినహాయింపు పరిమితి ప్రస్తుతం సంవత్సరానికి రూ.3 లక్షలు, అయితే 80 సంవత్సరాలు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న చాలా సీనియర్ సిటిజన్లు రూ.5 లక్షల అధిక పరిమితి నుండి ప్రయోజనం పొందుతారు. కొత్త పన్ను విధానంలో ప్రాథమిక మినహాయింపు పరిమితిని రూ.4 లక్షలకు పెంచారు. అయితే రాబోయే బడ్జెట్?లో పాత పన్ను వ్యవస్థలో మార్పులు చేయవచ్చని భావిస్తున్నారు.

**సీనియర్ సిటిజన్లు కూడా ఈ మినహాయింపు పొందవచ్చు:**

2024 కేంద్ర బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 75 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న సీనియర్ సిటిజన్లకు పన్ను సమ్మతిని సరళీకృతం చేశారు. సవరించిన నిబంధనల ప్రకారం, పెన్షన్, వడ్డీ నుండి మాత్రమే ఆదాయం పొందే వ్యక్తులు కొన్ని షరతులను నెరవేర్చినట్లయితే ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయకుండా మినహాయింపు పొందుతారు. విస్తృత శ్రేణి పదవీ విరమణ చేసిన వారికి ప్రయోజనం చేకూర్చేందుకు ఈ వయోపరిమితిని 70 సంవత్సరాలకు తగ్గించాలని ఆర్థిక ప్రణాళికదారులు గతంలో కేంద్ర బడ్జెట్ 2025లో సిఫార్సు చేశారు. బడ్జెట్ 2026 సమీపిస్తున్న కొద్దీ, ఈ ప్రతిపాదనకు మద్దతు పెరుగుతోంది. సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్‌లు, పోస్టాఫీస్ సేవింగ్స్ ఖాతాలపై వచ్చే వడ్డీపై ప్రభుత్వం పన్ను మినహాయింపును పెంచవచ్చనే ఊహాగానాలు కూడా పెరుగుతున్నాయి. తమ రోజువారీ ఖర్చుల కోసం ఈ పథకాలపై ఎక్కువగా ఆధారపడే పదవీ విరమణ పొందిన వారికి ఈ అదనపు పన్ను ఉపశమనం నుండి గణనీయమైన ఆర్థిక సహాయం లభిస్తుంది. ఇది వారి పదవీ విరమణ తర్వాత సంవత్సరాల్లో వారి ఆదాయ భద్రతను బలోపేతం చేస్తుంది.

## దేవతారాధనలో గజ్జె వస్త్రానికి ప్రత్యేక స్థానం..

### ఎప్పుడు, ఎందుకు చేస్తారు.. ఫలితం ఏంటంటే..?




దేవతలకు చేసే పవిత్ర అలంకార వస్త్ర మాలలో గజ్జె వస్త్రము ఒకటి. దూదీతో చేసినటువంటి వస్త్రాలతో దేవతలను అలంకరిస్తారు. ప్రత్యేకంగా ఈ సాంప్రదాయం దక్షిణాది రాష్ట్రాల్లో కనిపిస్తుంది. ప్రస్తుతం పశ్చిమగోదావరి జిల్లాలోని వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. 8 రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా వాసవి మాతను గజ్జె వస్త్రముతో అలంకరించారు. దేవతలకు చేసే పవిత్ర అలంకార వస్త్ర మాలలో గజ్జె వస్త్రము ఒకటి. దూదీతో చేసినటువంటి వస్త్రాలతో దేవతలను అలంకరిస్తారు. ప్రత్యేకంగా ఈ సాంప్రదాయం దక్షిణాది రాష్ట్రాల్లో కనిపిస్తుంది. ప్రస్తుతం పశ్చిమగోదావరి జిల్లాలోని వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. 8 రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా వాసవి మాతను గజ్జె వస్త్రముతో అలంకరించారు. దక్షిణ భారత ఆలయ సంప్రదాయాల్లో కర్ణాటకలోని తెలుగు ప్రాంతాల్లో ఇలాంటి అలంకరణకు ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఉంది. గిజ్జా, గజ్జె వస్త్రము అంటే గజ్జెల్లా కనిపించే అంచులతో ఘంట, దంత ఆకృతిలో ఉంటాయి. దూదీని ఆంధ్ర ప్రాంతంలో పూజల సమయంలో ఒత్తిగా చేసి అమ్మవారి ముందు దీపంలా వెలిగిస్తారు. అదేవిధంగా పూజ సమయంలో వస్త్రము సమర్పయామి అన్నప్పుడు వస్త్రాలకు బదులుగా దూదీతో చేసిన మాలను దేవుడి ముందు ఉంచుతారు.

**దూదీ ప్రాధాన్యత ఏంటి..?**

పూజల్లో శుద్ధత, సాత్వికతకు చిహ్నంగా దూదీని వాడతారు. వేడుకల సమయంలో విగ్రహానికి ఇలాంటి అలంకరణ సౌకర్యంగా ఉండటంతో పాటు దీర్ఘకాలం మన్నుతుంది. దూదీని శంకువులా, గుండ్రని ఆకృతిలో చుట్టి పూసలను దండలోకి ఎక్కించినట్లు మాలల తయారు చేస్తారు. దూదీ పూసకు మధ్యలో కుంకుమ రాయటంతో ఈ వస్త్రమాలలు పారిజాత పూలమాలగా అందంగా కనిపిస్తుంటాయి. ఇలాంటి పత్తి అలంకార వస్త్ర మాల దేవతలకు చేస్తే రక్షణాత్మక, మంగళకరమైనమని వాసవి పెనుగొండ ప్రధాన అర్చకులు మణికంఠ శర్మ చెబుతున్నారు. ఆధ్యాత్మిక భావనలో గజ్జె ఆకృతి శబ్ద తత్వం కలిగి మంగళ సూచకమని , దృష్టి, దోష నివారణ తో కూడిన రక్షణ భావన ఈ అలంకరణ ద్వారా కలగటంతో పాటు శక్తి ప్రవాహ భావన కలుగుతందని ఆయన వివరించారు. ప్రస్తుతం 8 రోజుల ఉత్సవాల్లో భాగంగా చేసిన గజ్జె వస్త్ర అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుంది.

## సాక్షాత్తు ఆ వెంకటేశ్వర స్వామి వారే ప్రత్యక్షమయ్యారు..

### ఈ ఆలయం గురించి మీకు తెలుసా..



తిరుమల తిరుపతి తొలిగడపగా ఉన్న దేవుని కడప దేవాలయంలో మూలవిరాట్ గా ఉన్న వెంకటేశ్వర స్వామి విగ్రహం వెనుక ఆంజనేయ స్వామి కొలువై ఉన్నారు. తిరుమల వరాహ క్షేత్రమైతే దేవుని కడప దేవాలయాన్ని హనుమ క్షేత్రం అని పిలుస్తారు. దీని గురించి తెలియాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే.. తిరుమల తొలిగడప దేవుని కడపగా పేరుగాంచిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రతిష్ట అందరికీ తెలిసిందే. తిరుమల వెళ్లాలంటే తొలిగడపగా కడపలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకొని వెళ్లేవారు అనేకమంది ఉన్నారు. అలాంటి ఆలయంలో అసలు వెంకటేశ్వర స్వామి విగ్రహం వెనుక ఉన్న అసలు విగ్రహం ఏమిటో తెలుసా..? దీనికి పెద్ద కథే ఉంది.. అదేంటో తెలియాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే.. తిరుమల తిరుపతి తొలిగడపగా ఉన్న దేవుని కడప దేవాలయంలో మూలవిరాట్ గా ఉన్న వెంకటేశ్వర స్వామి విగ్రహం వెనుక ఆంజనేయ స్వామి కొలువై ఉన్నారు. తిరుమల వరాహ క్షేత్రమైతే దేవుని కడప దేవాలయాన్ని హనుమ క్షేత్రం అని పిలుస్తారు. పూర్వకాలంలో తిరుమలకు వెళ్ళే ఏ భక్తుడైనా దేవుని కడప దేవాలయానికి వచ్చి ఆంజనేయ స్వామిని దర్శించుకుని అక్కడ నుంచి తిరుపతికి వెళ్ళేవారంట.. కృపాచార్యుడు అనే రుషి గతంలో ఇక్కడికి వచ్చి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న తర్వాత తిరుపతికి వెళ్ళలేక పోయారని అప్పుడు ఆ రుషి ఇక్కడే ఉండి వెంకటేశ్వర స్వామి కోసం తపస్సు చేయగా సాక్షాత్తూ వెంకటేశ్వర స్వామి ప్రత్యక్షమయ్యారని పండితులు చెబుతున్నారు. ఆ రుషి తపస్సుకు మెచ్చి ఆయనకు ప్రత్యక్షమైన స్వామి వారు.. ఆంజనేయ స్వామి విగ్రహం ముందు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని ప్రతిష్ట చేయాలని చెప్పారని.. ఇకనుంచి తిరుపతికి రాలేని వారు ఇక్కడ దర్శనం చేసుకున్న తిరుపతికి వచ్చినంత పుణ్యం వస్తుందని అన్నారని.. ఇక్కడి పూర్వీకులు చెబుతున్నారు. ఆ భక్తునికి కృపతో దర్శనం ఇచ్చారు కాబట్టి దీనిని కృపావతి అని అని పేరు వచ్చింది.. ఆ తరువాత కురప అని ఆ తరువాత కడప అని వచ్చి తిరుపతి తొలి గడపగా దేవుని కడప దేవాలయం ప్రసిద్ధి చెందింది. తిరుమలలో స్వామి వారు తూర్పు ముఖంగా ఉంటే దేవుని కడప దేవాలయంలో పశ్చిమ ముఖంతో ఉంటారు. తిరుమలకు ఇది పశ్చిమ ద్వారం గా ప్రసిద్ధి చెందింది.

## ఇన్‌స్టామార్ట్ యూనిఫాంతో ఇంటింటికీ..

### డెలివరీ బాయ్‌గా మారిన ఈ ఎమ్మెల్యేను గుర్తుపట్టారా?




ఎమ్మెల్యే అంటే ఎలా ఉంటారు. వైట్ అండ్ వైట్ ఖద్దర్ డ్రెస్ వేసి.. పెద్ద పెద్ద కార్లలో వెనకాల 10 మంది కార్యకర్తలతో తిరుగుతూ ఉంటారు. కానీ ఇక్కడో ఎమ్మెల్యే మాత్రం.. వీటన్నింటిని పక్కనపెట్టి ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు సాధారణ పౌరుడి అవతారం ఎత్తారు. డెలివరీ బాయ్‌గా మారి.. ఇంటింటికీ తిరిగి ఆర్డర్స్ సప్లయ్ చేశారు. ఇంతకూ ఆ ఎమ్మెల్యే ఎవరో తెలుసుకుందాం పదండి. టిడిపి ఎమ్మెల్యే బోడె ప్రసాద్ చేసిన ఓ వినూత్న ప్రయత్నం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. కృష్ణాజిల్లా పెనమలూరు నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయన డెలివరీ బాయ్?గా మారి. స్వయంగా ఇంటింటికి ఆర్డర్లను అందించారు. సాధారణ ప్రజల మాదిరిగానే యాప్ ద్వారా వచ్చిన ఫుడ్ ఆర్డర్స్, ఇతర వస్తువులను తీసుకొని కొన్ని ఇళ్లకు వెళ్లి డెలివరీ చేశారు. ఆర్డర్ తీసుకొచ్చిన ఎమ్మెల్యేను చూసిన ఇంటి యజమానులు షాకయ్యారు. డెలివరీ సిబ్బంది రోజు ఎదుర్కొనే ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తెలిపారు. ఎండనకా, వాననకా, ట్రాఫిక్ సమయ ఒత్తిడి వంటి పరిస్థితుల్లోనూ పనిచేసే డెలివరీ బాయ్స్ కష్టాలు ఆ అనుభూతితో తమకు స్పష్టంగా అర్థం అయ్యాయని చెప్పారు. వారి సేవలను సమాజం గౌరవించాలని ఆయన కోరారు.. కొద్దిరోజులుగా కానూరు, పోరంకి, యనమలకుదురు ప్రాంతాల్లో డెలివరీ చేస్తూ కనిపించిన పెనమలూరు ఎమ్మెల్యేను చూసి ఆర్డర్లు తీసుకున్న ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఈ అనుభూతి ద్వారా డెలివరీ సిబ్బందికి మరింత భద్రత మెరుగైన సౌకర్యాలు అవసరమన్న విషయాన్ని గుర్తించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మరోవైపు తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో కానూరుకు చెందిన సాయని బసవేశ్వర రావుకు క్యాటరింగ్‌తో నడిచే ట్రై సైకిల్లు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అందించారు. శారీరక అంగవైకల్యం, అనారోగ్య కారణాలతో జీవనోపాధి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసాని ఇచ్చారు.. అంగవైకల్యం శాతాన్ని బట్టి నెలకు రూ.6 నుంచి 15వేల రూపాయలు వరకు పింఛన్ అందజేస్తూ ఆర్థిక భరోసా ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు.

క్రీడా వాయిస్

# ఆర్‌సీబీకి షాక్ తగలనుందా..

## జనవరి 27 వరకే గడువు పెట్టిన బీసీసీఐ..?




ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు వచ్చే సీజన్‌లో ఏ స్టేడియంలో ఆడుతుందో ఇంకా ఖచ్చితంగా తెలియలేదు. అందుకే దీనిపై స్పష్టత ఇవ్వాలని బిసిసిఐ ఇప్పుడు ఆర్‌సిబి ఫ్రాంచైజీని కోరింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్-19లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఎక్కడ ఆడుతుంది? ఈ ప్రశ్నకు ఇప్పటికీ స్పష్టమైన సమాధానం లేదు. దీనికి ప్రధాన కారణం బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఉన్న పరిమితి. ఐపీఎల్ 2025 విజయోత్సవ వేడుకల్లో జరిగిన తొక్కిసలాటలో 11 మంది ఆర్సీబీ అభిమానులు మరణించారు. ఈ విషాదం తర్వాత చిన్నస్వామి స్టేడియం మూసివేశారు. ఇప్పుడు, కర్ణాటక ప్రభుత్వం కొన్ని షరతులతో బెంగళూరులో ఐపీఎల్ మ్యాచ్‌లను నిర్వహించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే, ఆర్‌సీబీ ఫ్రాంచైజీ బెంగళూరులో పాల్గొనడాన్ని ఇంకా ధృవీకరించలేదు. ఈ విషయంలో స్పష్టమైన సమాచారం అందించాలని బిసిసిఐ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీని కోరింది. ఐపిఎల్ షెడ్యూల్‌ను సిద్ధం చేసే ముందు అన్ని ఫ్రాంచైజీలు తమ సొంత గ్రౌండ్ క్రికెట్ బోర్డుల నుండి ఎన్ఓసిపొందాలి. కానీ, ఆర్‌సీబీ ఫ్రాంచైజీ చిన్నస్వామి స్టేడియంలో ఆడుతుందని ఇంకా ధృవీకరింలేదు. అందువల్ల, జనవరి 27 లోపు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్రాంచైజీ తన హోమ్ గ్రౌండ్ గురించి తెలియజేయాలని బిసిసిఐ గడువు విధించింది. అంటే వచ్చే మంగళవారం నాటికి ఆర్‌సిబి తన హోమ్ గ్రౌండ్‌ను నిర్ధారించాలి. చిన్నస్వామి స్టేడియంకు ప్రత్యామ్నాయంగా నవీ ముంబైలోని డివై పాటిల్ స్టేడియం, రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ క్రికెట్ స్టేడియంలో తన హోమ్ మ్యాచ్‌లను ఆడాలని ఆర్‌సీబీ ఫ్రాంచైజీ పరిశీలిస్తున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. చిన్నస్వామి స్టేడియంకు ప్రత్యామ్నాయంగా నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియం, రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ క్రికెట్ స్టేడియంలో తన హోమ్ మ్యాచ్‌లను ఆడాలని ఆర్?సీబీ ఫ్రాంచైజీ పరిశీలిస్తున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి.

## డబ్ల్యూపీఎల్‌లో చరిత్ర సృష్టించిన 16 ఏళ్ల సంచలనం..

# భారీ రికార్డ్‌తో తొలి ప్లేయర్‌గా..

డబ్ల్యూపీఎల్ 2026 ఉత్కంఠగా సాగుతోంది. రాయల్ ఛాలెంజరస్ బెంగళూరు ఫైనల్ చేరేందుకు సిద్ధమైంది. అయితే, గత రాత్రి జరిగిన మ్యాచ్?లో ఓ అద్భుతం చోటు చేసుకుంది. ఢిల్లీ ప్లేయింగ్ 11లో మిన్ను మణి స్థానంలో వచ్చిన 6 ఏళ్ల దియా యాదవ్ ఓ రికార్డ్ నెలకొల్పింది. 16 ఏళ్ల దియా యాదవ్ ఉమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో చరిత్ర సృష్టించింది. ఆమె ఇప్పుడు డబ్ల్యుపిఎల్‌లో అరంగేట్రం చేసిన అతి పిన్న వయస్కురాలిగా నిలిచింది. ఢిల్లీ ప్లేయింగ్ 11లో మిన్ను మణి స్థానంలో దియాను ఎంపిక చేసినట్లు జెమిమా ధృవీకరించింది. ముంబై, ఢిల్లీ మధ్య వడోదర మైదానంలో ఈ మ్యాచ్ జరిగింది. అక్కడ ఢిల్లీ టాస్ గెలిచి ముందుగా ఫీల్డింగ్ ఎంచుకుంది. చివరికి, ఢిల్లీ 7 వికెట్ల తేడాతో గెలిచింది.

**ఆర్‌సిబి, యూపిలకు ట్రయల్స్..**

ఈ హర్యానా క్రికెటర్ గతంలో ఆర్‌సిబి బెంగళూరు, యూపి వారియర్స్‌తో ట్రయల్స్‌కు హాజరైంది. కానీ, ఢిల్లీ ఆమెను రూ. 10 లక్షలకు సంతకం చేయడంతో ఆమె భౌూ ప్రయాణం మలుపు తిరిగింది.

**2023 సంవత్సరంలో వెలుగులోకి..**

2023లో అండర్-15 వన్డే ట్రోఫీలో 96.33 సగటుతో 578 పరుగులు చేసి, మూడు సెంచరీలు, ఒక డబుల్ సెంచరీ సాధించడం ద్వారా దియా తొలిసారిగా గుర్తింపు పొందింది.

**ప్రపంచ కప్ ఫైనల్ తో క్రికెట్ ఆడాలనే కోరిక..**

2017 మహిళల ప్రపంచ కప్ ఫైనల్ చూసిన తర్వాత, దియా తనకంటూ ఒక పెద్ద వేదికపై పేరు సంపాదించాలని నిర్ణయించుకుంది. ఆమె తండ్రి రాకేష్ యాదవ్ కూడా క్రికెటర్. రాకేష్ ఢిల్లీ తరపున అండర్-19 క్రికెట్ ఆడాడు. రాకేష్ దియాను పూణేలోని



ఒక అకాడమీలో చేర్పించాడు. అక్కడ ఆమె క్రికెట్ ప్రయాణం ప్రారంభమైంది.

**వైష్ణవి శర్మ కూడా అరంగేట్రం..**

ముంబై ఇండియన్స్ జట్టులో ఎడమచేతి వాటం స్పిన్నర్ వైష్ణవి శర్మ అరంగేట్రం చేయడం గమనార్హం. గాయం కారణంగా టోర్నమెంట్ నుంచి తప్పుకున్న జి. కమలిని స్థానంలో ఆమె జట్టులోకి వచ్చింది. ఈ సీజన్ లో అంతగా ఆకట్టుకోలేదు. ఎందుకంటే ఆమె ముంబై తరపున ఐదు మ్యాచ్‌ల్లో కేవలం 75 పరుగులు మాత్రమే చేసింది. వైష్ణవి భారత అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్ జట్టులో సభ్యురాలు. 20 ఏళ్ల ఈమె ఇటీవల శ్రీలంకతో జరిగిన మ్యాచ్?లో టీమ్ ఇండియా తరపున అరంగేట్రం చేసి అద్భుతంగా బౌలింగ్ చేసింది.




# టీ20 ప్రపంచ కప్‌లో అభిషేక్ శర్మ ఓపెనింగ్ భాగస్వామి ఫిక్స్..

## గంభీర్ స్కెచ్‌తో రంగంలోకి తుఫాన్ ప్లేయర్..

న్యూజిలాండ్ జట్టుతో టీ20 సిరీస్ తర్వాత భారత జట్టు టీ20 ప్రపంచకప్ 2026 ఆడనుంది. ఈ మేరకు ఇప్పటికే బీసీసీఐ టీమిండియా స్క్వాడ్‌ను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అభిషేక్ శర్మ ఓపెనింగ్ జోడిని గంభీర్ ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. టీ20 ప్రపంచ కప్ 2026 కి ముందు, భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ అభిషేక్ శర్మ ఓపెనింగ్ భాగస్వామిని ఖరారు చేసినట్లు సమాచారం. మెగా ఈవెంట్ కోసం జట్టు యాజమాన్యం సెట్ ఓపెనింగ్ కాంబినేషన్?ను కోరుకుంటున్నట్లు ఇది స్పష్టంగా సూచిస్తుంది. అభిషేక్ తోపాటు దూకుడుగా ఆడే ప్లేయర్ బాగా సరిపోతాడని, టాప్ ఆర్డర్‌లో స్థిరత్వం, తుఫాన్ ఇన్నింగ్స్ అందించగలడని గంభీర్ విశ్వసిస్తున్నాడని వర్గాలు చెబుతున్నాయి.ఈ బ్యాట్స్‌మన్ 2026 టీ20 ప్రపంచ కప్‌లో అభిషేక్ శర్మకు ఓపెనింగ్ భాగస్వామి..! 2026 టీ20 ప్రపంచ కప్‌లో నిర్భయమైన ఓపెనింగ్ జోడీని ఏర్పాటు చేయాలని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఆసక్తిగా ఉన్నాడు. కాబట్టి 2026 టీ20 ప్రపంచ కప్?లో అభిషేక్ శర్మతో కలిసి ఇషాన్ కిషన్ ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తాడని భావిస్తున్నారు. కిషన్ దూకుడు బ్యాటింగ్ శైలి అభిషేక్ దాడి చేసే విధానాన్ని పరిపూర్ణంగా పూర్తి చేస్తుంది. ఈ జంటను ప్రత్యర్థి బౌలర్లకు పీడకలగా మారుస్తుంది. ఇంకా, కిషన్ అద్భుతమైన వికెట్ కీపింగ్ నైపుణ్యాలు జట్టుకు అదనపు సమతుల్యతను అందిస్తాయి. ఈ ఓపెనింగ్ జంట 2026 టీ20 ప్రపంచ కప్‌లో భారీ వేదికపై విజయం సాధిస్తే, అది టీమిండియాకు నిర్ణయాత్మక ఆధిక్యాన్ని అందిస్తుంది. ఎందుకంటే భారీ భాగస్వామ్యం టోర్నమెంట్ అంతటా అద్భుతమైన ప్రదర్శనకు పునాది వేస్తుంది.

**2026 టీ20 ప్రపంచ కప్ కు ముందు బీసీసీఐ షాకింగ్ నిర్ణయం..**

ఫిబ్రవరి 7, 2026న ప్రారంభం కానున్న టీ20 ప్రపంచ కప్ 2026కి ముందు భారత క్రికెట్ నియంత్రణ బోర్డు ఆశ్చర్యకరమైన నిర్ణయం తీసుకుంది. దాదాపు రెండు సంవత్సరాల విరామం తర్వాత, వికెట్ కీపర్-బ్యాట్స్‌మన్ ఇషాన్ కిషన్ భారత టీ20 జట్టులోకి తిరిగి వచ్చాడు. దేశీయ క్రికెట్‌లో, ముఖ్యంగా సయ్యద్ ముష్తాక్ అలీ టీ20 ట్రోఫీలో అతని స్థిరమైన, ఆకట్టుకునే ప్రదర్శనలకు ప్రతిఫలంగా అతను తిరిగి వచ్చాడు.

**రెండేళ్ల తర్వాత ఇషాన్ కిషన్ రీఎంట్రీ..**

ఇషాన్ కిషన్ చివరిసారిగా నవంబర్ 28, 2023న ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లో భారతదేశం తరపున ఆడాడు. ఆ తర్వాత అతన్ని జట్టు నుంచి తొలగించారు. అప్పటి నుంచి, ఈ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ తన స్థానాన్ని తిరిగి పొందడానికి చాలా కష్టపడ్డాడు, అతని కృషికి చివరకు ఫలితం లభించింది. బిసిసిఐ అతనిని న్యూజిలాండ్‌తో జరిగిన ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో చేర్చడమే కాకుండా, 2026 టి20 ప్రపంచ కప్ కోసం భారత 15 మంది సభ్యుల జట్టులో కూడా చోటు దక్కించుకుంది. ఈ జ్ఞాపకం అతని గత రికార్డు కంటే ప్రస్తుత ఫామ్, ప్రదర్శనపై సెలెక్టర్ల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది.

**సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలో ఆధిపత్యం..**

సయ్యద్ ముష్తాక్ అలీ టి20 ట్రోఫీలో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చిన తర్వాత కిషన్ తిరిగి వచ్చాడు. జార్ఖండ్ కెప్టెన్‌గా, అతను మ్యాచ్ విన్నింగ్ సహకారాలతో తన జట్టును టోర్నమెంట్ టైటిల్?కు నడిపించాడు. 2025 సీజన్‌లో, కిషన్ 10 మ్యాచ్?లు ఆడి 57.44 సగటు, 197.33 స్ట్రైక్ రేట్?తో 517 పరుగులు చేశాడు. అతను 113 అత్యధిక స్కోరుతో రెండు సెంచరీలు కూడా చేశాడు. టోర్నమెంట్?లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఈ అద్భుతమైన గణాంకాలు అతి తక్కువ ఫార్మాట్?లో బౌలింగ్ దాడులను నాశనం చేయగల అతని సామర్థ్యాన్ని ప్రదర్శిస్తాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని, అతను 2026 ం20 ప్రపంచ కప్ కోసం భారత జట్టులో చేర్చారు.

# 15 జట్ల స్క్వాడ్స్ విడుదల.. డేంజరస్ టీం ఏదో తెలుసా..

భారత్, శ్రీలంక సంయుక్తంగా నిర్వహించనున్న టీ20 ప్రపంచ కప్ 2026లో మొత్తం 20 జట్లు పోటీపడతాయి. ఈ 20 జట్లను నాలుగు గ్రూపులుగా విభజించారు. గ్రూప్-1లో ఉన్న టీం ఇండియా మొదటి రౌండ్‌లో ఖూూా, నమీబియా, పాకిస్తాన్, నెదర్లాండ్స్‌తో పోటీపడుతుంది. టీ20 ప్రపంచ కప్ కోసం 15 జట్లను ప్రకటించారు. అంతకుముందు, 15 మంది సభ్యులతో కూడిన టీం ఇండియా జట్టును ప్రకటించారు. దీని తర్వాత, ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు మరియు ఆస్ట్రేలియన్ క్రికెట్ బోర్డు టీ20 ప్రపంచ కప్ కోసం తాత్కాలిక జట్లను ప్రకటించాయి. ఇప్పుడు దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, బంగ్లాదేశ్ మరియు ఆఫ్ఘనిస్తాన్ కూడా తమ టీ20 ప్రపంచ కప్ జట్లను ప్రకటించాయి. దీని ప్రకారం, రాబోయే టీ20 ప్రపంచ కప్‌లో పాల్గొనే 15 జట్లు ఈ క్రింది విధంగా ఉన్నాయి.


జింబాబ్వే: సికందర్ రజా (కెప్టెన్), బ్రియాన్ బెన్నెట్, ర్యాన్ బర్లే, గ్రేమ్ క్రీమర్, బ్రాడ్లీ ఎవాన్స్, క్లైవ్ మదాండే, టినోటెండా మపోసా, తడివానాషే మారుమణి, వెల్లింగ్‌టన్ మసకద్జా, టోనీ మునియోంగా, తషింగా ముసెకివా, బ్లెస్సింగ్ ముజారబానీ, రిచెర్డ్ నైగ్రావానీ, బ్లెస్సింగ్ ముజారబానీ,

ఇంగ్లాండ్ టీ20 జట్టు (తాత్కాలిక): హ్యారీ బ్రూక్ (కెప్టెన్), రెహాన్ అహ్మద్, జోఫ్రా ఆర్చర్, టామ్ బాంటన్, జాకబ్ బెథెల్, జోస్ బట్లర్, సామ్ కుర్రాన్, లియామ్ డాసన్, బెన్ డకెట్, విల్ జాక్స్, జామీ ఓవర్టన్, ఆదిల్ రషీద్, ఫిల్ సాల్ట్, జోష్ టోంగ్, ల్యూక్ వుడ్.

ఆస్ట్రేలియా టీ20 జట్టు (తాత్కాలిక): మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కొన్నోలీ, పాట్ కమ్మిన్స్, టిమ్ డేవిడ్, కామెరాన్ గ్రీన్, నాథన్ ఎల్లిస్, జోష్ హాజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కుహ్నెమాన్, గ్లెన్ మాక్స్‌వెల్, మాథ్యూ షార్ట్, మార్కస్ స్టోయినిస్, ఆడమ్ జంపా.

ఒమన్ టీ20 జట్టు: జతీందర్ సింగ్ (కెప్టెన్), వినాయక్ శుక్లా, మహ్మద్ నదీమ్, షకీల్ అహ్మద్, హమ్మద్ మీర్జా, వసీం అలీ, కరణ్ సోనోవాల్, షా ఫైసల్, నదీమ్ ఖాన్, సుఫ్యాన్ మెహమూద్, జై ఒడెదర, షఫీక్ జాన్, ఆశిష్ రమానంది, హసీన్ ఒడెదర, జితేన్.

దక్షిణాఫ్రికా టీ20 జట్టు: ఐడెన్ మార్క్రామ్ (కెప్టెన్), క్వింటన్ డి కాక్, టోనీ డి జోర్జి, డెవాల్డ్ బ్రీవిస్, డేవిడ్ మిల్లర్, డొనోవన్ ఫెరీరా, మార్కో జాన్సెన్, కేశవ్ మహరాజ్, కగిసో




రబడ, క్వేనా మఫాకా, లుంగి ఎన్‌గిడి, జాసన్ స్మిత్, కార్బిన్, జార్జి లిన్నియా, జార్జి లిన్నియా.

నెదర్లాండ్స్ టీ20 జట్టు: స్కాట్ ఎడ్వర్డ్స్ (కెప్టెన్), కోలిన్ అకెర్మాన్, నోహ్ క్రూస్, బాస్ డి లీడే, ఆర్యన్ దత్, ఫ్రెడ్ క్లాసెన్, కైల్ క్లైన్, మైఖేల్ లెవిట్, జాక్ లియోన్-కాచెట్, మాక్స్ ఓ'డౌడ్, లోగాన్ వాన్ బీక్, టిమ్ వాన్ మ్వెలోఫ్, టిమ్ వాన్ మ్వెలోఫ్ మీకెరెన్, సాకిబ్ జుల్ఫికర్.

ఆఫ్ఘనిస్థాన్ టీ20 జట్టు: రషీద్ ఖాన్ (కెప్టెన్), నూర్ అహ్మద్, అబ్దుల్లా అహ్మద్‌జాయ్, సైదిఖుల్లా అటల్, ఫజల్‌హాక్ ఫరూకీ, రహ్మానుల్లా గుర్బాజ్, నవీన్ ఉల్ హక్, మహ్మద్ ఇషాక్, షాహిదుల్లా కమల్, మహ్మద్ నబీ, అజ్మతుల్లా నబీ, అజ్మతుల్లా నబీ, అజ్మతుల్లా నబీజే దర్విష్ రసూలీ, ఇబ్రహీం జద్రాన్.

నమీబియా టి20 జట్టు: గెర్హార్డ్ ఎరాస్మస్ (కెప్టెన్), జేన్ గ్రీన్, బెర్నార్డ్ స్కోల్జ్, రూబెన్ ట్రంపెల్మాన్, జీజీ స్మిత్, జాన్ ఫ్రీలింక్, లారెన్ స్టీన్‌క్యాంప్, మలన్ క్రుగర్, నికోల్ లాఫ్టీ-ఈటన్, జాక్ బ్రాసెల్, బెన్ షికోంగో, జీజ బాల్ట్, డిలాన్ లీచర్, భౌ హీంగెబర్గ, మాక్స్ హింగో.

న్యూజిలాండ్ టీ20 జట్టు: మిచెల్ సాంట్నర్ (కెప్టెన్), ఫిన్ అలెన్, మైఖేల్ బ్రేస్‌వెల్, మార్క్ చాప్‌మన్, డెవాన్ కాన్వే, జాకబ్ డఫీ, లాకీ ఫెర్గూసన్, మాట్ హెన్రీ, డారిల్ మిచెల్, ఆడమ్ మిల్నే, జేమ్స్ నీషమ్, గ్లెన్ ఫిలిప్స్, రాచిన్ రవీంద్ర, టిమ్ సీఫెర్ట్, ఇష్ సోధి.

ఐర్లాండ్ టీ20 జట్టు: పాల్ స్టిర్లింగ్ (కెప్టెన్), మార్క్ అడైర్, రాస్ అడైర్, బెన్ కాలిట్జ్, కర్టిస్ కాంఫర్, గారెత్ డెలానీ, జార్జ్ డాక్రెల్, మాథ్యూ హంఫ్రీస్, జోష్ లిటిల్, బారీ మెక్‌కార్తీ, హ్యారీ టెక్టర్, టిమ్ టెక్టర్, లోర్కాన్ టక్కర్, బెన్ వైట్, క్రెయిగ్ యంగ్

బంగ్లాదేశ్: లిటన్ దాస్ (కెప్టెన్), తాంజిద్ హసన్, పర్వేజ్ హెుస్సేన్ ఎమాన్, సైఫ్ హసన్, తౌహిద్ హృదయ్, షమీమ్ హెుస్సేన్, క్వాజీ నూరుల్ హసన్ సోహన్, షక్ మహేదీ హసన్, రిషాద్ హెుస్సేన్, నసుమ్ అహ్మద్, ముస్తాఫిజుర్ రహమాన్?, తన్‌జీమ్ ఎ హసన్, తన్‌జీమ్ ఎ హసన్.

ఇటలీ టీ20 జట్టు: వేన్ మాడ్సెన్ (కెప్టెన్), మార్కస్ కాంపోపియానో, జియాన్ పియరో మీడే, జైన్ అలీ, అలీ హసన్, క్రిషన్ జార్జ్, హ్యారీ మానెంటి, ఆంథోనీ మోస్కా, జస్టిన్ మోస్కా, సయ్యద్ నఖ్వీ, బెంజమిన్ మనేంటి, జస్‌ప్రీత్ సింగ్, గ్రాంట్ స్మత్స్, గ్రాంట్ స్మత్స్.

నేపాల్ టీ20 జట్టు: రోహిత్ పౌడెల్ (కెప్టెన్), దీపేంద్ర సింగ్ ఎయిరి, సందీప్ లామిచానే, కుశాల్ భుర్టెల్, ఆసిఫ్ షేక్, సందీప్ జోరా, ఆరిఫ్ షేక్, బసీర్ అహ్మద్, సోంపాల్ కమీ, కరణ్ కెసి, నందన్ యాదవ్, గుల్షన్ ఝూ, బి షేర్ రాజభమ్సీ, లోకేశ్ రాజభంసీ, లోకేశ్

కెనడా టీ20 జట్టు: దిల్‌ప్రీత్ బజ్వా (కెప్టెన్), అజయ్?వీర్ హుండాల్, అన్ష్ పటేల్, ధిల్లాన్ హెలిగర్, హర్ష్ ఠాక్రే, జస్కరన్‌దీప్ భట్టర్, కలీమ్ సనా, కన్వర్‌పాల్ తత్గూర్, నవనీత్ ధలీవాల్, నికోలస్ కిర్టన్, రవీందర్‌పాల్ సింగ్, సాద్ బిన్ యూ జాఫ్రే, శివంబ్రా శర్మ, మోబ్రా షర్యస్ యువరాజ్ సమ్రా.

భారత టీ20 జట్టు: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), జస్‌ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా, వాషింగ్టన్ కీపర్ (వాషింగ్‌టన్ కీపర్), క్వింగ్టన్ కీపర్ రింకూ సింగ్.

సినీ వాయిస్ CINEMA

## అందుకే చిరంజీవితో
# సినిమా చేయలేదు..
### ఓపెన్‌గా చెప్పేసిన బోయపాటి



దర్శకుడు బోయపాటి శ్రీను తన సినిమా టేకింగ్ గురించి వివరించారు. సరైనోడు చిత్రాన్ని కూడా అల్లు అరవింద్‌కు చివరి వరకు చూపించలేదని తెలిపారు. ఫైనల్ ప్రొడక్షన్ పూర్తయిన తర్వాతే చిత్రాన్ని చూపిస్తానని, అప్పుడే సరైన అంచనా వేయగలరని ఆయన స్పష్టం చేశారు. టాలీవుడ్ దర్శకుడు బోయపాటి శ్రీను తన సినిమా టేకింగ్‌పై ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో కీలక విషయాలు పంచుకున్నారు. తన సినిమాలను పూర్తిస్థాయిలో ఫైనల్ ఎడిటింగ్ అయిన తర్వాతే ఎవరికైనా చూపిస్తానని స్పష్టం చేశారు. సరైనోడు సినిమా విషయంలో కూడా నిర్మాత అల్లు అరవింద్‌కు చివరి వరకు సినిమాను చూపించలేదనే విషయం నిజమేనని బోయపాటి శ్రీను తెలిపారు. ఒక సినిమా ఫైనల్ ఎడిటింగ్ పూర్తయి, స్క్రీన్‌ప్లే ప్రకారం అన్ని సీన్లు ఒక గొలుసుకట్టుగా సరిగ్గా అమర్చిన తర్వాతే, ఫైనల్‌గా పూర్తయినట్లు అని.. అది మీ ముందుకు వచ్చినప్పుడు మాత్రమే దానిపై ఒక సరైన అభిప్రాయానికి రాగలమని పేర్కొన్నారు. కేవలం కొన్ని సన్నివేశాలను మాత్రమే చూస్తే, వాటి మధ్య అనుసంధానం అర్థం కాదని అన్నారు. ఈ ప్రక్రియ దర్శకుడికి పూర్తి స్వేచ్ఛను ఇస్తుందన్నారు. ఫైనల్ ఎడిటింగ్ తర్వాత చూపించినప్పుడు, దర్శకుడిగా తనకు ఏవైనా మార్పులు చేయాల్సి వస్తే, అవి ఎక్కడ, ఎందుకు చేయాలి అనే దానిపై స్పష్టత ఉంటుందని బోయపాటి తెలిపారు. “సార్ ఇదిగో దీని లింక్ ఇదిగో ఇక్కడ ఉంది. కాబట్టి నేను ఇక్కడ ఇది చేశాను అని చెప్పడానికి ఉంటది,” అని ఆయన అన్నారు. ఇక చిరంజీవితో చేయడానికి తన దగ్గర సరైన కథ లేదని.. కచ్చితంగా త్వరలోనే మంచి సబ్జెక్ట్‌తో చిరంజీవితో సినిమా చేయగలనని.. బోయపాటి తెలిపారు.

## బాలకృష్ణతో ఆ హీరోయిన్
# ఒక్క సినిమాలోనూ నటించలేదు..



అతిలోక సుందరి శ్రీదేవి జీవితంలోని ఆసక్తికర విషయాలను సీనియర్ జర్నలిస్ట్ ఈమంది రామారావు ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. 18 నెలల వయసు నుంచే నటన మొదలుపెట్టిన శ్రీదేవి, బాలనటిగా ఎదుర్కొన్న కష్టాలు, మలయాళ ఇండస్ట్రీలో ఆమె ఎదుగుదల, పదహారేళ్ళ వయసు చిత్రంతో వచ్చిన పాపులారిటీ గురించి ప్రస్తావించారు. అతిలోక సుందరి శ్రీదేవి జీవితంలోని పలు అరుదైన సంఘటనలను సీనియర్ జర్నలిస్ట్ ఈమంది రామారావు ఓ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. శ్రీదేవి చిన్నతనం నుంచి తనకు తెలుసని, మద్రాసులోని పెరియార్ రోడ్‌లో ఆమె కుటుంబంతో తనకు పరిచయం ఉందన్నారు. సినీ రిపోర్టర్‌గా తాను పని చేసిన రోజుల్లో శ్రీదేవి ఇంటికి వెళ్లేవాడినని, ఆమె తల్లి రాజేశ్వరి తన కుమార్తె గురించి ఆప్యాయంగా చెప్పేవారని గుర్తుచేసుకున్నారు. శ్రీదేవి కేవలం 18 నెలల వయసు నుంచే బాలనటిగా నటించడం ప్రారంభించిందని, ఆ డబ్బుతోనే కుటుంబ పోషణ జరిగేదని ఆమె అమ్మమ్మ రమణమ్మ చెప్పిన విషయాన్ని రామారావు వివరించారు. చిన్నతనం నుంచే శ్రీదేవి నటన పట్ల అంకితభావం చూపించేదని, ఆమెకు ప్రత్యేకంగా డ్యాన్స్ నేర్పినవారు లేరని, స్వయంగా ఆమె తల్లి రాజేశ్వరి, ఒకప్పుడు గ్రూప్ డ్యాన్సర్ అయినందున, ఇంట్లోనే శిక్షణ ఇచ్చేవారని తెలిపారు. శ్రీదేవి తండ్రి అయ్యప్ప ఒక అడ్వకేట్ అని, అయితే ఆయన శ్రీదేవి జీవితంలో ఎక్కువ భాగం దూరంగానే ఉన్నారని వెల్లడించారు. బాలనటిగా మా నాన్న నిర్దోషి, అనురాగం లాంటి చిత్రాలలో నటించిన తర్వాత, 10-14 ఏళ్ల మధ్య వయసులో ఆమెకు అవకాశాలు తగ్గాయని, ఆ సమయంలో ఆమె కొంత కష్టపడిందని చెప్పారు. దాసరి నారాయణ రావు దర్శకత్వం వహించిన మా బంగారక్క చిత్రం ఆశించిన విజయం సాధించకపోవడంతో శ్రీదేవి మలయాళ ఇండస్ట్రీకి వెళ్ళింది. అక్కడ కేవలం వారం రోజులలో సినిమాలు పూర్తిచేసే షెడ్యూల్స్‌లో నటించారు. శ్రీదేవి జీవితంలో పెద్ద మలుపు తూర్పు వెళ్ళే రైలు(తమిళంలో 16 వయతినిలే) చిత్రం. ఈ చిత్రం ఆమెకు అద్భుత విజయాన్ని అందించింది. ఎవిఎం స్టూడియోలో షూటింగ్ జరుగుతున్నప్పుడు, రూ.116 అడ్వాన్స్‌తో మొదలైన ఈ చిత్రం కమల్ హాసన్, రజనీకాంత్‌లతో కలిసి ఆమెకు స్టార్‌డమ్‌ను తెచ్చిపెట్టింది. ఇళయరాజా సంగీతం అందించిన ఈ సినిమా సూపర్ డూపర్ హిట్ అయింది. అక్కడి నుంచి ఆమె వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. కమల్ హాసన్, రజనీకాంత్‌లతో శ్రీదేవికి అద్భుతమైన కెమిస్ట్రీ ఉండేదని రామారావు వివరించారు. సీనియర్ ఎన్టీఆర్?తో హీరోయిన్ శ్రీదేవి పలు హిట్ చిత్రాల్లో నటించింది. అయితే బాలకృష్ణతో మాత్రం ఒక్క చిత్రంలోనూ నటించలేదు. బాలకృష్ణతో ‘భలే దొంగలు’ అనే సినిమాలో నటించేందుకు శ్రీదేవికి అవకాశం వచ్చినా.. అప్పటికే హిందీలో డజన్‌కు పైగా సినిమాలతో ఆమె బిజీగా ఉండటంతో.. ఆ ఆఫర్ తిరస్కరించిందట. ఆ తర్వాత మరే అవకాశం బాలకృష్ణతో కలిసి నటించేందుకు రాలేదని టాక్. అటు ఇండస్ట్రీలో మరో టాక్ ఏంటంటే. బాలయ్య.. తన తండ్రితో నటించిన హీరోయిన్‌తో సినిమా చేయనని చెప్పడంతో.. ఆ మేరకు ప్రయత్నాలు జరగలేదని సమాచారం. అయితే దీనిపై క్లారిటీ లేదు.



# ట్రాన్స్‌జెండర్ అని అవమానించారు..
### షోల నుంచి తీశారు.. వాడు మోసం చేశాడు

జబర్దస్త్ షో ద్వారా చాలా మంది క్రేజ్ సొంతం చేసుకున్నారు. అలాగే ఈ కామెడీ షోలో కొంతమంది లేడీ గెటప్స్ లోనూ మెప్పించారు. వారిలో కొంతమంది నిజంగానే అమ్మాయిలుగా మారారు. వారిలో ప్రియాంక సింగ్ ఒకరు అలియాస్ పింకీ. జబర్దస్త్ ద్వారా ప్రియాంక మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. జబర్దస్త్ ద్వారా చాలా మంది కమెడియన్స్ పాపులర్ అయ్యారు. ఎంతో మంది సినిమాల్లోనూ ఛాన్స్ లు అందుకున్నారు. కొందరు దర్శకులుగా.. మరికొందరు హీరోలుగా, కమెడియన్స్ గా రాణిస్తున్నారు. వారిలో ప్రియాంక సింగ్ ఒకరు. లేడీ గెటప్ తో కామెడీ పండించింది ప్రియాంక.. మొదట అబ్బాయిగా ఉన్న ప్రియాంక ఆతర్వాత పూర్తిగా అమ్మాయిగా మారింది. ఇక ఇప్పుడు హీరోయిన్స్ ను తలదన్నే అందంతో ఆకట్టుకుంటుంది. టీవీ షోలతో పాటు సోషల్ మీడియాలోనూ యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ బిగ్ బాస్ గేమ్ షోలోనూ పాల్గొంది. బిగ్ బాస్ గేమ్ షోలో తన ఆటతో ఆకట్టుకుంది. ప్రియాంక సింగ్ ఒక ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితంలోని కొన్ని విషయాలను పంచుకుంది. బిగ్ బాస్ తర్వాత మనసుకు తనకు మధ్య మాటలు తగ్గిపోయాయని, ప్రస్తుతం అసలు టచ్‌లో లేమని తెలిపింది. తన ఫీలింగ్స్ నిజమైనవి అని, తాను ప్రేమించినప్పుడు అలాగే ఉంటానని, అది స్క్రిప్టెడ్ కాదని తెలిపింది. ఆమె జీవితాన్ని ప్రభావితం చేసిన అత్యంత బాధాకరమైన సంఘటన తన మాజీ ప్రియుడితో బ్రేకప్ అని ప్రియాంక తెలిపింది. తన కోసం జీవితాన్ని ఇచ్చేద్దామని అనుకున్నా.. ప్రియుడు పెళ్లి చేసుకుంటానని మాట ఇచ్చి మోసం చేశాడని ఆమె తెలిపారు. చాలా పెద్ద పెద్ద డెసిషన్స్ అన్ని తీసుకొని అదంతా అయిన తర్వాత తనకి వేరే అమ్మాయితో పెళ్లి అయిపోయింది ప్రియాంక ఎమోషనల్ అయ్యింది. ఈ మోసం తనను తీవ్ర మనోవేదనకు గురిచేసిందని తెలిపింది. నేను ఏడ్చి రోడ్ల మీద పిచ్చి కుక్కలా తిరిగినప్పుడు నువ్వు లేవు అంటూ అతడిని నిలదీశానని ప్రియాంక తెలిపింది. బిగ్ బాస్, వ్యక్తిగత జీవితంలో తగిలిన దెబ్బలతో తాను రాయిలా మారిపోయానని ఆమె అన్నారు. చీటింగ్‌ను తాను ఎప్పటికీ తీసుకోలేనని స్పష్టం చేసింది. ట్రాన్స్‌జెండర్ అయిన కారణంగా తాను వృత్తిపరంగా ఎదుర్కొన్న వివక్ష గురించి ప్రియాంక సింగ్ ఆవేదన వ్యక్తం చేసింది. కొందరు టీవీ ఆర్టిస్టులు ఆ అమ్మాయి ఉంటే నేను చేయనండి అని చెప్పి తనను చాలా షోల నుండి తీసివేయించారని తెలిపింది. కొందరు మెల్ యాక్టర్స్ కూడా తనతో నటించడానికి నిరాకరించినట్లు తెలిపారు. సినిమా అవకాశాల విషయంలో కూడా, మీరు ట్రాన్స్ కదండి అంటే లైక్ యు ఆర్ సంథింగ్ కదండి ఇప్పుడు మిమ్మల్ని జనాలు అంటే ఆడియన్స్ లైక్ అమ్మాయిలా మిమ్మల్ని ఎలా చూస్తారు. ప్రియాంక గారు అయితే వద్దులేండి ఈ క్యారెక్టర్ వేరే అమ్మాయిల్ని పెట్టండి అని చెప్పి తనను చాలా షోలు, సినిమాల నుండి తొలగించినట్లు తెలిపారు. ప్రస్తుతం తాను ఒంటరిగా జీవిస్తున్నానని, తన 3 బీహెచ్‌కే ఫ్లాట్‌లో ఒంటరినని ప్రియాంక ఎమోషనల్ అయ్యింది. ప్రేమలో మోసపోయిన వారికి ప్రియాంక ఒక మెసేజ్ ఇచ్చింది. ఎవరినైనా ప్రేమిస్తే కనీసం ఒక సంవత్సరం పాటు సమయం తీసుకొని, ప్రయాణించి, ఒకరి గురించి ఒకరు తెలుసుకోవాలని తెలిపింది. తొందరపడి తమను తాము అర్పించుకోకుండా, పరిణతి చెందిన నిర్ణయాలు తీసుకోవాలని, మోసం చేసే వారిని విడిచిపెట్టడమే మంచిదని చెప్పుకొచ్చింది ప్రియాంక.



## యూఎస్‌లో మాస్టర్స్..
# దుల్కర్ సల్మాన్ ‘ఆకాశంలో ఒక తార’ హీరోయిన్

మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న మరో తెలుగు సినిమా ఆకాశంలో ఒక తార. టాలీవుడ్ దర్శకుడు పవన్ సాధినేని తెరకెక్కిస్తోన్న ఈ సినిమాలో ఒక తమిళ అమ్మాయి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇటీవలే ఆమెకు సంబంధించి ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజైంది. మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ఇప్పుడు మలయాళంలో కంటే తెలుగులోనే ఎక్కువగా సినిమాలు తీస్తున్నాడు. మహానటి, సీతారామం, లక్కీ భాస్కర్ లతో తెలుగులో హ్యాట్రిక్ హిట్స్ అందుకున్నాడు దుల్కర్. ఇప్పుడు ఆకాశంలో ఒక తార అంటూ మరో డిఫరెంట్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. పవన్ సాధినేని దర్శకత్వంలో పాన్ ఇండియా లెవల్ లో ఈ మూవీ తెరకెక్కుతోంది. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమాస్ సమర్పణలో లైట్ బాక్స్ మీడియా బ్యానర్‌పై సందీప్ గుణ్ణం, రమ్య గుణ్ణం సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. జీవీ ప్రకాష్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజైన పోస్టర్స్, గ్లింప్స్ ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకున్నాయి. తాజాగా సినిమాలో హీరోయిన్‌ను ఇంట్రడ్యూస్ చేస్తూ మూవీ టీం ఓ వీడియో రిలీజ్ చేసింది. దీనికి ఆడియెన్స్ నుంచి మంచి స్పందన వచ్చింది. హీరోయిన్ చాలా క్యూట్ గా ఉందని కాంప్లిమెంట్స్ వచ్చాయి. అలాగే ఈ హీరోయిన్ ఎవరని తెలుసుకునేందుకు నెటిజన్లు ఆసక్తి చూపించారు. ఈ క్రమంలో ఆమె గురించి పలు ఆసక్తికర విషయాలు తెలిశాయి. ఆకాశంలో ఒక తార సినిమాలో నటిస్తోన్న హీరోయిన్ పేరు ‘సాత్విక వీరవల్లి’. 2000లో పుట్టిన ఈమె యూఎస్ లోని వాండర్ బిల్ట్ విశ్వవిద్యాలయంలో మాస్టర్స్ పూర్తి చేసింది. తల్లి క్లాసికల్ డ్యాన్సర్ కావడంతో సాత్విక కూడా చిన్నతనం నుంచే నృత్యంలో శిక్షణ తీసుకుంది. స్టేజీ ప్రదర్శనల ద్వారానే సినిమాల్లో నటించే అవకాశం వచ్చింది. సినిమాల సంగతి పక్కన పెడితే సోషల్ మీడియాలో ఈ ముద్దుగుమ్మకు మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. ముఖ్యంగా ఆమె డ్యాన్స్ వీడియోలకు నెటిజన్ల నుంచి మంచి రెస్పాన్స్ వస్తుంటుంది.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్ CINEMA
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
తీర్పు వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL